


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 21 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 178

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహళ అష్టమి మ.1.49, ఉత్తరాషాఢ ఉ.8.05 వరకు, వర్జ్యం మ.12.06 నుంచి 1.42 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.26 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.42 వరకు

## నీతీశ్‌ది కుర్చీలాట.. అదో అవకాశవాద కూటమి : ఖర్గే



6లో

బిహార్‌లో జేడీయూ, భాజపా సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అదో అవకాశవాద కూటమి అని పేర్కొన్నారు. నీతీశ్ కుమార్ సీఎం కుర్చీ కోసం పార్టీలు మారుతుంటారని ఆరోపించారు. బిహార్‌లోని బక్సర్‌లో నిర్వహించిన పార్టీ సభలో పాల్గొన్న ఖర్గే ఈ మేరకు ప్రసంగించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే సర్కారును అధికారం నుంచి తప్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "బిహార్‌లో నీతీశ్ పార్టీ, భాజపాది అవకాశవాద పొత్తు. రాష్ట్ర ప్రజలకు ఇది మేలు చేకూర్చదు. ముఖ్యమంత్రి పదవి కోసం నీతీశ్ కుమార్ పార్టీలు మారుతుంటారు.

## అమెరికాలో రాజులు లేరు

### ట్రంప్‌నకు వ్యతిరేకంగా మరోసారి నిరసన

తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై అమెరికా ప్రజలు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆయన పాలనపై మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నగర వీధుల్లోకి వచ్చి ప్లకార్డులతో ట్రంప్‌నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూయార్క్‌లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల జనం గుమిగూడి.. 'అమెరికాలో రాజులు ఎవరూ లేరు', 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' అంటూ నినాదాలు చేశారు.




6లో

# కుల భేదాలకు స్వస్తి

## మోహన్ భగవత్ పిలుపు



6లో

కుల భేదాలకు స్వస్తి పలకాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ హిందూ కమ్యూనిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. "ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక" అనే సూత్రానికి మనమంతా కట్టుబడి ఉండాలని సూచించారు. దీన్ని పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయాలని కోరారు. అలీగఢ్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్న మోహన్ భగవత్ అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందూ విలువల ప్రాముఖ్యతను చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా శాంతి సాధించడానికి ముందుగా.. భారత్ సామాజిక ఐక్యత సాధించడం కీలకం.

## రైతులకు భరోసా

# భూభారతి

- ధరణి నాలుగు గోడల మధ్య చేసిన చట్టం
- చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం
- సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం
- అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




3లో

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంతడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు.

## నేడు జేడీ వాన్స్ భారత్ రాక

- స్వామినారాయణ్ అక్షర్ధామ్ ఆలయాన్ని సందర్శించనున్న వాన్స్ కుటుంబం
- ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించేందుకు ప్రధాని మోడీ నివాసానికి
- 23న ఆగ్రాలో తాజ్మహల్ను సందర్శించనున్నట్టు సమాచారం
- తమ వీసాల రద్దుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులు



6లో

## ధాన్యం ఆరబెట్టేందుకు నానా అవస్థలు

చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం రైతులు ఆరబెట్టారు. రోజంతా మబ్బులు కమ్ముకొని ఉండడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడవలసి వచ్చింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం రాశుల కిందకు నీరు చేరు కుంది. సీసీ కల్లం పై పోసిన సుమారు 50 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు తడిశాయి.



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రచారానికి సిద్ధం కండి

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్లో చేరిన రాజేంద్రనగర్ నేతలు
- రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారు
- మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో

త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత నష్టపోయింది కేసీఆర్, బీఆర్ఎస్ కాదని.. ప్రజలే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలకు ముసలోళ్లు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారన్నారు. మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా? అని, బీజేపీ ఆటలు కూడా ఎన్నో రోజులు సాగవని కేటీఆర్ చెప్పారు.

## ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు

# నోటిఫికేషన్

### మంత్రి పొన్నం ప్రభాకర్



త్వరలోనే ఆర్టీసీ లో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీ లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించారు.

## 21 నుంచి 23 వరకు రైతు

# మహోత్సవం

- నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల మైదానంలో రైతు మహోత్సవం
- ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



3లో

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవం నిర్వహిస్తోంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులతో పాటు రైతులకు అందే సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం రైతు మహోత్సవం నిర్వహించ తలపెట్టింది. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు (ఏప్రిల్ 21 నుంచి 23 వరకు) ఈ మహోత్సవం కొనసాగనుంది. ఈ ప్రదర్శనలో దాదాపు 150 స్టాళ్లు నెలకొల్పాలని అధికారులు నిర్ణయించారు.

## అంతా ఇంతే!




అక్కడ మనకు అవకాశం దొరికి ఉంటే గనక లాఠీ రుచి చూపించేవాళ్లం

## రాష్ట్రంలో నేడు, రేపు వర్షాలు



3లో

తెలంగాణ రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలతోపాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం

# స్పందించాలి

- ఇరవై రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్
- సిద్దేశ్వరకు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



2లో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహా లో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

# నక్సలైట్ల వారసులు

- ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా?
- 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్ ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా?
- హిందూ సమాజమంతా రగలిపోతోంది
- వక్ఫ్ పై మజ్లిస్ బహిరంగ సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా ఉండాలని బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయని కాంగ్రెస్ పైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉండేది, ఓటింగ్ ను బహిష్కరించేది నక్సలైట్లు మాత్రమేనని అన్నారు. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు.



3లో

# 21 నుంచి 23 వరకు రైతు మహోత్సవం

● నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల మైదానంలో రైతు మహోత్సవం ● ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవం నిర్వహిస్తోంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులతో పాటు రైతులకు అందే సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం రైతు మహోత్సవం నిర్వహించ తలపెట్టింది. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు (ఏప్రిల్ 21 నుంచి 23 వరకు) ఈ మహోత్సవం కొనసాగనుంది. ఈ ప్రదర్శనలో దాదావు 150 స్టాళ్లు నెలకొల్పాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా రానున్నారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అభ్యుదయ రైతులు రైతు మహోత్సవంకు హాజరుకానున్నారు. రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు ఇది మంచి వేదిక కానుంది. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా మార్కెట్లోకి వచ్చే యంత్రాలు, పరికరాలు, నూతన వంగడాలు, మేలు రకం విత్తనాలను వ్యవసాయ అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు ప్రదర్శించనున్నాయి. పంట సాగుకు దోహదపడే డ్రోన్లు ఇక్కడ చూడొచ్చు. డెయిరీ, పట్టు పరిశ్రమ, చేపల పెంపకంలో వచ్చే లాభాల గురించి అధికారులు వివరించనున్నారు. ఈ రోజులు వసతులు, సౌకర్యాలన అధికారులు ఏర్పాటు చేశారు.

# ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ : పొన్నం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః త్వరలోనే ఆర్టీసీ లో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీ లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్టీసీ లో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మహా లక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని పేర్కొన్నారు.

**మొత్తం 3038 ఉద్యోగాల్లో...**

డ్రైవర్ –2000
శ్రామిక్ –743
డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) – 84
డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) – 114
డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ – 25
అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ – 18
అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) – 23
సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) –11
అకౌంట్ ఆఫీసర్స్ – 6
మెడికల్ ఆఫీసర్స్ జనరల్ – 7
మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ – 7

పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్ద పీత వేస్తూ దాదావు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.

ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆరోగ్య సమస్యల వల్ల దుబాయ్ వెళ్లా

**మాజీ ఎమ్మెల్యే షకీల్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఆరోగ్య సమస్యల వల్ల తాను దుబాయ్ వెళ్లానని, కార్యకర్తలకు దూరమయ్యానని బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టొద్దని సీపీకి విన్నపం చేశానన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తన కొడుకుపై కక్ష సాధింపులో భాగంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 27న వరంగల్లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ జరగనుంది. రజతోత్సవ సన్నాహాక సమావేశ కార్యక్రమం బోధన్ అప్న ఫంకషన్లో ఈరోజు జరిగింది. మాజీ ఎమ్మెల్యే షేకీల్, బీఆర్ఎస్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సన్నాహాక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. తన కొడుకుపై కక్ష సాధింపులో తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. రైస్ మిల్లులో రూ. 7 కోట్ల బకాయిలు చెల్లించాలని నోటీసులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టొద్దని సీపీకి విన్నపం చేశా. ఆరోగ్య సమస్యల వల్ల దుబాయ్ వెళ్ళాను, కార్యకర్తలకు దూరమైయ్యాను అని తెలిపారు..

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

● ఇరవై రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ దీక్షపై కేంద్రం స్పందించాలి ● సిద్దేశ్వరకు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహా లో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం వారితో చర్చించి ఆయన దీక్షను విరమింప చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తుందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా విచారకరమన్నారు రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కానీ కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బీసీ బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ ఉద్యమకారుడు, బీసీల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజధాని ఢిల్లీలో చేస్తున్న కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు బీసీ ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రెండు రోజుల్లోనే సిద్దేశ్వర కు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# నిమ్స్‌లో అగ్నిప్రమాదం

**వెలుగులోకి సంచలన విషయాలు**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః నిమ్స్ అగ్నిప్రమాద ఘటనలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సిగరెట్, చెత్త వల్లనే అగ్నిప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. శనివారం నాడు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గంటలోనే అగ్నిప్రమాదాన్ని కంట్రోల్లోకి తీసుకువచ్చారు. పొగ కంట్రోల్కి వచ్చాక అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై పంజాగుట్ట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. లిఫ్ట్ పక్కన ఉన్న చెత్త, కాల్చి పడేసిన బీడీ, సిగరెట్ వల్లే అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. కేర్ లెస్ స్మోక్ వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

మొదట సిగరెట్తో చెత్త అంటుకొని, ఆ తర్వాత ఎలక్ట్రిసిటీ వైర్లకు అంటుకుందని పోలీస్ అధికారులు నిర్ధారించారు. సిబ్బంది ఖాళీగా ఉన్న ఐదో ఫ్లోర్లో చెత్త పడేశారని అన్నారు. అక్కడే కొందరు సిగరెట్ తాగి పడేయడంతో ఈ ఘటన జరిగినట్లు గుర్తించారు. కాగా.. నిమ్స్ ఆరోగ్యశ్రీ సిబ్బంది అక్రమంగా బాణాసంచా నిల్వలు ఉంచారంటూ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ ఫిర్యాదు చేశారు. సిబ్బందిపై కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ప్రచారానికి సిద్ధం కండి

● కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాజేంద్రనగర్ నేతలు ● రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలుస్తారు ● మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా? ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత నష్టపోయింది కేసీఆర్, బీఆర్ఎస్ కాదని.. ప్రజలే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలకు ముసలోళ్లు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారన్నారు. మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా? అని, బీజేపీ ఆటలు కూడా ఎన్నో రోజులు సాగవని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో రాజేంద్రనగర్ నేతలు బీఆర్ఎస్లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొందర్లోనే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారు.

గత ఎన్నికల తర్వాత నష్టపోయింది కేసీఆర్, బీఆర్ఎస్ కాదు.. ప్రజలే. ఔటర్ లోపల చాలా సీట్లు గెలిచాం. రేవంత్ రెడ్డి మాయమాటలకు ముసలోళ్లు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారు. వీళ్ళు చెబితే నమ్మరని.. సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో 420 హామీలు ఇప్పించారు. ఒక్కసారి అవకాశం ఇద్దామని మన వారు ఓట్లు వేశారు. అభివృద్ధి చేసిన వైఎస్సార్, చంద్రబాబు గురించి ఇంకా మనం చెప్పుకుంటాం. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంచి పనులు చేయరు. ఫ్రీ బస్ తప్ప ఏమీ చేయలేదు, దాని గురించి మాట్లాడితే మళ్లీ కేసులు పెడతారు అని కేటీఆర్ అన్నారు.

# చంద్రబాబుకు కేసీఆర్ బర్త్ డే విషెష్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు బీఆర్ఎస్ అధ్యక్షుడు , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమైన వారి జీవితం, ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు సుఖశాంతులతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు దేవుడు చంద్రబాబుకు మరింత శక్తిని ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు.

**చంద్రబాబుపై కేటీఆర్ ప్రశంసలు..**

కాగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుపై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు మంచి పనులు చేశారన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన హైటెక్ సిటీ సహా.. ఐటీ అభివృద్ధిని తాము కొనసాగించామని చెప్పారు. మంచి పనులను బీఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ ఆనవాళ్ళను చెరిపేస్తానంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్టు భవన్లో..**

హైదరాబాద్లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్లో ఏపీ సీఎం చంద్రబాబు వుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నందమూరి సుహాసిని, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, తెలుగుదేశం నేత అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ.. 75 వ వుట్టినరోజు జరువుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ అని చెప్పుకునేవారు.. నేడు మాత్రం ఐటిసిటీ కోసం మాట్లాడుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని అన్నారు. 2047 విషన్ పేరుతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరుగుతుందని, హైదరాబాద్ ఐటి సిటీగా ఎంతో ప్రసిద్ధి చెందిందని సుహాసిని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో నేడు, రేపు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రం లో సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలతోపాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.

పొద్దంతా తీవ్రమైన ఎండలు దంచికొడుతున్నాయి. సాయంత్రానికి వానలు పడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40–44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. సాయంత్రం వానలు కురుస్తుండటంతో వాతావరణం కాస్త చల్లబడుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కరీంనగర్ జిల్లా మానకొండూర్లో 43.4, సిరిసిల్ల జిల్లా కోనరావుపేట, ఇల్లంతకుంట, నిజామాబాద్ జిల్లాలో 42.3 డిగ్రీలు నమోదైంది. జనగామ జిల్లా నర్మెట మండలంలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఆగపేట, గండిరామవరం, వెల్దండ, అమ్మాపురం, మచ్చుపహడ్, హన్మంతాపూర్, బొమ్మకూరు తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. విద్యుత్తు తీగలు, స్తంభాలపై చెట్లు విరిగిపడి కొన్నిచోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చాలాచోట్ల కోతకు వచ్చిన వరిపంట నేలవాలి ధాన్యం రాలిపోయింది. వెల్దండలోని ఓ కొనుగోలు కేంద్రంలో క్వింటాళ్ల కొద్ది ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. హైదరాబాద్తోపాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వానలు పడుతున్నాయి

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

● ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి
● జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
● నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదావు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకు బాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్, రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్**




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వుట్టిన రోజు ను తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించామని ఆ పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ పేర్కొన్నారు. నగరంలోని పలు నియోజకవర్గాలలో పార్టీ నాయకులతో కలిసి పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అంబర్ పేట నియోజకవర్గంలో నల్లకుంట తిలక్ నగర్, కాచి గుడ, అంబర్ పేట తదితర ప్రాంతాల్లో చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని పాల్గొని జె దశరథ్ మాటాడారు. చంద్రబాబు దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఐటీ విప్లవాని కి దేశంలోకి తీసుకు వచ్చారని, ఒకనాడు కేవలం బెంగళూరుకే పరమితమైన ఐటీని ఆనాడు బిల్గెట్ లాంటి ఉద్దండులను తీసుకొచ్చి హైదరాబాద్ నుండి అనేక మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించారని చెప్పారు. హైదరాబాద్ నుండి కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బాబు విజన్ వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు తీసుకొచ్చారని తెలిపారు.

# బడుగు, బలహీన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు..?

● ప్రభుత్వం ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్ / మెడిసిన్/పీజీ/ డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 4వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., 5 నెలల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, 3 సంవత్సరాల ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పిజి కోర్సులు చదివే. ఎససి/ఎస్టి/బిసి/ మైనారిటీ విద్యార్థులకు ఫీజు మినహాయింవు స్కీము ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా యుంది. కానీ ప్రభుత్వం సకాలంలో బడ్జెటు విడుదల చేయకపోవడంతో గత 3 సంవత్సరాలుగా నాలుగు శాబ్దాలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివ బిసి/ ఈబిసి/ఎస్సీ/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల ఒకాయలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు.అలాగే 5 నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు 3 సంవత్సరాల నుండి అద్దె భవనాల బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వస్తామని అంటున్నారు.. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసి పరిస్థితి ఏర్పడింది. దాదావు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అర్ధభవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్ది యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. అందుకోసం వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చెయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయుమని అడుగుతున్నారు. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరిక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. వీదేశాలలో చదువుచున్న బిసి/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్టై వెండ్ బకాయిలు ఇవ్వక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అవకాశాలన్నీ అగ్రవర్ణాల కైతే బహుజనులు ఓట్లు ఎందుకు వేయాలి..?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ అధ్యక్షతన విజయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జనగాం ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.. అయితే రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42% అవకాశాలను , 4% జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి అప్పచెప్పటం ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు,లోకాయుక్త, సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు,కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ఫార్ములా 21ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్, రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడువు గంటి శ్రీధర్, జనగాం జిల్లా బీసీ నాయకులు డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ ఎం. క్షిత, సేవల్లి సంపత్ యాదవ్ ,మంగళంపల్లి రాజు, పండుగ హరీష్,అంబటి రాజయ్య గౌడ్, దూడల రాజా సంపత్ గౌడ్ నిమ్మల కుమార స్వామి ,పిట్టల రజనీకాంత్ ,పిట్టల అభిషేక్ బండి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

● ధరణి నాలుగు గోడల మధ్య ● తయారు చేసిన చట్టం ● చెప్పినట్లే ధరణిని ● బంగాళాఖాతంలో కలిపేశాం
● సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం ● అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పేదరైతు కన్నీరు తుడవాలని రేవంతడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంతడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్టేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 పెండింగ్లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి చేరుకోగానే సభావేదికపైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు



నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

### సర్వే జరిగిన భూములకు

# హక్కులు కల్పిస్తాం..

● ఇంద్రవెల్లి ఘటనపై బాధ్యతను తీసుకున్న ప్రభుత్వం
● అమరవీరుల స్మృతి వనం ప్రారంభానికి సిద్ధం
● ఆదివాసుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: : ఇంద్రవెల్లి సంఘటన జ్ఞాపకార్థం నిర్వహించిన సభలో ఆదివాసుల హక్కుల కోసం మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. అనాటి ఘటన దురదృష్టకరమైనది. అది ఎవరి వైపు నుంచైనా తప్పుగా జరిగి ఉండొచ్చు, కానీ బాధ్యతను మేమే తీసుకుంటాం అంటూ ఆమె పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, అప్పట్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి అమరవీరుల జ్ఞాపకార్థం స్మృతివనం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అప్పుడు నివాళులర్పించడానికి కూడా అనుమతి ఇవ్వలేదు. నిషేధాలు విధించబడ్డాయి. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఇంద్రవెల్లి సంఘటనను సంస్కరణ దినంగా నిర్వహిస్తోంది, అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించేందుకు విద్యార్హతల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైబల్ వేల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ట్రాక్టర్లు, ఇతర వాహనాలను పంపిణీ చేశామని చెప్పారు. సంఘటనలో మరణించిన వారి పూర్తి వివరాలను సేకరించేందుకు ప్రత్యేక కమిటీ వేయనున్నట్లు ప్రకటించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కాకతీయులకు వ్యతిరేకంగా సమ్మక్కసారలమ్మలు పోరాడారు. నిజాం హయాంలో కొమరం భీమ్, అలాగే ఇంద్రవెల్లి వీరులా అందరూ జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలు అర్పించారు, అని గుర్తు చేశారు. సమ్మక్కసారక్క జాతరను ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఐటిడిఎలను నిర్వీర్యం చేసింది. మేము తిరిగి వాటికి ప్రాణం పోస్తున్నాం. త్వరలో ఐటిడిఎల మీటింగ్ నిర్వహిస్తాం. జీవో నెంబర్ 3పై మేధావులతో చర్చిస్తాం, అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థికసాయం చేస్తున్నామని, పీఎం మోడీ కూడా ఇప్ప పువ్వు లడ్డుపై ప్రశంసలు తెలిపారన్నారు. సాగుచేసుకుంటున్న భూములకు హక్కుల పత్రాలు ఇవ్వడం ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. సర్వే పూర్తైన భూములకు హక్కులు కల్పిస్తామని, కానీ కొత్తగా అడవిని నరికేలా చేయరని చెప్పారు. ఆగస్ట్ 9న అమరవీరుల స్మృతివనం ప్రారంభం: ఇంద్రవెల్లి అమరవీర్లకు అంకితంగా నిర్మిస్తున్న స్మృతివనాన్ని ఆగస్ట్ 9న ప్రారంభిస్తాం. ఇందులో ఎవరి ఫోటోలు పెట్టాలన్న దానిపై ఒక నిర్ణయం తీసుకుంటాం, అని సీతక్క వివరించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలి. రైతులు ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుంటూ బోర్లు వేసుకుని రెండు పంటలు దిగాలన్నదే మా ఉద్దేశం, అన్నారు.



# ధాన్యం ఆరబెట్టేందుకు నానా అవస్థలు

### రోజంతా కమ్ముకున్న మబ్బులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం రైతులు ఆరబెట్టారు. రోజంతా మబ్బులు కమ్ముకొని ఉండడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడవలసి వచ్చింది. శుక్రవారం రాత్ర కురిసిన వర్షానికి ధాన్యం రాశుల కిందకు నీరు చేరు కుంది. సీసీ కల్లం పై పోసిన సుమారు 50 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు తడిశాయి. వాన నీరు రాశుల కిందకు చేరడంతో ఈ పరిస్థితి నెలకొంది. అందులో 10నుంచి 15మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు ఎక్కువగా తడిసి పోయాయి. ఐదారుగురి రైతుల కు చెందిన ధాన్యం వాన నీటిలో కొంత దూరం కొట్టుకు పోయింది. ఇదంతా కూడ సీసీ కల్లంపై రాశులు పోసిన ధాన్యం పరిస్థితి. గత పది సంవత్సరాల నుంచి రెండు సీజనలలో వచ్చే ధాన్యాన్ని రైతులు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వర్షాలు కురిసి తడిసిపోవడం ప్రతి సారీ జరుగుతున్న ఒక తంతుగా మారింది. సీసీ కల్లంపై పోసిన ధాన్యం రాశులకే ఈ సమస్య ఎదురవుతోంది తప్ప మిగతా ధాన్యం రాశులకు వానతో పెద్ద సమస్య రావడం లేదు. మండలంలోని ఇతర కొనుగోలు కేంద్రాల్లో కూడా ధాన్యం రాశులు వర్షాలు కురిసినా సురక్షితంగా ఉంటున్నాయి. కొన్ని గ్రామాలకు చెందిన రైతులు పోటీలు పడి యార్డులోని సీసీ కల్లంపై ధాన్యం పోయడం, వర్షాలు కురిస్తే ధాన్యం రాశులు తడిసి పోవడం ఒక రివాజుగా మారింది. వర్షాలు కురియకుంటే మాత్రం సీసీ కల్లం పై పోసిన ధాన్యం శుభ్రంగా ఉంటుంది. ధాన్యాన్ని శుభ్రం చేయడానికి అనువుగా ఉంటుంది. తరుగు రాదు. మట్టిలో కలవదు. యార్డులో మొత్తం 118 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు ఉన్నాయి. సీసీ కల్లం లేని ప్రాంతంలో టార్పాలిన కవర్లు వేసుకుని పోసిన ధాన్యం రాశులు సురక్షితంగా ఉండడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

**నామా మాత్రంగా ధాన్యం తూకాలు...**

చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం రెండవ రోజు కేవలం ఇద్దరు రైతులకు చెందిన 480 బస్తాల ధాన్యాన్ని మాత్రమే తూకం వేయించారు. మొదటి రోజు ముగ్గురు రైతులకు చెందిన 650 బస్తాల ధాన్యాన్ని తూకాలు వేయించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రంలో హమాలీల సంఖ్య చాల తక్కువగా ఉండడంతో తూకాలకు ఒకే ఒక్క కాంటాను మాత్రమే ఉపయోగించారు. దీంతో మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని కూడా పీఏసీఎస్ సిబ్బంది తూకాలను వేయించలేకపోతున్నారని రైతులు పేర్కొంటున్నారు.

**తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...**

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట వరద నీటిలో కొట్టుకుపోవడంతో గుండెలు పగిలిపోయాయి. ధాన్యాన్ని తూకాలు వేసేంత వరకు నమ్మకం లేని పరిస్థితి ఏర్పడింది. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికి వచ్చేంత వరకు గ్యారంటీ లేదు.

బోడపట్ల ముత్యంరెడ్డి, రైతు, పెద్దకొండూరు, చౌటుప్పల్ మండలం

**1000 టార్ఫాలిన కవర్లను ఇప్పించాలి...**

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కు 1000 టార్ఫాలిన కవర్లను ఇప్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడిని ఏఎంసీ చైర్మన ఉబ్బు వెంకటయ్య కోరారు. భువనగిరిలోని ఆయన కార్యాలయంలో శనివారం అడిషనల్ కలెక్టర్ను చైర్మన వెంకటయ్య కలిశారు. టార్ఫాలిన కవర్లు తగినన్ని లేక పోవడంతో వర్షాలు కురిసినప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రాశులపై కప్పేందుకు కవర్లు లేక పోవడంతో ధాన్యం తడిసి పోయే అవకాశాలు ఉన్నాయని చైర్మన వివరించారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఒక వెయ్యి టార్ఫాలిన కవర్ లను ఇచ్చించాలని ఆయన కోరారు. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని మ్యాచర్ నిబంధన లేకుండా కొనుగోలు చేయించాలని, ధాన్యం తూకాలకు కొరత లేకుండా గన్నీ బ్యాగులను సరఫరా చేయించాలని కోరారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ కు ఏఎంసీ చైర్మన వెంకటయ్య వినతి పత్రం అందజేశారు.

కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ఇనచార్జ్ పబ్బు రాజు, ఏఎంసీ డైరెక్టర్లు ఎండీ.గౌస్ఖాన, పబ్బు శ్రీకాంత, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. అంతకు ముందు చౌటుప్పల్లోని మార్కెట్యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. చౌటుప్పల్లోని వ్యవసాయ మార్కెట్యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అన్నారు. రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ పాలన ఫెయిల్..!

### బీఆర్ఎస్ నేత బాల్క సుమన్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే ఒక్క సంవత్సరం గడవకముందే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని శాసనసభ సభ్యులు, విపక్ష నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఒక్కొకరుగా కాంగ్రెస్ పాలన తీరును ఆగ్రహంతో ఎండగడుతున్నారు. ఇదే నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కావాలనే అప్రయోజనాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

# చిత్రపురి కాలనీలో అవినీతిపై విచారణ జరిపించాలి

● బాధ్యులపై చర్యలు తీసుకోవాలి ● గత ప్రభుత్వ హయంలో అవినీతిపరులకు అధికారుల సహకరం
● కో ఆపరేటివ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు డిమాండ్‌ను సస్పెండ్ చేయాలి
● ఏఐటీయూసీ, సీఐటీయూ, ఆమ్ ఆద్మీ, సేవాలాల్ సేన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చిత్రపురి అవినీతి, అక్రమాలపై సంవత్సరాల నుండి పోరాడుతున్న బాధితుల డిమాండ్స్ తో ధర్నా చౌక్ దద్దరిల్లింది. యాక్ట్ 51 ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతోంది, మాధవరెడ్డి రిపోర్ట్ వచ్చి రెండు సంవత్సరాలు, గౌరవ తెలంగాణా ఉన్నత న్యాయస్థానం గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతీ సంవత్సరం ఆదేశాలు ఇస్తూనే వుంది, అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, అధికారుల మీద కంటెంప్ట్ కేసులు కూడా నాలుగు సంవత్సరాల నుండి నడుస్తూనే... ఉన్నాయి. దీనికి అంతటికీ కారణం సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన రావు, వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ, కార్మిక, ప్రజా సంఘాలు, చిత్రపురి బాధితులు ధర్నా చౌక్ దద్దరిల్లేలా డిమాండ్ చేశారు. ధర్నా కి అధ్యక్షత వహించిన చిత్రపురి సాధన సమితి నాయకులు భద్ర మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్రంలో రఘునందన్ రావు తీవ్రమైన చెడ్డ పేరు తీసుకువస్తున్నారని, ఆయన చరిత్ర పూర్తిగా అవినీతి మయమై పోయిందని, మంత్రివర్యులు తుమ్మల గారిని కూడా ఈ అధికారి చెడగొట్టాడని చిత్రపురి అవినీతి కి ప్రధాన కారకుడు వల్లభనేని అనిల్ కుమార్ ని పెంచి పోషిస్తున్నారని, కాబట్టి ముఖ్యమంత్రి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ ధర్నా లో ఏఐటీయూసీ తెలంగాణా రాష్ట్ర ఉప కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ చిత్రపురి అవినీతి పై పోరాటంలో ఏఐటీయూసీ మొదటినుండి ముందు వరసలో ఉందని, భవిష్యత్ లో మరిన్ని ధర్నాలు చేసి చిత్రపురి సంగతి తెలుస్తామని, రాబోయే అసెంబ్లీలో కూడా సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యంతో ప్రస్తావన తీసుకొచ్చి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొనేవిధంగా ఉద్యమాలు చేస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రస్తుత కమిటీ ని రద్దు చేసి అడ్ హాక్ కమిటీ ని వేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు కుమార్ మాట్లాడుతూ వల్లభనేని అనిల్ కుమార్ అవినీతి సినిమా పరిశ్రమ మొత్తం పాకిపోయిందని, తగిన శాస్తి జరిగేవరకూ సీఐటీయూ పోరాడుతుందని, రఘునందన్ రావు ని సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఆమ్ ఆద్మీ తెలంగాణ కన్వీనర్ దిడ్డి సుధాకర్



మాట్లాడుతూ చిత్రపురి అవినీతి, అక్రమాలపై ఈ మధ్యలో రౌండ్ టేబుల్ సమావేశం కూడా ప్రెస్ క్లబ్ లో నిర్వహించామని, తెలంగాణ మేధావులు అందరూ కూడా మద్దతుగా నిలిచారని, భవిష్యత్ లో ఇంకా కలిసి పోరాటాలు చేద్దామని, చిత్రపురి కమిటీ రద్దు అయ్యేవరకూ వదిలే సమస్యే లేదని ప్రకటించారు. నవోదయం పార్టీ నాయకులు పటేల్, చిత్రపురి సాధన సమితి అధ్యక్షులు కస్తూరి శ్రీనివాస్, సంకూరి రవీందర్, మిలిటరీ ప్రసాద్, రామావేణి, ఉమ, జయ, లలిత, రాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

### రజతోత్స సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే




తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్లో జరుగనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలన్నారు. ఊరు, వాడ దండులా కదిలి సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వ్యవహరించాలని పిలువునిచ్చారు. బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ వెన్నులో వణుకుపుట్టాలన్నారు

# నక్సలైట్ల వారసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

● ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా? ● 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర ● హిందూ సమాజమంతా రగలిపోతోంది ● వక్ఫ్ పై మజ్లిస్ బహిరంగ సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రాం ● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా ఉండాలని బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయని కాంగ్రెస్ పైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో
నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉండేది, ఓటింగ్ ను బహిష్కరించేది నక్సలైట్లు మాత్రమేనని అన్నారు. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. అలాంటి పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలువునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విప్ లకు భయపడి ఓటింగ్ కు దూరంగా ఉన్నా, మజ్లిస్ పార్టీని గెలిపించినా ఆయా పార్టీల కార్పొరేటర్ల రాజకీయ భవిష్యత్తు ఖతం కాబోతోందని హెచ్చరించారు. తెలంగాణలోని 85 శాతం హిందువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. విప్ లకు భయపడి నిర్ణయం తీసుకుంటారో, ఓటింగ్ కు హాజరై మజ్లిస్ ను ఓడిస్తారో తేల్చుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు సూచించారు.
ఈరోజు సాయంత్రం హైదరాబాద్ బర్కత్ పురాలోని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో నగర కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్ రావు, రాంచంద్రరావు, లంకల దీపక్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, గుండగోని భరత్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలకు సంజయ్ దిశానిర్దేశం చేశారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికలే ఇందుకు నిదర్శనం. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆ రెండు పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలపించాలని చూస్తున్నయి. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతామన్న మజ్లిస్ తో కలిసి ఆ రెండు పార్టీలు అంటకాగుతున్నాయి. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇదే అంశాన్ని వాడవాడలా ప్రచారం చేయండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు వివరించండి. హిందువుల మనోభావాలను వివరించండి. బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావును గెలిపించండి.అని కోరారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలిచామని, ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ పీఠంపై కాషాయ జెండా ఎగరవేయడం తథ్యమన్నారు. పార్టీ కోసం, సిద్దాంతం కోసం నిరంతరం పనిచేసిన గౌతమ్ రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించే అవకాశం వచ్చినందున ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు.
అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. ఎన్నికలను బహిష్కరించాలని చెప్పేదెవరు? నక్సలైట్లు మాత్రమే. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులుఅని మండిపడ్డారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న పార్టీ బీఆర్ఎస్. 15 నెలలుగా అధికారాన్ని అనుభవిస్తున్న పార్టీ కాంగ్రెస్. ఈ రెండు పార్టీలు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున జరిగే ఎన్నికలకు దూరంగా ఉండటం సిగ్గు చేటు. వీళ్లకు అభ్యర్థులే కరువయ్యారని చెప్పడం సిగ్గు చేటు. ఎన్నికలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. కానీ 24 మంది సభ్యులున్న బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయకుండా దూరంగా ఉండటం హాస్యాస్పదం.అని అన్నారు. ఓటింగ్ దూరంగా ఉండాలంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు విప్ జారీ చేయనున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా విప్ లు, గిప్ లు ఏమీ పనిచేయవు. ఎందుకంటే జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఇంకా 6 నెలలు మాత్రమే. పొరపాటున ఆ పార్టీల విప్ కు భయపడి కార్పొరేటర్లు మజ్లిస్ కు ఓటేసినా, ఎన్నికలకు దూరంగా ఉన్నా వాళ్ల పని ఖతమైనట్లే. కాంగ్రెస్, బీఆర్ఎస్



పార్టీలకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నూకలు చెల్లినట్లేఅని పేర్కొన్నారు.
గ్రేటర్ హైదరాబాద్ లో 85 శాతం మంది హిందువులే ఉన్నారు. గోమాతను వధిస్తున్న వాళ్లకు, 15 నిమిషాల టైమిస్తే హిందువులను నరికి చంపుతామని ప్రగల్భాలు పలికిన మజ్లిస్ వాళ్లను గెలిపిస్తారా? అంటూ హిందువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. అన్ని డివిజన్లలో హిందూ సమాజమంతా ఒక్కటైంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ కు ఓటేయకపోతే కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లను చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు. మీ పార్టీల అధిష్టానాల ఆదేశాలు ముఖ్యమా?..... మీ రాజకీయ భవిష్యత్తు ముఖ్యమా? తేల్చుకోండి. మజ్లిస్ ను ఓడిస్తే... మిమ్ముల్ని అక్కున చేర్చుకుని గెలిపించే బాధ్యతను మేం తీసుకుంటాంఅని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు రాముడి వారసులు కారంటూ కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎవరు రాముడి వారసులో... ఎవరు రామ మందిరం నిర్మించారో... ఎవరు రాముడిని తిట్టారో...అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిందెవరో... 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామని ప్రకటించిన వాళ్లకు ఎవరు మద్దతిస్తున్నారో ప్రజలకు తెలుసు. సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.అని పేర్కొన్నారు.

# సముద్ర గర్భంలో ఘనత సాధించిన సిద్ధార్థ

### సముద్రంలో ఈది తనదైన ముద్ర వేసిన సిద్ధార్థ బంగారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 2025 ఏప్రిల్ 20న గోవా కరెన్జలెం బీచ్ లో జల క్రీడల జాతీయ సంస్థ నిర్వహించిన గోవా అక్వాటిక్ క్రౌన్ 2025 ఒక కి.మీ ఓపెన్ ఓషన్ పోటీలో దేశం నలుమూలల నుంచి పాల్గొన్న 159 మంది ఈతగాళ్లలో 9వ స్థానం సాధించి సిద్ధార్థ బంగారు(28) తన ప్రతిభను చాటుకున్నాడు. ఇంతకు ముందు 2024 డిసెంబరులో సిద్ధార్థ తన స్నేహితుడు రంజిత్తో కలిసి హిమాలయాల్లోని చంద్రశీల శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు. 2022 ఆగస్టు 22న ప్రారంభమైన తన అఖిల భారత సైకిల్ యాత్రలో, 11 నెలల్లో సుమారు 11,000 కిలోమీటర్లు ఒంటరిగా ప్రయాణించి, దేశంలోని 29 రాష్ట్రాలను తిరిగి వచ్చిన సిద్ధార్థ, ఈ సాహస యాత్రతో అపారమైన శారీరక, మానసిక స్థైర్యాన్ని ప్రదర్శించాడు, యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచాడు. సముద్రం, రహదారులు, పర్వతాలు ఇలా ఎక్కడైనా సిద్ధార్థ బంగారు అడుగు పెడితే అది యువతరానికి ఒక స్ఫూర్తిగా మారుతుంది. ఓయూ అనుబంధ కాలేజీలో ఎంబీఏ పూర్తి చేసిన సిద్ధార్థ ప్రస్తుతం కోపార్ట్ ఇండియా లో సీనియర్ బిజినెస్ అసోసియేట్ గా పని చేస్తున్నాడు. శేరిలింగంపల్లి సుదర్శన్ నగర్ కాలనీలో నివసిస్తున్న సిద్ధార్థ తల్లి సుమలత గృహిణి గాను, తండ్రి డాక్టర్ శ్రీనివాస్ బంగారు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గాను మరియు వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థలో సెక్రెటరీగాను తమ విధులు నిర్వహిస్తున్నారు.

## నువ్వా నేనూ...



ఎక్కడో ఉంటావు
సాగరానికి ఆవల తీరంలో..
యోజనాల దూరం లో..
అయినా మనసుల నడుమ దూరాన్ని
కృష్ణబిలమేదో, దయతో మాయం చేస్తుంది
అప్పుడు నీ ఎద లయ స్పష్టంగా వినిపిస్తుంది
దిగులు ఛాయలన్నీ
వెన్నెల నదులుగా మార్చేస్తుంది
కుడ్యమై నిలిచిన స్థల కాలాదులన్నీ
భగ్నం కాగా,
స్వప్నమై స్పర్శిస్తావు
కనులారా నిను దర్శిస్తాను.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ,
9440836931.

## కాలం -నానీలు



భవితవ్యం
జరా భద్రం
జారి పోయిందా ?
తిరిగి రాదు కాలం

జీవితం
సుదీర్ఘ ప్రయాణం
కాలం
నిరంతర ప్రవాహం
కాలం

కాలానికి జోహార్లు
గాయమైనప్పుడల్లా
మరుపునిస్తుంది

నిన్ను శాసిస్తే ప్రకృతి
కాలాన్నే నువ్వు శాసిస్తే
అది వికృతి

కాలం
ఎవరు ఋణం ఉంచుకోదు
ఖర్మాను సారం
తీర్చేసుకుంటుంది

కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం
7780277240

## ప్రేమ



ప్రియురాలిని
ఎవరో జాబిలన్నారు !
ప్రేమ నవరో
వెన్నెలతో పోల్చారు !
పొరపాటు పడిన నేను
నేల నొదిలి,
పైకప్పు ఎక్కి
చీకటి లోనే ప్రేమ
కవితలెన్ని రాసానో !
కళ్ళు మూసుకొని !

ఊహల వెంట
వరుస పెట్టి
విలువైన కాలాన్నెంత
వృధా చేసానో !
మరో జాబిలి
రేపొస్తుందని
వెన్నెల ఎక్కడైనా
అదే అని
కళ్ళు తెరచే లోపు
జీవితం తెల్లారిపోయింది

వరిగిట్టకు మిత్రమా
'ప్రేమించే రోజు' అదే
వస్తుంది !

తిప్పాన హరి రెడ్డి
9493832412

## మనిషి పదం లేదు



అసలు తెలియని ,
పలకలేని , చూడని పదంగా
లోకం అమర్చిన మాయకు
పెద్ద పెద్ద చదువులు
చిన్న చిన్న టూల్స్
భూమిని గుల్లచేసే మేధస్సు
పంచభూతాలకు దూరంగా సృష్టించే
స్వర్గమే రేపటి నరకం.

మనిషి అనే పదం లేని
గొప్ప నిఘంటువు
నేటి సంపదం.
రేపటి పోరులకు

చందలూరి నారాయణరావు
9704437247

## అక్షర యోధుడు

అక్షర యోధుడు
జిహ్వకో రుచిలా
మనిషికో ఆపకలా
రచయితకు రచనే ఓ వ్యాసంగం
అది తీరని అక్షర దాహం
ఆరని భావాల్నా జ్వలనం!
రచయితంటే...
శిల్పాన్ని రూపొందించే శిల్పకారుడిలా
ఉప్పొంగే ఊహలకు
మదినిండే భావాలకు
కదిలించే దృశ్యాలకు
అందమైన అక్షర రూపమిచ్చి
రసమయ సౌందర్యంగా
గద్యంగానో, పద్యంగానో
కథగానో, కవితగానో
మలిచే సృజనకారుడు!

భుక్తి కోసం వృత్తి
రచనాసక్తి కోసం ప్రవృత్తి
రెండింటినీ నిర్వహించే ద్విపాత్ర ధారుడు!
నిరంతర విద్యార్థి
రచనా మెళకువల
నిత్యం అధ్యయనం చేస్తూ
రచనే శ్వాసగా, ధ్యాసగా
నిలువెత్తు నిపుణుడు
సమాజ చైతన్యానికి అద్దం పట్టేలా
రచనలు సాగించే రచయిత
బహుముఖ దార్శనికుడు!
జనాన్ని జాగృతపరిచే అక్షరయోధుడు!!

పి.వి.ప్రసాద్
9440176824

### "తెలుగు సాహితీవనం మహిళా ప్రతిభా పురస్కారం-2025"

ఈ సంవత్సరం ఈ పురస్కారం గజల్ ప్రక్రియకు ఉంటుంది. కాబట్టి 2022 నుండి 2024 సం వరకు గజల్ కవయిత్రులు ఆవిష్కరించిన గజళ్ళ సంపుటాలు 3 ప్రతులను ఈ క్రింది అడ్రస్ కు 10.05.2025 లోగా పంపవలెను. విజేతగా నిలిచిన వారు తప్పని సరిగా జులై లో జరగబోయే తెలుగు సాహితీవనం 8వ వార్షికోత్సవం రోజున హైదరాబాద్ కు వచ్చి రు. 5,000/- నగదు బహుమతితో పాటుగా పురస్కారం అందుకోవలెనని నిర్వాహకురాలు శాంతికృష్ణ తెలిపారు.

చిరునామా :B సుమన జయంతి, D/O B.A.సైమన్, పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర, ఎగువ గడ్డ, పెనుకొండ-515110, శ్రీ సత్య సాయిజిల్లా, ఆంధ్ర ప్రదేశ్. 8919696972

గమనిక: పుస్తకాలు తిప్పి పంపబడవు సంప్రదించుటకు:9502236670

# పాతాళ, నరకలోక విషయాలు

## శ్రీ మహాభాగవత కథ-32





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

భూమండలానికి అడుగున ఏడు లోకాలున్నాయి. అవి: అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళ లోకాలు. ఇవి వరుసగా ఒకదానికొకటి కిందికి ఉన్నాయి. ఒక్కొక్కటి పదివేల యోజనాల లోతు. వీటినే బిల స్వర్గాలని కూడా అంటారు. పాతాళాల బిలాలలో మయుడు పట్టణాలను నిర్మించాడు. వాటికి ఎత్తైన ప్రాకారాలున్నాయి. గోపురాలు, సభామంటపాలు, చైత్య విహార స్థలాలు ఉన్నాయి. వాటిల్లో నాగులు, అసురులు జంటలు-జంటలుగా విహరిస్తుంటారు. అక్కడ చిలకలు, కోకిలలు, గోరువంకలు ఉంటాయి. కృత్రిమంగా నిర్మించబడిన భూములు, ఇళ్లు చక్కగా అలంకరించబడి ఉంటాయి. నీటితో నిండిన సరస్సులు ఉంటాయక్కడ. వాటిలో నీటి పక్షులు, కాలువలు, పద్మాలు ఉంటాయి. ఆ సరస్సులలో అక్కడివారు ఇళ్లు నిర్మించుకుని ఉంటారు. రాత్రి-పగలు తేడా లేకుండా, కాలం మారుతుందన్న భయం లేకుండా, విహారాలు చేసుకుంటూ, అక్కడి వారు హాయిగా ఉంటారు. అక్కడ ఎప్పుడూ పగలే! వారికి శరీర రుగ్మతలు ఉండవు. మానసిక వ్యాధులు రావు. జుట్టు తెల్లబడదు. ఒళ్లు ముడత పడదు. ముసలితనం రోగాలు లేవు. శరీరం పాలిపోవడం జరగదు.

ఇలాంటి పాతాళలోకంలోకి విష్ణు చక్రం ఎప్పుడు ప్రవేశిస్తుందో అప్పుడు అక్కడి దైత్య కులకాంతల గర్భం స్రావమై సంతానం నశించిపోతుంది.

ఆ లోకాలలో 'అతలం' మొదటిది. అక్కడ మయుడి కొడుకైన బలాసురుడు నివసిస్తున్నాడు. వాడి దగ్గర 96 మాయలున్నాయి. అవి వినోదాన్ని ఇస్తాయి. భూలోకంలో ఈ మాయలకు లొంగిపోయి మోహం పొందిన చిత్తంతో సంచరిస్తుంటారు. బాలుడు ఆవలించినప్పుడు అతడి ముఖం నుండి స్వైరిణులు, కామినులు, పుంశ్చలులు అనబడే మూడు తేగల స్త్రీ జనం పుట్టింది. ఈ కామినీ జనులు పాతాళ లోకానికి వచ్చిన మగవాడిని ఆకర్షించి వాడితో స్వేచ్ఛావిహారం చేస్తారు. వాడు అదే పరమానందంగా భావిస్తాడు.

అతలానికి కింద ఉన్న వితల లోకంలో హాటకేశ్వరుడు అనే పేరుతొ హరుడు తన గణాలతో నివసించి ఉంటాడు. సృష్టిని వృద్ధి చేయాలని బ్రహ్మ చెప్పగా రుద్రుడు భవానితో కలిసి అక్కడ రమిస్తూ ఉంటాడు. భవుడికి భవానితో కలిగిన కలయిక వల్ల వెలువడిన వీర్యం హాటకి అనే నదిగా ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నదీజలాన్ని అగ్ని పానం చేసింది. తాగి, వాటిని పుక్కిట పత్తి ఉమ్మివేసింది. అది హాటకం అన్న పేరుతోమేలిమి బంగారం అయింది. వితల లోకం కింద సుతలం ఉన్నది. అక్కడ విరోచనుడి కొడుకైన బలి చక్రవర్తి నివసిస్తున్నాడు. భగవానుడైన శ్రీహరి వామనావతారంలో బలిని సుతలంలో ప్రవేశించేట్లు చేసి, అక్కడ పరిపాలకుడుగా నియమించాడు. అఖిల లోకాలకు గురువైన శ్రీమన్నా రాయణుడు బలిచక్రవర్తి ఇంటి ముందు శంఖచక్రగదలను ధరించి ఉంటాడు.

సుతలానికి కింద తలాతలం ఉన్నది. దానికి అధిపతి మయుడు. తలాతలానికి కింద మహాతలం ఉన్నది. అక్కడ పాములు ఉంటాయి. వాటికి చాలా తలలు ఉంటాయి. దీని కింద రసాతలం ఉన్నది. అక్కడ దేవతా విరోధులైన దైత్యులు, దానవులు ఉన్నారు. దాని కింద పాతాళం ఉన్నది. అక్కడ నాగ కులం ఉన్నది. ఆ పాముల మీదున్న మణుల కాంతులు పాతాళంలో అంధకారాన్ని పోగొటుతున్నాయి.

పాతాళ లోకానికి 30 వేల యోజనాల అడుగున ఆదిశేషుడు ఉన్నాడు. అతడు ప్రళయకాలంలో అఖిల లోకాలను సంహరించాలని అనుకున్నప్పుడు రుద్రమతులైన ఏకాదశ రుద్రులను సృష్టిస్తాడు. అలా సృష్టించబడిన వారికి మూడేసి కళ్ళు ఉంటాయి. వారంతా ఆదిశేషుడిని నీరాజనాలు ఇచ్చి అర్చిస్తూ ఉంటారు. ఆ శేషుడి పడగల మీద భూగోళం అణువంత మాత్రమే ఉంటుంది.

**నరకలోక విషయాలు**

నరకాలు అనేవి ముల్లోకాల లోపల ఉన్నాయా? మధ్యలో ఉన్నాయా? బైట ఉన్నాయా? నరకాలకు ప్రత్యేకమైన ప్రదేశాలేమైనా ఉన్నాయా? అనేది ఆసక్తికరమైన విషయం. నరకాలు చాలా ఘోరమైనవి. ఇవి త్రిలోకాలకు చివరలో అంతరాళంలో (మధ్య భాగాలలో) దక్షిణ దిశగా ఉన్నాయి. నరకాలు దక్షిణం వైపున భూమి కింద అండానికి చుట్టూ ఆవరించుకుని ఉన్న జలాలకు పైన ఉన్నాయి. దక్షిణ దిక్కుకే అగ్నిష్వాత్తులు మొదలైన పితృగణాలు ఉంటాయి. వారు జ్ఞానంతో తమ గోత్రంలో జన్మించినవారి క్షేమం కోరుతూ ఉంటారు. ఆ దక్షిణ దిక్కుకే పితృదేవతలకు అధిపతైన యముడు ఉంటాడు. తనలోకానికి వచ్చిన జీవులకు వాళ్ల కర్మానుసారం యముడు తగిన ఫలాలను ఇచ్చి శిక్షిస్తుంటాడు.

నరకాలు రక-రకాలు. అవి: తామిస్రం, అంధతామిస్రం, రౌరవం, మహారౌరవం, కుంభీపాకం, కాలసూత్రం, అసిపత్రవనం, సూకరముఖం, అంధకూపం, క్రిమి భోజనం, సందశం, తప్తసూర్మి, వజ్రకంటకశాల్మలి, వైతరణి, పూయోదం, ప్రాణరోధం, విశసనం, లాలాభక్షం, సారమేయాదనం, అవీచిరియం, రేతఃపానం అనే 21 మహానరకాలు. ఇంకా, క్షారకర్దమం, రక్షోగణభోజనం, శూలప్రోతం, దందశూకం, అవట నిరోధనం, పర్యావర్తనం, సూచీముఖం అనబడే మరో ఏడు విధాలైన నరకాలతో కూడి మొత్తం 28 నరకాలున్నాయి. ఒక్కొక్క నరకంలో ఒక్కొక్క రకాలైన శిక్షలు అమలు పరుస్తుంటారు జీవుల కర్మ ఫలాలకు అనుగుణంగా. వాస్తవానికి ఇలాంటి నరకాలు యమలోకంలో వెల కొద్దీ ఉన్నాయి. ధర్మాన్ని విడిచిన పాపాత్ముల్ని ఈ నరకకూ పాలలో యమభటులు నిరంతరం బాధిస్తూనే ఉంటారు. ఇక, ధర్మాత్ములైన వారు తప్పకుండా స్వర్గానికి వెళ్లి స్వర్గ భోగాలను అనుభవిస్తారు. పుణ్య-పాపాలు మిగిలి పోవడం వల్ల కర్మను అనుభవించడానికి మరల-మరల భూమ్మీద పుడుతూ ఉంటారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

# మనసాకాశంలో ఎగిరే నానీ కపోతాలు

-శ్రీనివాస్ మల్లాడి
9951311324

కవి సామాజిక స్పృహ కలిగి ఎప్పటికప్పుడు తగు స్పందన వ్యక్తం చేస్తూ విభిన్న పోకడల తప్పులను విమర్శిస్తూ, మరియు ప్రశంసిస్తూ తన దైన శైలిలో చురకలు అంటిస్తూ ప్రస్తుత సమాజానికి పట్టిన మకిలిని తుడిచేస్తూ వాడక భాషలో అందరికీ అర్థమయ్యే విధంగా తన స్పందనను తెలియజేస్తూ ఉంటాడు ఇలా సమాజం పట్ల జాగరూకతతో ఉండే కవులలో చింతా రాంబాబు గారు ముఖ్యుడు అని చెప్పుకోవచ్చు

సరస్వతి కటాక్షం పుష్కలంగా కలిగిన ఈయన అనతి కాలంలోనే మూడు పుస్తకాలు ముద్రించటం గొప్ప విషయం

1 విరమించాని వాక్యం 2 నానీల సంపుటి మిత్రుడు రమేష్ గారితో కలిసి వేసిన పుస్తకం 3 నాని కపోతాలు.

ఇంకా చెప్పాలంటే కోనసీమ ప్రకృతి తత్వాన్ని తనలో ఇముడ్చుకున్న రచనలు చేయడం ఈ రచయిత యొక్క నైపుణ్యమని చెప్పవచ్చు ఈయన కవిత్వం అంతా గమనిస్తే తన అనుభవం దృష్ట్యా స్పందించిన దాని కన్నా కవిత్వం పై ప్రేమ ఆ ప్రేమతో అక్షీకరిం చాలని ఉత్సుకతతో కూడిన పట్టుదల సుస్పష్టం. పాఠకులకు ఆడంబర కవిత్వం కన్నా ఆలోచన కలిగించే నాలుగు పదాలు చాలు అని చెప్పడానికి నానీల ప్రక్రియలో ప్రవేశించి నానీల నాన్నగారైన డాక్టర్ గోపి గారిచే ప్రశం సలందుకోవడం కూడా అభినందించ గల విషయం.

కవిత్వ నిర్మాణాన్ని తప్ప తన భావజాలం ఎవరిపై రుద్దకపోవడం , ఓ సానుకూల దృక్పథంతో కవిత్వ ప్రభుత్వానికి నిర్మాణానికి బేస్ అని కూడా చెప్పవచ్చు. తను ఎప్పుడు మానవ జీవితంలో సాధారణమైన ప్రాథమిక విషయాలపై గురి తప్పని అనుభవజ్ఞుడిగా రాస్తాడని తన కవితలు చదివితే తెలుస్తుంది .అం




చనాలు వేసుకునే జోలికి పోకుండా ఆశయా లను గుర్తు చేస్తుంటాడు ప్రతి కవితలో

**ప్రతిభావం తుడు ,ప్రజావం తుడు** ఈయన ఎంచుకున్న నానీల ప్రక్రియలో స్పష్టంగా కనబడుతూ ఉంటాడు . మారుతున్న కాలాను గుణంగాకొత్త కొత్త ప్రక్రియలు రావడం ఇందులో చాలామందిని ప్రభావితం చేసిన నానీల ప్రక్రియ అత్యంత కవులఆదరాభిమా నాలు సంపాదించింది అని చెప్పవచ్చు . ఎల్లప్పుడూ స్వేచ్ఛ జీవి లా కవి హద్దులను ప్రభావితం చేస్తూ తన రచన వ్యాసంగాన్ని కొనసాగించుతూ ఉంటాడు . అలా తాను పాటించే విలువలను తన కవితలో ఆపాదిస్తుంటాడు .అలా తను రాసిన

స్త్రీ పట్ల తన అంతర్మథనంలో ఒక్క అత్యున్నత స్థానాన్ని తిరిగి కల్పించాడు.

**ఆమెకు / ఎదుటివారి ఆకలి తెలుసు / ఎంతైనా / అమ్మ కదా.** ఇలా ఒక కవితకు శబ్దాలంకా రాలు లేకపోయినా ఒక భావ సేద్యమైన కవితను వ్రాయడం ఒక సహ జత్వంలో తను ఎంత స్పష్టంగా ఉన్నాడన్నది అర్థమవుతుంది . ఒక స్త్రీ పట్ల ప్రేమ తత్వం ను వ్యక్తపరుస్తూ పదనిర్మాణంలో ఎక్కడ అలంకరణలకు పాకులాడకుండా అంతే సిం పుల్ గా ముగింపు ఇస్తూ దాన్ని ఒక విస్ఫోట నం లాంటి నానీగా మలచడం కవి యొక్క నేర్పరి తనం.

ఎవరికైనా అమ్మ పట్ల ఆలోచనలు ఎంత స్థిరంగా ఉంటాయన్నది ఈ పదాలు చదివితే అర్థం అవుతుంది.

ఒక ఎమోషనల్ థింకింగ్ తో భావోద్వేగాన్ని నాన్నలో చూపిస్తూ ఇది చదివిన పాఠకుడి కళ్ళలో నదులు పొంగించడంలో సఫలీకృతుడైనాడు.

**బాధలు ఎన్ని దాచారో నాన్న/ తన గుండెల్లో/ కనులు నదుల/ పొంగుతున్నాయి.**

ఒక చైతన్యాన్ని స్పృశిస్తూ వెలుగును ప్రసరింప చేసి చీకటిని ఎలా పారద్రోలుతుంది. భావి భారత పౌరులకు ఒక స్పష్టమైన దారిని చూపెడుతూ ఆ వెలుగు ఉపాధ్యాయుడు ఎలా అవుతాడు అనేదానికి ఈ కవిత నిదర్శనం.

ఒక నానీను భావగర్భంగా మలచటం బాహ్య అంధాకారాన్ని పోగొట్టి అంతఃశుద్ధిని కలిగించడానికి ఉపాధ్యాయుడిని ఎంత అందంగా వాడాడో కూడా ఇక్కడ గమనించవచ్చు.

**విజ్ఞానం/ వెలుగు దారయ్యింద్ది/ కొవ్వొత్తిలా ఉపాధ్యాయుడ్ని/ఎదురుగాలి**

ఇంకొక నానీలో

**ఒక ఇమేజినేషన్లో / మది కొమ్మకు / చీకటి పూలు పూయించాడు.**

గతం పట్ల ఒక నిరాశను కలిగి ఉండి దాని నుండి బయట పడే తత్వాన్ని అనుభవించడానికి ఒక చిగురు అనే పాజిటివ్ థింకింగ్ ను ఒక శబ్ద ఉద్వేగంలో వాడుకున్నాడు.

ఒక్కో కవిత జీవితం ఉట్టిపడేలా యాంత్రికత్వాన్ని పోగొట్టి మళ్ళీ మళ్ళీ చదివి విహరించాలని మనకోసం నానీల పూల స్పర్శ తగిలేలా ఆ వెచ్చదనాన్ని, సుకుమార తత్వాన్ని అనుభవించడానికి ఒక సరికొత్త నానీలవనం సృష్టించాడు

అందులో మనం మనల్ని మరిచిపోయి తనివి తీరా విహరించగల, ఆస్వాదించగల గొప్ప మనసుంటే చాలు.

# ధ్వంసమైన కల!

-శ్రీనివాస్ మల్లాడి
9951311324

ప్రతి మనిషి ఏదో ఒక కల కంటూనే ఉంటాడు. ఆ కల గొప్పది కానక్కర్లేదు, అలాగే అసాధ్యమైన విన్యాసాలతో పల్టీలు కట్టనక్కర లేదు కూడా. తీరని అతి చిన్న కోరిక కూడా ఒక కలగా మారవచ్చు. తనను సాటి మనిషిగా చూడాలని, తనను గౌరవించాలని, ఎవరో ఒకరు తన జీవిత భాగస్వామిగా ప్రవేశించి తనను ప్రేమించాలన్నదే అతని కల. కానీ ఆ కల అతని ప్రతి జీవిత దశ లోనూ చిదిమేయ్యబడుతూనే ఉంది. తనను ఎవరూ ఇష్టపడకపోవడం, కనీసం గౌరవించక పోవడం, తనను చూడగానే అసహ్యించుకోవడంలాంటి వాటికి అతను ఇతరులను నిందించలేదు. దానికి తనను తానే బాధ్యుడిగా భావించుకుని చుట్టూ ఉన్న వారిని అప్రసన్నులను చేయడం ఇష్టం లేక తానే హుందాగా కనిపించకుండా ఉండేవాడు. అటువంటి అతని జీవితంలోకి అతని 'కల' నిజమయ్యే మార్గం ఏర్పడింది.

ఒక్కసారిగా అతను మారిపోయాడు. తన జీవితం మొత్తం ఆ మార్గం చుట్టూనే ఏర్పరచు కున్నాడు. ఊహల్లో, ఊసుల్లో, కలల్లో, వాస్తవంలో ఎప్పుడూ ఆ సంతోషమే అతనిలో నిండిపోయింది. కానీ అతనికి ఆ కాస్త సంతోషం కూడా ఇవ్వనివ్వకుండా ఆ మార్గాన్ని కొందరు క్రూరంగా మూసేశారు. అసలు ఆ మార్గం ఏమిటి? అసలు అతను ఈ సమాజంలో ఎందుకు గౌరవానికి, ప్రేమకు అర్హత లేని వాడిలా అయ్యాడు? అప్పటివరకూ ఎప్పుడూ దేనికి ఎదురుతిరగని అతను తన కల ధ్వంసం అయితే ఎలా ప్రతిస్పందించాడు? అన్నదే సాయిరాం ఆకుండి గారి 'బుట్ట బొమ్మ' నవల. ఈ నవల 'చదువు-అన్వీ క్షికి' ఉగాది నవలల పోటీలో బహుమతి పొందింది.

'బుట్ట బొమ్మ' ఒక సీరియల్ కిల్లర్ నవల. రచయిత సాయిరాంగారు ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగి.కార్టూనిస్టుగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికే బహుమతి పొంది న




రచనలు చేసిన అనుభవం ఆయనది. వీటితో పాటు సినిమా కథా రచయితగా పని చేస్తూ ఉండటం వల్ల ఈ నవలలో సినిమాటిక్ స్క్రీన్ ప్లే స్టైల్ కనిపి స్తుంది. కాకపోతే క్రైమ్ థ్రిల్లర్ నవలలకు ఆ తరహా శైలి వల్ల కథను ప్రేక్షకులకు ఎలా చూపిం చాలి? ఎలా వారిలో ఆసక్తిని కలిగించాలి? అన్న అంశాలలో ఏ రకమైన గందరగోళం లేకుండా సాఫీగా సాగిపోయింది. అందుకే ఈ అనుభవం ఈ నవలా రచనలో రచయితకు ఒక ప్లస్ పాయింట్ అయ్యిందనే చెప్పొచ్చు. ఇప్పటికే సీరియల్ కిల్లింగ్స్ మీద ఎన్నో కథలు, నవలలు, సినిమాలు, సిరీస్ వచ్చాయి. మరి ఈ 'బుట్టబొమ్మ' ఎందుకు చదవాలి? ఇందులో కూడా ఒక కిల్లర్ , హత్యలు, చివరకు వాడు అవి చెయ్యడానికి ఏదో ఒక కారణం ...అంతే కదా అనుకోవచ్చు! అవును, ఈ నవల అలాంటి ఫార్ములాతో రాసిందే. కానీ ఈ సమాజంలో నేరస్తులు తయారవ్వడానికి పెంపకం, చుట్టూ ఉన్న దుష్ప్రభావాలూ ఇలా ఏదో ఒకటి మూలంగా కనిపిస్తూనే ఉంటుంది. కానీ ఇవేమీ లేని ఒక వ్యక్తి, తనకు ఏ రకంగా అన్యాయం జరిగినా తల దించుకుని వెళ్ళే ఒక నిస్సహాయుడు అలా మారడం ఒక బలమైన భావోద్వేగం. అసలు ఇలాంటి పరిస్థితిలో ఉన్న మనిషికి జీవితం మీద ఆశ కలిగే అవకాశమే ఉండదు. కానీ రచయిత ఆ 'ఆశ' ను, అతని జీవితంలో అతని తీరకుండా ఆకాశంలో చుక్కల్లా మిగిలిపోయిన ఎన్నో అనుభూతు లను పొందే అవకాశాన్ని ఎవ్వరూ ఊహించని ఒక వినూత్న పద్ధతిలో సృజించారు. దాని వల్ల నవల ఒక క్రైమ్ థ్రిల్లర్ గా మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్ తో కూడా ఎస్టాబ్లిష్ అయ్యింది. అందుకే ఇది చదవాల్సిన నవల. ఒక థ్రిల్లర్ నవలలో ఉండే డైవర్షన్ ట్రాక్స్, సైడ్ ట్రాక్స్ అన్ని సమపాళ్ళల్లో ఈ నవలలో కూడా ఉన్నాయి.

ఈ సమాజంలో మనం మామూలు మనుషులుగా గుర్తింపబడటానికి కొన్ని కనబడని అర్హతలు ఉంటాయి. మనకు ఆ అర్హతలు ఉన్నంతవరకూ మనం వాటి గురించి పట్టించుకోము. కానీ అనర్హులుగా భావించి, వెనక్కి నెట్టబడిన వారు వ్యక్తిగత అర్హతల కోసం పోరాడలేరు. వందమందితో ఒకడు తలపడలేడు. ఎందుకంటే ఆ వ్యక్తి వల్ల సమాజంలో ఏదో ఒక వర్గానికి ఏదో ఒక లాభమో లేక ప్రయోజనమో ఉంటే తప్ప అతని తరపున ఎవ్వరూ నిలబడరు కూడా! అలాంటి లాభాన్ని, ప్రయోజనాన్ని ఏర్పరిచే శక్తి ఆ వ్యక్తి దగ్గర లేకపోతే అతను ఏకాకి! ఆ పోరాడలేని వ్యక్తి తనకు తోచిన జీవితాన్ని బహిరంగంగానూ సృష్టించుకోలేడు. ఎందుకంటే ఆ వ్యక్తి 'భావోద్వేగ స్థితి' సమాజం అతనితో ప్రవర్తించిన తీరు వల్ల ఎంతో 'సెన్సిటైజ్' అవుతుంది.

ఆ సున్నితత్వం అతన్ని సమాజంలో అందరిలా కాకుండా వేరే మార్గంలో పయనించి తన జీవితాన్ని తన మారిన భావోద్వేగ స్థితికి తగ్గట్టు సృష్టించుకు నేలా చేస్తుంది. ముందే చెప్పినట్టు ఏకాకి అయిన అతనూ ఆ జీవితాన్ని అతను గోప్యం గానే గడుపుతాడు. అటువంటి ఏకాకి కథే ఈ నవలలో ముఖ్య అంశం. కథల్లో సీరియ ల్ కిల్లింగ్, చంపడానికి వాడే ఆయుధం ...ఇలా ఎన్నో అంశాలు సాధార ణంగా కని పించవచ్చు! కానీ, ఈ ముఖ్య పాత్ర జీవితం మాత్రం తప్పక చదివాక మీ గుండెల్లో తడిని కళ్ళల్లో చేరేలా చేస్తుంది. ఇది నా హామీ! మంచి ఎమోషనల్ థ్రిల్లర్ గా 'బుట్ట బొమ్మ' ను రాసిన సాయిరాం గారికి ఈ సందర్భంగా అభినందనలు.

# పుస్తకాల తోటలో (35)

డా: అమ్మిన @ 77298 83223

విద్యార్థుల్లో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటు, పాఠ్యేతర అంశాలు, సృజనాత్మక రచనలు చదివించటం ద్వారా కలిగే లాభాల గురించి అందరూ ఇప్పుడిప్పుడే గమనించి ఆ దిశగా విద్యా పయనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థుల్లోని సృజనాత్మక సామర్థ్యాలను వెలికి తీసే పనిలో పడి అనేక రచనలు వెలువడి తెలుగు బాలసాహిత్యం పునర్వికాస దిశగా పయనిస్తుంది, ఈ కృషిలో భాగంగా కరీంనగర్ జిల్లా కేశవపట్నం "తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల కళాశాల" విద్యార్థులతో పాఠశాల తెలుగు అధ్యాపకుడు "చేరాల రామన్" సంపాద కత్వంలో వ్రాయించిన పిల్లల కథలను "కథల బడి" పేరుతో సంకలనంగా ప్రచురించారు. ఏడవ తరగతి నుంచి ఇంటర్ స్థాయి




విద్యార్థులు రాసిన 21 కథలు ఇందులో మనం చదవవచ్చు, ఏ స్థాయి విద్యార్థుల శైలి ఆవిద్యార్థుల తరగ తుల కనుగుణంగా ఉంది.

కథా వస్తువుల్లో ఎక్కడ కాల్పనికతకు తావు లేకుండా తాము నిత్యం చూస్తున్న సమాజంలోని అంశాలనే ఈ చిన్నారులు కథా వస్తువులుగా ఎంపిక చేసుకొని అసలైన బాల సాహితీ వారసులు అనిపించుకున్నారు. కన్నబిడ్డల చేతిలో మోసపోయిన తల్లిదండ్రులు చివరికి బిచ్చగాడి ఆదరణకు చేరువైన కరుణరసాత్మక కథ "తీయని పలకరింపు", లో రచయిత ఎనిమిదవ తరగతి విద్యార్థి అభిశేఖర్ రెడ్డి కి తల్లిదండ్రులను ఆదరించని కన్న బిడ్డలపై ఎలాంటి ధర్మాగ్రహం ఉందో తెలుస్తుంది. ఇంటర్ విద్యార్థిని ఆర్. ప్రవళిక వ్రాసిన "బాధ్యత" కథలో రాజు అనే పిల్లాడు పెద్దలు చెప్పిన మాట వినకుండా చదువుకు దూరమై తన మంచి స్నేహితుడు రవి మాట కూడా వినక అల్లరి పాలై చివరికి తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతలు తెలిసి పశ్చాత్తాపంతో కష్టపడి చదివి తండ్రి కోరుకున్న పోలీస్ జాబ్ పొందటం, తను సాధించిన ఫలితం చూసి ఆనందించ డానికి తండ్రి లేడని బాధపడటంతో ఈ కథ ముగించడం చిన్నారి రచయిత్రి లోని ప్రతిభకు తార్కాణం. "ఉన్న ఊరు కన్నతల్లితో సమానం" అనే సామెతను నిజం చేస్తూ వి.ప్రవళిక అనే మరో ఇంటర్ విద్యార్థి వ్రాసిన కథా కథనం చక్కగా సాగాయి. అత్యాశ వల్ల కలిగే అనర్థాలు కళ్ళకు కడుతూ "శార్వాణి" అనే ఏడో తరగతి విద్యార్థిని వ్రాసిన "అత్యాస మానుకో" కథ, దీనిలో ఆదర్శ్ అనే అబ్బాయి అత్యాశకు పోయి డబ్బు నగలు సాధించి చివరికి ఆకలి దాహం తీరక ఎలా బాధలు పడ్డాడో తెలియాలి అంటే ఈ కథ ఆసాంతం చదవాలి.

తెల్లటి వస్త్రాన్ని మనిషి జీవితానికి అన్వయం చేస్తూ వస్త్రం కన్నా వస్త్రం మీద పడ్డ మరక మీదే అందరి దృష్టి ఎలా ఉంటుందో, అలాగే మనిషి చేసిన మంచి పనులు మెచ్చుకునే వారి కన్నా, చేసిన ఒక్క చెడ్డ పనినే నిందించేవారు ఎక్కువమంది ఉంటారు, అని చక్కని సత్యాన్ని ఆలోచనాత్మకంగా అందించింది పి. భావన అనే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వ్రాసిన "ప్రకృతి విద్య" అనే కథ, ఇదే తీరుగా కోతి విశ్వాసం, చిలుక చావు, నింగినేల మనదే, జీవితమే ఒక ఆట, అనే ఆశక్తిదాయకమైన కథల పేర్లతో మరికొన్ని వినూత్న కథలు ఇందులో పొందుపరచబడ్డాయి.

తెలంగాణ బాలసాహిత్యానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న పుస్తకముద్రణా ప్రదాత బాలచెలిమి నిర్వహకులు మణికొండ వేద కుమార్ గారి ఆశీస్సులతో వెలువడిన ఈ పుస్తకం వర్ధమాన బాల రచయితలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

కథల బడి (బడి పిల్లల కథా సంకలనం) సంపాదకులు: చేరాల రామన్, పుటలు:40, వెల:50/- రూ, ప్రతులకు: బాల చెలిమి - హైదరాబాద్, సెల్:9030626288.

# మానవీయ విలువల బోధిని కార్తీక రాజు 'అలికిడి'

వర్తమాన యువ కవులలో కొంత గుర్తింపు పొందినవాడు కార్తీక రాజు. వృత్తి రీత్యా ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయుడు. చిన్నతనం నుండే కష్టాలతో సావాసం చేసినవాడు. శ్రమ విలువ తెలిసినవాడు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా, సమాజపరంగా తన అనుభవాలను, ఆలోచనలను, సంఘర్షణను కవిత్వంగా మలుస్తుంటాడు. తన మొదటి కవితా సంపుటి 'అలికిడి' ద్వారా విస్తరి నిండుగా పొందికగా తన కవిత్వాన్ని పేర్చి, విందుభోజనంలా మనముందుంచాడు. ఈ కవితా సంపుటిలో మొత్తం 63 కవితలున్నాయి. అన్ని కవితలూ చదువదగినవే. చదివిన వాళ్ళ మనసులను కదిలించగలిగినవే. కాల ప్రవాహాన్ని తట్టుకొని నిలబడగలిగినవే. అలికిడి అంటే శబ్దం. ఒక వ్యక్తి లేదా ఒక జీవి అస్థిత్వాన్ని తెలిపే సూచిక. తన కవిత్వ సంపుటికి 'అలికిడి' అనే పేరు పెట్టడం ద్వారా తాను అస్తిత్వంలో ఉన్నానని చెప్తు న్నాడు రచయిత. తాను నినదించే మానవ విలువలే తన అస్తిత్వమని ప్రకటిస్తున్నాడు. ఇందుకు నిదర్శనం 63 కవితల్లో దాదాపుగా సగం కవితలు మనిషి, మానవ జీవనం, మానవీయ విలువలను కేంద్రీకృతం చేసుకున్నవవడం. ఈ పుస్తకం కవర్ పేజే పుస్తకం యొక్క ఆత్మను మనకు సాక్షాత్కారం చేస్తుంది. ఇందులోని కవిత్వం కవి వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. పుస్తకంలోని మొదటి కవిత 'రైతు జీవన చిత్రం'తో రైతును పంటచేనును కన్నబిడ్డలాగా ప్రేమించే తండ్రిలా ఆవిష్కరించిన కవి, చివరి కవిత 'ధర్మాగ్రహి' ద్వారా శ్రామికుల ఆగ్రహం ధర్మమైనదని, అది వంచనకు ఎప్పటికీ తలవంచదని ప్రకటించాడు. దీని ద్వారా కవిలో సున్నితమైన అంశాలకు స్పందించే గుణముందని, అన్యాయాన్ని నిర్భయంగా ఎదురించే తెగువా ఉందనీ తెలుస్తోంది. ఈ పుస్తకాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే సందర్భాన్ని బట్టి భావోద్వేగాలను కవిత్వం చేయడంలో కవి సమతుల్యతను సాధించాడని చెప్పవచ్చు. ప్రపంచీకరణ వల్ల పల్లెల్లోని కులవృత్తులు క్రమంగా కనుమరుగవుతున్నవి. ఒకప్పుడు చెరువుల దగ్గర కళకళలాడిన చాకిరేవు ఇప్పుడు బోసిపోయినట్లున్నదని కవి తెలియజేస్తూ "వాషింగ్ మెషీన్ లో/ బట్టలు పోగులూడుతున్నట్టు/ చెదురుతున్న ఆశల గూడు / నేటి చాకిరేవు" అన్నాడు. కొన్ని కులవృత్తులను బట్టి వివక్ష స్థాయి తీవ్రమవుతూ ఉంటుంది. ఇలాంటి వివక్షని ఎదుర్కొంటున్న వారిలో రజకులు ఒకరు. కులవృత్తులను వదిలివేయడం వల్ల వివక్షను రూపుమాపలేమన్నది సత్యం. వివక్ష లేని శ్రమైక జీవన సౌందర్యాన్ని, కొన్ని సాంప్రదాయాలను కాస్తో కూస్తో బ్రతికించుకోవాలని కవి ఆశిస్తున్నాడు. ఇదే కవితలోని మరో ఖండికలో "నేనెప్పటికీ గర్వంగానే చెప్పుకుంట/ మేం రజకులమని/మాది రజక కులమని/ ఏం లేకున్నా/ మకిలి పోగొట్టే మనసైతే ఉన్నది గదా" అంటూ తాను రజక కులంలో పుట్టినందుకు సిగ్గుపడట్లేదని, బాధ పడట్లేదని, ఎంత పేదరికంలో మగ్గిపోతున్నా మకిలి(మురికి) పోగొట్టే వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నానని తెలియజేస్తున్నాడు. ఇక్కడ మనం ఇంకో కోణంలో అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే పేదవాడినైనప్పటికీ నాకు చెడు గుణం లేదని, మనిషన్నవాడు తనలోని చెడును వదిలించుకున్నప్పుడే అసలైన మానవత్వం పరిఢవిల్లుతుందని అంటున్నాడు. ఇక ఈ కవిత చివరి ఖండికలో "స్వచ్ఛభారత్ లో వాడే తాటిచెట్టంత చీపుర్లెన్ని పట్టయో/ గీ వ్యవస్థ మైల పోగొట్టడానికి/ దేశంలో ఎన్ని చాకిరిబండలకు చేతులు మొలవాల్నో/ గీ వ్యవస్థను బండకేసి కొట్టడానికి" అంటూ ఈ దేశంలో వేళ్ళూనుకుపోయిన కులవివక్ష, అవినీతి, లంచగొండితనం మొదలైన 'మైల'ను సమూలంగా నిర్మూలించాలనే ఆలోచనను వ్యక్తపరిచాడు. 'తెలుసుకోపో' అనే కవితలో మన సాంస్కృతిక వైభవమ-




ను మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేస్తాడు."ఇంకా అర్థం కాకపోతే/ ఓసారి మీ ఊరికెళ్ళు/ మీ నాయనమ్మను పిలిచి/ ఆవిడ ఒళ్ళో తల వాల్చుకుని కళ్ళు విప్పార్చుకొనే/ కాసేపు అలా ఉండు../ అంతే!!" అంటూ సుతిమెత్తగానే మందలిస్తాడు. ఉమ్మడి కుటుంబాలున్న యింట్లో తాత, నాయనమ్మ, అమ్మమ్మ వంటి పెద్దలు పిల్లలకు ఎన్నెన్నో కథలు చెప్పేవారు. ప్రతీ కథలోని నీతిని బోధించేవారు. పిల్లలకు తెలియకుండానే వారి మూర్తిమత్వాన్ని పద్ధతిగా తీర్చిదిద్దేవారు. పిల్లల మస్తిష్కాలకు జీవన విలువలు అద్దేవారు. అందుకే కృత్రిమత్వం నిండిన చిన్న కుటుంబాలున్న వాళ్ళని వాళ్ళ నాయనమ్మ దగ్గరికి ఓసారి వెళ్ళిరమ్మన్నాడు. సంస్కృతి-సాంప్రదాయాల గురించి తెలుసుకొమ్మన్నాడు. 'ఋతుచక్రం - మానవ జీవిత చక్రం' అనే కవితలో మానవ జీవితంలోని ఒక్కో ముఖ్యమైన దశని ఒక్కో ఋతువుతో పోల్చాడు. శైశవ దశను వసంత ఋతువుతోనూ, కష్టాలను, నష్టాలను భరించే కాలాన్ని గ్రీష్మ ఋతువుతోనూ.. ఇలా ఒక్కో దశని ఒక్కో ఋతువుతో ముడిపెట్టి చెబుతూ, చివరి మరణ దశ గురించి "నెత్తురు ఆవిరై/ సత్తువ సన్నగిల్లి/ దేహ పుష్పం మట్టి ఒడిలో రాలిపోయే/ చివరి గడియంతా/ శిశిర ఋతువు' అన్నాడు. 'రెక్కలు తొడిగిన కాగితాలు' అనే కవితలో"మనసులోని భావాన్ని అక్షరాలుగా రాల్చడానికి/ మాధ్యమంగా తోడ్పడే సిరా మీద/ నాకు గౌరవమెక్కువ' అంటాడు. సహజంగానే కవికి ఆయుధాలు పెన్ను, కాగితం. వాటిని ఈ కవి ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నాడు, గౌరవిస్తున్నాడు. "పదునైన వాక్యాలతో నిండిన/ నా డైరీ లోని కాగితాలకు/ రెక్కలు తొడిగి పంపుతున్నాను/ ఈ ప్రపంచం మీదికి/ ఎగురుతూ వస్తున్నాయి.. చూడండి" అంటూ తనలోని భావోద్వేగాలను కవిత్వంగా వ్యక్తీకరించి ప్రపంచానికి అందించాడు. 'నేనేవాదినంటే' అనే కవితతో తాను మానవ శ్రేయోవాదినని, సమాజ హితమే తన ఇజమని ఎలుగెత్తి చాటిన కార్తీక్ 'అమృతం తాగని దేవతలు'గా తన అమ్మానాన్నలను కీర్తించాడు. ఇంకా ఈ కవిత్వంలో స్నేహితురాలిని ఓ చెల్లిగా పరిచయం చేస్తాడు. వలసజీవుల వ్యథను, భర్త చనిపోయిన మహిళ స్థితిని, రైతు కష్టాన్ని, తల్లి గొప్పతనాన్ని మన కళ్ళముందుంచుతాడు. చరిత్రకారున్ని 'పాతాళ గరిగె'గానూ, అన్యాయానికి ఎదురు నిలిచిన అమ్మాయిని 'నిర్భయ'గానూ చూపిస్తాడు. ప్రకృతిని ప్రేమించమంటాడు. ప్రకృతిని సంరక్షించకపోతే మన మనుగడే లేదని తెలుసుకోమంటాడు. 'ఇకనైనా కళ్ళు తెరవండి' అని హితబోధ చేస్తాడు. స్త్రీ పురుషుల కలయికకు శరీరం కన్నా మనసు ముఖ్యమైనదని వ్యక్తీకరి స్తాడు. ఇంకా మట్టి చేతులను, ఆకలి రాజ్యాన్ని, అతీతశక్తిని, ఆత్మభాషను, విలాప పుష్పాన్ని, స్నేహ జ్ఞాపికను చూపిస్తాడు. తన 'కలం సవ్వడి'తో 'అలికిడి' చేస్తాడు. వర్తమాన కవులు తమ సంపుటాలకు లబ్ధప్రతిష్ఠులైన పెద్దలచే ముందుమాట రాయించుకోవడం పరిపాటి. దీనివల్ల తమ పుస్తకాలకు ఎక్కువ ప్రాచుర్యం లభిస్తుందని ఆశిస్తారు. తాను ఆశించే మానవీయ విలువల అలికిడి విశ్వవ్యాప్తం కావాలని ఆశిద్దాం.

**— పుచ్చ కుమారస్వామి, 9848483885**

సూర్య
హైదరాబాద్
సోమవారం
21 ఏప్రిల్ 2025



# బిజినెస్

## హైదరాబాద్‌లో పెద్ద సైజు ఆఫీసులకు డిమాండ్ : సావిల్స్ ఇండియా

స్థిరాస్తి రంగాన్ని కరోనా ముందు, తర్వాత అని విభజించక తప్పదేమో.. మహమ్మారి కాలంలో ఇంటిలో ప్రత్యేక గది, ఇంటి అవసరం ఎలాగైతే తెలిసొచ్చిందో.. ఆఫీసు విభాగంలోనూ సేమ్ ఇదే పరిస్థితి. కోవిడ్ అనంతరం ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రప్పించాలంటే ఆఫీసు స్థలం విశాలంగా ఉండక తప్పని పరిస్థితి. దీంతో విస్తీర్ణమైన కార్యాలయ స్థలాలకు డిమాండ్ పెరిగింది. - సాక్షి, సిటీబ్యూరో

హైదరాబాద్ లో ఈ ఏడాది తొలి త్రైమాసికం (క్యూ1)లో 25 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. ఇందులో 80 శాతం స్థలం పెద్ద, మధ్య స్థాయి కార్యాలయాల వాటానే ఉన్నాయి. ఈ విభాగంలో 20 లక్షల చ.అ. స్పేస్ లీజుకు పోయింది. అత్యధికంగా 35 శాతం ఐటీ సంస్థలు, 17 శాతం ఫార్మా అండ్ హెల్త్ కేర్ సంస్థలు లీజుకు తీసుకున్నాయని గ్లోబల్ రియల్ ఎస్టేట్ అడ్వైజరీ సావిల్స్ ఇండియా నివేదిక వెల్లడించింది. ఆరు ప్రధాన నగరాలలో క్యూ1లో 1.89 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ లీజుకు పోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ. 2020 తర్వాత ఈ స్థాయిలో ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరగడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముగింపు నాటికి ఆఫీసు స్పేస్ లావాదేవీలు 7.10 కోట్ల చ.అ.లకు చేరుతుందని అంచనా.

**సరఫరాలో 28 శాతం వృద్ధి :** 2025 క్యూ1లో ఆరు మెట్రో నగరాల్లో కొత్తగా మార్కెట్ లోకి 86 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ సరఫరా అయింది. గతేదాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 28 శాతం అధికం. ఈ ఏడాది ముగింపు నాటికి కొత్తగా 8.15 కోట్ల చ.అ. స్థలం అందుబాటులోకి వస్తుందని అంచనా. లీజులలో వృద్ధి, సరఫరా కారణంగా ఈ త్రైమాసికం ముగింపు నాటికి ఆఫీసు స్పేస్ వేకన్సీ రేటు 15 శాతంగా ఉంది.

**జీసీసీల జోరు :** ఇప్పటి వరకు దేశంలోని ఆరు మెట్రోలలో 80.62 కోట్ల చ.అ. గ్రేడ్-ఏ ఆఫీసు స్పేస్ అందుబాటులో ఉంది. ఈ ఏడాది ముగింపు నాటికి 87.91 కోట్ల చ.అ.లకు చేరుతుందని అంచనా.

# సుంకాల వార్‌తో ఇండియా వస్తువుల రేట్లు హెచ్చుతగ్గులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న చర్య కారణంగా చైనా ఇబ్బందుల్లో పడింది. తాజాగా ట్రంప్ చైనాపై సుంకాలను 125%కి పెంచిన సంగతి మీకు తెలిసిందే. అయితే ఇప్పుడు అమెరికా చైనా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై 125% సుంకం విధిస్తుంది. ఈ దెబ్బకి చైనా కంపెనీలు భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. చైనా అమెరికాకు ఎలక్ట్రానిక్ భాగాలతో సహా పెద్ద మొత్తంలో ఉత్పత్తులను విక్రయిస్తుంది, వీటి ద్వారానే ఆ దేశ ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది. కానీ ఇప్పుడు అదంతా కష్టంగా మారింది. అమెరికన్ మార్కెట్ కష్టతరంగా మారిన తర్వాత, చైనా కంపెనీలు ఇప్పుడు భారతదేశంపై దృష్టి సారించాయి. చైనా కంపెనీలు భారతదేశానికి మరిన్ని డిస్కౌంట్లను అందిస్తున్నాయి.

ఈటీ నివేదిక ప్రకారం, అమెరికాతో సుంకాల యుద్ధంతో ఆందోళన చెందుతున్న చైనా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదారులు ఇప్పుడు భారతదేశానికి మరింత డిస్కౌంట్స్ అందించడానికి సిద్ధంగా ఉన్నారు. నిజానికి, ప్రస్తుత ప్రపంచ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని, భారతీయ కంపెనీలు కొత్త సోర్సింగ్ కాంట్రాక్టులపై చర్చలు జరుపుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మన దేశానికి చైనా డిస్కౌంట్లను అందిస్తోంది. చైనా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదారులు భారతీయ కంపెనీలకు మొత్తం ఎగుమతులపై 5% తగ్గింపును అందిస్తున్నారు.

ఈ విభాగంలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నందున ఈ తగ్గింపు పెద్ద రిలీఫ్ ఇస్తుంది. చైనా నుండి వచ్చే ఎలక్ట్రానిక్స్ భాగాలను రిఫ్రిజిరేటర్లు, టీవీలు ఇంకా స్మార్ట్‌ఫోన్‌ల వంటి ఎలక్ట్రిక్ వస్తువులలో ఉపయోగిస్తారు. డిమాండ్ పెంచడానికి భారతీయ తయారీదారులు చైనా నుండి పొందిన డిస్కౌంట్ల ప్రయోజనాలను కస్టమర్లకు అందించవచ్చని భావిస్తున్నారు. ఇదే జరిగితే, రాబోయే రోజుల్లో రిఫ్రిజిరేటర్ల నుండి స్మార్ట్‌ఫోన్‌ల వరకు ప్రతిదాని ధర మరింతగా తగ్గవచ్చు.

అమెరికా తర్వాత, చైనాకు భారతదేశం అతిపెద్ద మార్కెట్. చైనా అమెరికాకు స్మార్ట్ ఫోన్ లు, కంప్యూటర్లు, బొమ్మలు, బట్టలు, వీడియో గేమ్స్, లిథియం-అయాన్ బ్యాటరీలు, హీటర్లు, ఫర్నిచర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఇంకా అసేసోరీస్, వైద్య పరికరాల వరకు ఎన్నో రకాల ఉత్పత్తులను విక్రయిస్తుంది. అమెరికా భారీ సుంకాలను విధిస్తుండటంతో ఇప్పుడు అమెరికా చైనాకి లాభదాయకమైన మార్కెట్‌గా ఉండదు. ఈ పరిస్థితిలో చైనా కంపెనీలు భారతదేశంతో పెద్ద ఒప్పందం కుదుర్చుకోవాలనుకుంటాయి, అందుకే డిస్కౌంట్లను అందించాల్సి ఉంటుంది.

దీని అర్థం అమెరికా అండ్ చైనా మధ్య పోరాటం నుండి భారతీయ ప్రజలు ప్రయోజనం పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇండియా ఒక బెస్ట్ అప్షన్ అవుతుంది: సుంకాల ముద్దానికి చైనా సొంత భాషలోనే అమెరికాకు నిరంతరం స్పందిస్తోంది. అమెరికా విధించిన 104% సుంకానికి ప్రతిస్పందనగా, అమెరికా వస్తువులపై చైనా సుంకాన్ని 84%కి పెంచింది. దీనిపై ఆగ్రహించిన డొనాల్డ్ ట్రంప్ చైనా దిగుమతులపై 125% సుంకాన్ని ప్రకటించారు. దీని వలన చైనీస్ అలాగే అమెరికన్ ప్రజలు ఒకరి వస్తువులను ఒకరు కొనుగోలు చేయడానికి గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది లేదా ఏదైనా అల్టార్నేటివ్ వెతకవలసి ఉంటుంది.

అయితే అమెరికా ప్రకటించిన కొత్త సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కానీ దీని వల్ల చైనాకు ఎలాంటి రిలీఫ్ ఉండదు, ఇంకా ఇప్పుడు 125% సుంకం వసూలు చేస్తుంది. మరోపక్క బ్లూమ్ బెర్గ్ ప్రకారం, ట్రంప్ వ్యాపార దిగ్గజాలు ఇంకా పెట్టుబడిదారుల నుండి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టాన్ని పేర్కొంటూ, వ్యాపార దిగ్గజాలు ట్రంప్ సుంకాల విధానాలను మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికాలోని చాలా మంది పెద్ద పెట్టుబడిదారులు కూడా ట్రంప్ విధానాలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ కారణంగానే 90 రోజుల పాటు వాయిదా వేశారు. దీనికి సంబంధించి చైనాపై కఠినంగా వ్యవహరించడం అవసరమని చెప్పిన డొనాల్డ్ ట్రంప్, ఇతర దేశాలు ప్రతీకార చర్యలకు బదులుగా పరస్పర చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాయని అన్నారు. అలాగే చైనా దీని పట్ల తీవ్రతను సృష్టిస్తోంది. ప్రపంచ మార్కెట్ల పట్ల చైనాకి గౌరవం లేకపోవడం, చైనాపై విధించిన సుంకాన్ని తక్షణమే 125%కి పెంచుతున్నానని తృమో అన్నారు.

అమెరికా ఇంకా ఇతర దేశాలను దోచుకునే రోజులు ఇకపై ఉండవని, చైనా త్వరలోనే ఈ విషయాన్నీ గ్రహిస్తుందని ఆశిస్తున్నానని ట్రంప్ అన్నారు. అంతేకాదు జనవరిలో ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుండి ఐదుసార్లు చైనా వస్తువులపై సుంకాలను పెంచారు. అమెరికా తొలి సుంకం విధించిన తర్వాత చైనా ప్రతీకార చర్య వల్ల రెండు దేశాలకు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభించిందని, కానీ ట్రంప్ సుంకాన్ని మరింత పెంచడం ద్వారా ఎలాంటి అవకాశాలను లేకుండా పోయిందని నిపుణుల అభిప్రాయం.

దాదాపు కొన్ని రోజుల తర్వాత గత వారం అమెరికన్ మార్కెట్లు పూర్తిగా లాభాల్లో కనిపించాయి. ఈ కాలంలో అమెరికన్ ఇండెక్స్ నాస్డాక్ 12.16% లాభపడగలిగింది. ఎస్ అండ్ పి 500 9.52% లాభపడగా, డౌ జోన్స్ 7.87% లాభపడింది.

కరోనా మహమ్మారి తర్వాత అమెరికన్ మార్కెట్లో ఇదే అతిపెద్ద సింగిల్-డే పెరుగుదల. దీన్ని బట్టి, డోనాల్డ్ ట్రంప్ కొత్త సుంకంపై 90 రోజుల నిషేధంతో మార్కెట్ ఎంత సంతోషంగా ఉందో మనం అంచనా వేయవచ్చు.

కోట్ల కస్టమర్లపై ఎఫెక్ట్ ? అదే సమయంలో చైనాకు ఎలాంటి రిలీఫ్ ఇవ్వడానికి అమెరికా నిరాకరించింది. చైనా సంఘర్షణ పరిస్థితులను సృష్టిస్తున్నందున దానిపై సుంకాలను పెంచామని అమెరికా చెబుతోంది. ఇతర దేశాలు సంఘర్షణకు దూరంగా ఉండాలని కోరుకుంటుండటంతో కాస్త రిలీఫ్ పొందాయి.

కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచబోమని, అమెరికా చర్యకు ప్రతిస్పందిస్తామని చైనా కూడా ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వచ్చింది. కొత్త సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేయాలని అమెరికా ప్రకటించాక, దీని వలన చైనా తప్ప ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకి చర్చలకు సమయం లభించింది.

ఈ వార్త భారతదేశానికి కూడా రిలీఫ్ కలిగించేదే. దీని పై భారత ప్రభుత్వం ఇప్పటికే అమెరికాతో చర్చలు జరుపుతోంది. ట్రంప్ నిర్ణయం తర్వాత, గోల్డ్మన్ సాచ్స్ మాంద్యం అంచనాను ఉపసంహరించుకుంటున్నట్లు, 2025లో ఆర్థిక వృద్ధి గత అంచనాకే వస్తున్నట్లు తెలిపింది.

## 63% పెరిగిన యస్ బ్యాంక్ లాభం




ముంబై: ప్రైవేటు రంగ యస్ బ్యాంక్ గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. మొండి బకాయిలకు కేటాయింపులు (ప్రొవిజన్లు) గణనీయంగా తగ్గడంతో మార్చి క్వార్టర్‌లో నికర లాభం 63% వృద్ధితో రూ.738 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం రూ.9,355 కోట్లకు చేరింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే క్వార్టర్‌లో ఆదాయం రూ. 9,016 కోట్లుగా ఉంది.

తాజా క్యూ4లో నికర వడ్డీ ఆదాయం 5.7% పెరిగి రూ.2,276 కోట్లకు చేరింది. బ్యాంక్ డిపాజిట్ వృద్ధి 6.8%గా ఉంది. వడ్డీయేతర ఆదాయం 10.9% పెరిగి రూ.1,739 కోట్లకు చేరింది. మొత్తం ప్రొవిజన్లు 32.5% తగ్గి రూ.318 కోట్లకు పరిమితమయ్యాయి. స్థూల మొండి బకాయిల నిష్పత్తి 1.6% తగ్గి రూ.3,935 కోట్లకు పరిమితమైంది. నికర మొండిబకాయిలు 0.3 శాతం క్షీణించాయి. రుణ డిపాజిట్ నిష్పత్తి 88% నుంచి 86.5 శాతానికి దిగివచ్చింది. క్యాపిటల్ అడెక్వసీ 15.6 శాతానికి చేరింది.

"స్థూల ఆర్థిక వ్యవస్థ పరిస్థితుల దృష్ట్యా రుణ వృద్ధి 12-15 శాతం లక్ష్యంగా పెట్టుకున్నాము. రుణ వృద్ధి కంటే డిపాజిట్ల వృద్ధి అధికంగా ఉంటుంది. సేవింగ్ ఖాతాలపై వడ్డీ రేటు 2% తగ్గించడంతో మూడు శాతానికి పరిమితమైంది. దీని ప్రభావం కాసా (కరెంట్ అకౌంట్ సేవింగ్స్ అకౌంట్)పై ఉండదు. క్రెడిట్ కార్డుల పోర్ట్ఫోలియోలో ఒత్తిళ్లు కొనసాగుతున్నాయి. రాబోయే 2-3 త్రైమాసికాల్లో క్రెడిట్ వ్యయం దిగివస్తుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో 37 బ్రాంచులు ఏర్పాటు చేశాము. వచ్చే ఐదేళ్లలో ఏడాదికి కొత్తగా 80 శాఖలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాము" అని యస్ బ్యాంకు ఎండీ, సీఈవో ప్రశాంత్ కుమార్ వెల్లడించారు.

## వారం రానున్న ఐపీఓలు ఇవే




భారత స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లకు మళ్లీ పెట్టుబడుల వీక్ రానే వచ్చేసింది. అయితే ఈసారి ఎన్ని ఐపీఓలు రాబోతున్నాయి. గత ఒక నెల రోజులుగా మెయిన్ బోర్డ్ ఆఫర్‌లను చూడని వారికి మళ్లీ ఛాన్స్ వచ్చింది. కానీ వచ్చే వారం చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఈలు) నుంచి మాత్రమే ఐపీఓలు రాబోతున్నాయి. ట్యాంకప్ ఇంజనీర్ల సంస్థ తమ ఐపిఓ ద్వారా ప్రధాన మార్కెట్‌లో అడుగుపెడుతోంది. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ.19.53 కోట్ల నిధులను సమకూర్చుకోవాలని చూస్తోంది. ఏప్రిల్ 23, 2025న మొదలు కానున్న ఈ ఐపీఓ, ఏప్రిల్ 25, 2025 వరకు కొనసాగనుంది. రూ.133 నుంచి రూ. 140 మధ్య షేర్ల ధర ఉండగా, ఏప్రిల్ 28న షేర్ల లిస్టింగ్ కానుంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్: ఈ ఐపీఓ కూడా ఈ వారంలో రాబోతుందని వార్తలు వస్తున్నాయి. ఇది మెయిన్ బోర్డ్ సెగ్మెంట్‌లో జాబితా చేయబడే అవకాశం ఉంది. అయితే, ఖచ్చితమైన తేదీలు (ఏప్రిల్ 21-26) ధృవీకరించబడలేదు. అథర్ ఎనర్జీ : ఎలక్ట్రిక్ వాహన రంగంలో పనిచేసే ఈ కంపెనీ కూడా 2025లో ఐపీఓ ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఖచ్చితమైన సబ్ స్క్రిప్షన్ తేదీలు ఇంకా వెల్లడి కాలేదు.

రోస్మెర్టా డిజిటల్ సర్వీసెస్ : ఈ కంపెనీ కూడా 2025లో ఐపీఓ జారీ చేయవచ్చని పేర్కొనబడింది. ఏప్రిల్ 21-26 మధ్య షెడ్యూల్ వచ్చే ఛాన్సుంది.

**2 ఎస్ఎంఈ ఐపీఓలు**

ఇన్ఫోనేటివ్ సొల్యూషన్స్: ఎస్ఎంఈ సెగ్మెంట్లో ఈ ఐపీఓ 2025లో రాబోతుందని సమాచారం. ఏప్రిల్ నాల్గో వారంలో సబ్ స్క్రిప్షన్ వచ్చే ఛాన్సుంది. కానీ ఖచ్చితమైన తేదీలు రాలేదు.

స్పినరూ కమర్షియల్ : ఈఎస్ఎంఈ ఐపీఓ కూడా 2025లో జాబితా చేయబడవచ్చని తెలుస్తోంది. ఏప్రిల్ 21-26 మధ్య సబ్ స్క్రిప్షన్ ఉండవచ్చు, కానీ ఇది ధృవీకరించబడలేదు. అయితే గత నెలతో పోల్చితే మాత్రం, ఈనెలలో మార్కెట్లోకి తక్కువ ఐపీఓలు వస్తున్నాయి.

## బ్యాంక్ ఖాతాదారులకు కొత్త రూల్స్




ఇప్పటి వరకు మనం బ్యాంక్ ఖాతాలో డబ్బు డిపాజిట్ చేయడమో లేదా తీసుకోవడమో, ఆన్‌లైన్‌లో ట్రాన్సాక్షన్లు చేయడమో తెలుసు. కానీ, ఒక విషయంలో మాత్రం చాలామందికి అసౌకర్యంగా ఉండేది. అదే నామినీ వ్యవస్థ ఇప్పటివరకు ఒక్కరినే నామినీగా గుర్తించాలని ఉండేది. కానీ తాజాగా కేంద్ర ప్రభుత్వం నామినీల విషయంలో గుడ్ న్యూస్ ప్రకటించింది. రాజ్యసభ ఆమోదం పొందిన బ్యాంకింగ్ చట్టాలు (సవరణ) బిల్లు - 2024 ద్వారా ఇకపై మన ఖాతాలకు ఒక్క నామినీ కాదు, నలుగురు నామినీల వరకు చేర్చుకునే అవకాశం కల్పించారు.

**అనేక ఉపయోగాలు**

ఇది చిన్న మార్పు అనిపించినా, దీని వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. దీంతోపాటు నామినీ లేని డిపాజిట్లు క్రమంగా తగ్గిపోతాయి. అంతేకాదు కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల కోసం వచ్చే వివాదాలూ కూడా తగ్గే ఛాన్సుంది.

ఈ క్రమంలో ఒక కుటుంబ సభ్యుడైన భర్త నామినీగా తన భార్య, తల్లి, పిల్లలు సహా మరో వ్యక్తిని కలిపి నలుగురిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒకరు లేకపోయినా నలుగురిలో ఎవరైనా కూడా ఆ ఖాతాను నిర్వహించుకునే అవకాశం లభిస్తుంది.

**పాత నిబంధనలు - కొత్త నిబంధనలు**

-పాత నిబంధన: ఒక బ్యాంక్ ఖాతాకు ఒక్క నామినీ మాత్రమే నియమించే అవకాశం ఉండేది.

-కొత్త నిబంధన: ఇప్పుడు ఒక ఖాతాకు నలుగురు నామినీల వరకు నియమించుకోవచ్చు

**నామినేషన్ రకాలు: రెండు ఆప్షన్లు**

కొత్త నిబంధనల ప్రకారం, బ్యాంక్ ఖాతాదారులు రెండు రకాల నామినేషన్ విధానాలను ఎంచుకోవచ్చు:

ఈ విధానంలో మీ ఖాతాలోని డబ్బును నామినీల మధ్య శాతం ఆధారంగా పంచవచ్చు. మీరే ఎవరికి ఎంత ఇవ్వాలో నిర్ణయించుకోవచ్చు.

ఉదాహరణ: మీ ఖాతాలో రూ.10 లక్షలు ఉన్నాయనుకుందాం. మీరు ముగ్గురు నామినీలను ఎంచుకుని, వారికి 40%, 30%, 30% చొప్పున పంచుకోవచ్చు.

నామినీ ఏ: రూ.4 లక్షలు
నామినీ బి: రూ.3 లక్షలు
నామినీ ఇ: రూ.3 లక్షలు

**2 క్రమానుసార నామినేషన్**

ఈ విధానంలో నామినీలను క్రమంగా ఎంచుకోవచ్చు. మొదటి నామినీ అందుబాటులో లేకపోతే (ఉదా: మరణం), డబ్బు రెండో నామినీకి, ఆ తర్వాత మూడో నామినీకి వెళుతుంది. ఇలా మీ డబ్బు ఎప్పుడూ నమ్మకమైన వ్యక్తులకే చేరేలా చూస్తుంది.

**బ్యాంక్ లాకర్ నామినేషన్‌లో మార్పులు**

డిపాజిట్ ఖాతాల కోసం సమాంతర లేదా క్రమానుసార నామినేషన్ రెండూ అందుబాటులో ఉన్నప్పటికీ, బ్యాంక్ లాకర్ నామినేషన్ కోసం క్రమానుసార నామినేషన్ మాత్రమే అనుమతించబడుతుంది. అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, లాకర్ యాక్సెస్ తర్వాతి నామినీకి వెళుతుంది.

**అనామధేయ డిపాజిట్లపై ప్రభావం**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, అనామధేయ డిపాజిట్లు మార్చి 2023లో రూ.62,225 కోట్ల నుంచి మార్చి 2024లో రూ.78,213 కోట్లకు పెరిగాయి. అంటే 26% వృద్ధి. అంటే ఒకే నామినీని ఎంచుకోవడం వల్ల చివరికి వారిద్దరూ కూడా లేకుండా ఆయా ఖాతాల్లో మిగిలిన మొత్తం డిపాజిట్లు ఇవి. ప్రస్తుతం కొత్త నామినేషన్ నిబంధనలు ఈ అనామధేయ డిపాజిట్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది ఆయా ఖాతాదారుల కుటుంబ సభ్యులకు డబ్బును సులభంగా, చట్టపరమైన ఇబ్బందులు లేకుండా అందించేందుకు సహాయపడుతుంది.

**ఈ మార్పులు ఎందుకు ముఖ్యం?**

మీ డబ్బు నమ్మకమైన వ్యక్తులకు చేరేలా చూస్తుంది. డబ్బును కుటుంబ సభ్యుల మధ్య పంచడం లేదా క్రమంగా అందించడం మరింత సులభం అవుతుంది.

చట్టపరమైన సమస్యలు తగ్గుతాయి: నామినేషన్ స్పష్టంగా ఉంటే, డబ్బు బదిలీలో ఆలస్యం లేదా ఇబ్బందులు ఉండవు.

# మే 1 నుంచి ఏటీఎం ఛార్జీల మోత




బ్యాంక్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. దేశీయ దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ ఖాతాదారులకు బిగ్ షాకిచ్చింది. మే 1వ తేదీ నుంచి ఏటీఎం ఛార్జీలను పెంచుతున్నట్లు తెలిపింది. బ్యాలెన్స్ చెక్ చేసినా, మినీ స్టేట్మెంట్ తీసుకున్నా ఛార్జీలు పడతాయి. ప్రైవేట్ రంగంలోని దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంక్ తన ఖాతాదారులకు షాకిచ్చింది. ఏటిఎం (ఆటోమేటెడ్ టెలర్ మెషిన్) ట్రాన్సాక్షన్ల ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఏటీఎం లావాదేవీల ఛార్జీలను సవరించినట్లు స్పష్టం చేసింది. మే 1, 2025 నుంచి బ్యాంకింగ్ సేవలకు సంబంధించిన ప్రతి లావాదేవీకి రూ. 23 ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఛార్జీలు రూ. 21 గా ఉన్నాయి. ఏటీఎం ఛార్జీలు పెంచిన విషయాన్ని తమ కస్టమర్లకు ఈ-మెయిల్ ద్వారా తెలియజేసినట్లు బ్యాంకు తెలిపింది.

మే 1, 2025 నుంచే సవరించిన ఈ కొత్త రూల్స్ అమలులోకి వస్తాయి. ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా, నిధుల బదిలీ వంటి లావాదేవీలకు ఇకపై ఒక్కో ట్రాన్సాక్షన్‌కు రూ. 23 ఫీజు వసూలు చేస్తామని బ్యాంక్ తెలిపింది. అయితే బ్యాలెన్స్ చెకింగ్, మినీ స్టేట్‌మెంట్ వంటి ఇతర ట్రాన్సాక్షన్లకు రూ.10 ఛార్జీలు వర్తిస్తాయి. ప్రస్తుతం ఇవి రూ.21, రూ.8.50గా ఉన్నాయి. అయితే ఈ బ్యాంకు తమ కస్టమర్లకు ప్రతి నెల ఏటీఎం ద్వారా ఉచితంగా 5 లావాదేవీలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ పరిమితి దాటితే ఛార్జీలు వర్తిస్తాయి.

బ్యాంకు ఖాతాను బట్టి ఒక రోజులో గరిష్ఠ ఉపసంహరణ పరిమితి వేరు వేరుగా ఉంటుంది. కోటక్ ఎడ్జ్, ప్రో,ఎస్ అకౌంట్లలో రూ. 1,00,000 వరకు ఒక రోజులో విత్ డ్రా చేసుకోవచ్చు. అదే ఈజీ పే ఖాతా అయితే రూ. 25,000 వరకే ఉపసంహరించుకోవచ్చు. కార్డు లేదా అకౌంట్ రకాన్ని బట్టి ఈ లిమిట్ అనేది మారుతుంది. కొన్ని కార్డులకు రూ. 50 వేల వరకు లిమిట్ ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటీఎం ఛార్జీలను పెంచుతున్నట్లు గత మార్చి నెలాఖరులోనే ప్రకటించింది. కార్యకలాపాల ఖర్చులు, ఏటీఎంల నిర్వహణ భారం పెరిగినందువల్లే ఈ మేరకు ఛార్జీల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అంతకు ముందు 2021 మార్చి నెలలో ఏటీఎం ఛార్జీలు పెంచింది. ఇప్పుడు మరోసారి సవరించింది.

మే 1, 2025 నుంచే ఈ కొత్త ఛార్జీలు అమలవుతాయని ఆర్‌బీఐ కొద్ది రోజులుగా చెబుతోంది. ఈ నేపథ్యంలో కోటక్ మహీంద్రా బ్యాంకు ఏటీఎం ఛార్జీల పెంపును అమలులోకి తీసుకొస్తుండడం గమనార్హం.

3 స్టార్ 4 స్టార్ 5 స్టార్

# ఎలక్ట్రానిక్ వస్తువులపై స్టార్ రేటింగ్ చెక్ ఎలా ?




సాధారణంగా మనం ఎలక్ట్రానిక్స్ షాప్‌లో ఏదైనా ప్రొడక్ట్ కొనాలంటే.. ఆ ప్రొడక్ట్ పై స్టార్ రేటింగ్ చూస్తాం.చాలా మందికి ఈ స్టార్ రేటింగ్ గురించి పెద్దగా తెలియదు. ఈ క్రమంలో మన బడ్జెట్‌లో వస్తుంది కదా అని తక్కువ స్టార్‌మార్క్ ఉన్న వస్తువులను కొంటుంటారు.

ఈ క్రమంలో ఈ స్టార్‌రేటింగ్ గురించి తెలుసుకుందాం.. ఎలక్ట్రానిక్స్ స్టార్ రేటింగ్ అనేది ఉత్పత్తి యొక్క శక్తి సామర్థ్యాన్ని సూచించే ఒక విధానం. ఇది వినియో గదారులు ఒక ప్రొడక్ట్‌ను కొనుగోలు చేసేటప్పుడు మంచి ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవడానికి సహాయపడుతుంది. ఈ స్టార్ రేటింగ్‌లు ఏ ఉత్పత్తి తక్కువ శక్తిని ఉపయోగిస్తుందో మరియు ఏది అధికశక్తిని ఉపయోగిస్తుందో తెలియజేస్తాయి. ఈ రేటింగ్‌లు కొన్ని సందర్భాల్లో విద్యుత్ బిల్లులను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి.

**స్టార్ రేటింగ్ అంటే ఏంటి? ఈ రేటింగ్ ఎవరిస్తారు?**

సాధారణంగా ఎల్ఈడీ బల్బులు, గీజర్లు, ఏసీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, కూలర్ వంటి ఎలక్ట్రిక్ పరికరాలకు BEE (Bureau of Energy Efficiency) సంస్థ ఎనర్జీ రేటింగ్ అందిస్తుంది. ఇందులో రెండు నుంచి మూడు స్టార్లు ఉన్న విద్యుత్ పరికరాలు ఎక్కువ విద్యుత్ వినియోగిస్తాయని.. నాలుగు నుంచి ఐదు స్టార్ల మధ్య ఉన్న విద్యుత్ పరికరాలు తక్కువ విద్యుత్ వినియోగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ కరెంట్ బిల్లు రాకుండా ఉండాలంటే.. ఎక్కువ స్టార్లు ఉన్న పరికరాలు వినియోగించడం మంచిదని సూచిస్తున్నారు.

**ఎక్కువ స్టార్లు ఉన్న వస్తువులను కొనడమే మంచిది!**

వాస్తవానికి మనం ఒక ఎలక్ట్రానిక్ షాప్‌కి వెళ్లినప్పుడు అక్కడ తక్కువ ధర ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులను కొనుగోలు చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాము ఎందుకంటే అవి మన బడ్జెట్లో ఉంటాయి.

అయితే నిపుణులు మాత్రం స్టార్ రేటింగ్ చూసి ఎలక్ట్రిక్ పరికరాలను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. వీటి ధర కాస్త ఎక్కువై నప్పటికీ భవిష్యత్తులో కరెంట్ బిల్లులు తక్కువగా వచ్చే అవకాశం ఉందని.. తక్కువ స్టార్లు ఉన్న విద్యుత్ పరికరాలను కొనుగోలు చేసినట్లయితే ఎక్కువ కరెంటు బిల్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**నకిలీ స్టార్ రేటింగ్ ఎలా గుర్తించాలి?**

మార్కెట్లో ప్రస్తుతం నకిలీ స్టార్ రేటింగ్ ఉన్న విద్యుత్ వస్తువులను కస్టమర్లను మోసం చేసి అంటగట్టే ఉదంతాలు మనం చూస్తూనే ఉంటాం. ఈ మోసగాళ్ల బారిన మనం పడకుండా ఉండాలంటే నకిలీ స్టార్ రేటింగ్ స్టిక్కర్లను గుర్తించాలి.

అందుకోసం ఆ ప్రొడక్ట్ రేటింగ్ కనుగొనేందుకు బిఈఈ వెబ్సైట్ https://beestarlabel.com/ ద్వారా మీ కొనాలనుకునే ప్రొడక్ట్ రేటింగ్ చెక్ చేసుకోవచ్చు. తేడా ఉంటే ఫిర్యాదు కూడా చేయొచ్చు.



రూ. వందల కోట్ల డీల్స్

# చేతులు మారుతున్న కంపెనీలు

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ దిగ్గజం ఐటీసీ తాజాగా శ్రేష్ఠ నేచరల్ బయోప్రొడక్ట్స్‌లో 100 శాతం వాటా సొంతం చేసుకోనుంది. 24మంత్ర ఆర్గానిక్ బ్రాండు కంపెనీతో వాటా కొనుగోలు ఒప్పందాన్ని (ఎస్‌పీఏ) కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఐటీసీ వెల్లడించింది. ఇందుకు నగదు రూపేణా దాదాపు రూ. 473 కోట్లు వెచ్చించనున్నట్లు తెలియజేసింది.

24మంత్ర బ్రాండుతో 100 రకాలకుపైగా ఫుడ్ ప్రొడక్టులను శ్రేష్ఠ విక్రయిస్తోంది. తద్వారా వేగవంత వృద్ధిలోనున్న ఆర్గానిక్ ఫుడ్ ప్రొడక్టుల విభాగంలో ఐటీసీ మరింత విస్తరించనుంది. కాగా.. మరోపక్క సహచర సంస్థ మదర్ స్పార్‌క్ష బేబీ కేర్‌లో మిగిలిన 73.5 శాతం వాటా సైతం చేజిక్కించుకోనున్నట్లు పేర్కొంది. 2022లో ఈ డీ2సీ కంపెనీలో 26.5 శాతం వాటా కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

**కేఫిన్‌టెక్ చేతికి ఎసెంట్ ఫండ్ సర్వీసెస్**

ఇన్వెస్టర్ సొల్యూషన్స్ సేవల సంస్థ కేఫిన్ టెక్నాలజీస్ తాజాగా ఎసెంట్ ఫండ్ సర్వీసెస్‌లో 51 శాతం వాటాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ 34.7 మిలియన్ డాలర్లు. వచ్చే అయిదేళ్లలో ఎసెంట్లో కేఫిన్‌టెక్ 100 శాతానికి వాటాలు పెంచుకోనుంది. ఇందుకోసం మిగతా 49 శాతం వాటాలను 2028, 2029, 2030లో ఏడాదికి 16.33 శాతం చొప్పున దక్కించుకోనుంది.

సింగపూర్ హెడ్ క్వార్టర్స్‌గా కార్యకలాపాలు సాగిస్తున్న ఎసెంట్ అంతర్జాతీయంగా 260 పైచిలుకు గ్లోబల్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజర్లకు ఫండ్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసులు అందిస్తోంది. అత్యంత వేగంగా ఎదుగుతున్న అంతర్జాతీయ ఫండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో కేఫిన్‌టెక్ విస్తరించేందుకు ఈ డీల్ ఉపయోగపడుతుందని సంస్థ ఎండీ శ్రీకాంత్ నాదెళ్ల తెలిపారు. ఇరు సంస్థలు సమిష్టిగా మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకుని, పరిశ్రమలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతాయని ఎసెంట్ సహ-వ్యవస్థాపకుడు కౌశల్ మండలియా తెలిపారు.

## దూసుకెళ్తున్న బంగారం ధరలు



ప్రపంచ ఆర్థిక పరిస్థితులు పసిడికి అనుకూలంగా మారుతున్నాయి. ఈ క్రమంలో గోల్డ్ రేట్లు పైపైకి చేరుతున్నాయి. కానీ తగ్గడం లేదు. అంతేకాదు ఇప్పటివరకు గత నాలుగు నెలల్లోనే పసిడి ఏకంగా 25 శాతం పెరగడం విశేషం. బంగారం ధరలు ఈ ఏడాదిలో ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శనను కనబర్చాయి. ఈ క్రమంలో ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో బంగారం 25 శాతం పెరుగగా, ఎంసిఎక్స్ - కోమిక్స్ మార్కెట్లలో సరికొత్త గరిష్ట స్థాయిలను చేరుకుంది. అదే సమయంలో వెండి కూడా కోమిక్స్‌లో 15 శాతం లాభాన్ని సాధించింది. ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ప్రమాదాలు, అమెరికా, చైనా మధ్య వ్యాపార ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షితమైన గోల్డ్ పెట్టుబడులపై ఆసక్తి చూపించారు. దీంతో పసిడి రేట్లు పైపైకి చేరాయి.

**బంగారానికి సానుకూల దృష్టి :** టెక్నికల్ స్థాయిల ప్రకారం, ఎంసిఎక్స్‌లో బంగారం ధర రూ. 91,000 (10 గ్రాముల కోసం) ఉండగా, రూ. 99,000 వద్ద ప్రతిఘటన స్థాయిలు ఉన్నాయని మోతీలాల్ ఓస్వాల్ పేర్కొంది. కామెక్స్‌లో ముఖ్యమైన స్థాయిలు యుఎస్‌డి 3,100, యుఎస్‌డి 3,400 ఉండగా, ఈ స్థాయిలు సాధారణ స్థితిలో ఉండే అవకాశమున్నట్లు తెలిపారు. బంగారం పెరుగుదలకు ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వ్యాపార ఉద్రిక్తతలు, మదుపరుల అవసరాలు, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు కూడా ఓ కారణమని నిపుణులు చెబుతున్నారు.

**రక్షణ కోసం బంగారం :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు, మాంద్యం భయాందోళన కొనసాగుతున్న నేపథ్యంలో అనేక మంది ఇన్వెస్టర్లు బంగారాన్ని మంచి పెట్టుబడిగా భావిస్తున్నారు. విభిన్న వ్యాపార సవాళ్లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అనిశ్చితమైన రాజకీయ పరిస్థితుల మధ్య, బంగారం ధరలు పైపైకి చేరుతున్నాయి. ఇదే సమయంలో కేంద్ర బ్యాంకులు తమ రిజర్వులను పెంచుతుండగా, పెట్టుబడిదారులు సురక్షిత వనరుల కోసం బంగారాన్ని ఎంచుకుంటున్నారు.

**పెట్టుబడుల వైపు దృష్టి :** ఈ సంవత్సరంలో బంగారం ధరలతోపాటు వెండి రేట్లు కూడా వేగంగా పెరుగుతున్నాయి. గత కొన్ని నెలల్లో బంగారం కంటే వెండి ధరలు ఎక్కువగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై అధిక టారిఫ్‌ల గురించి చేసిన ఇటీవల వ్యాఖ్యలు, బంగారాన్ని తగ్గేలా చేశాయి. కానీ ఆ తర్వాత త్వరగా తిరిగి పుంజుకున్నాయి. అమెరికా, చైనా వ్యాపార విధానాలు,అదుపులో ఉంచిన వృద్ధి పరిస్థితులు సహా అనేక అంశాలు అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభం అనుమానాలను మరింతగా పెంచాయి. ఇలాంటి పరిస్థితుల వేళ అమెరికా డాలర్ ఏడు శాతం తగ్గింది ఫెడరల్ ఆ రిజర్వ్ ఆర్థిక విధానాలు కూడా మార్కెట్ విధానాలను ప్రభావితం చేశాయి.

# వారిద్దరిది భావోద్వేగం మాత్రమే.. ఇంకా రాజకీయ పొత్తు లేదు

**ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ పొత్తు లేదు: సంజయ్ రౌత్**

మహారాష్ట్రలో "హిందీ వివాదం" నేపథ్యంలో విడిపోయిన రాజ్ ఠాక్రే, ఉద్ధవ్ ఠాక్రేలు కలిసి పోతున్నారనే టాక్ నడుస్తోంది. ఇటీవల, ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తనకు ఉద్ధవ్‌కి మధ్య ఉన్నవి చిన్న విభేదాలే అని, మహారాష్ట్ర ప్రయోజనాలు పెద్దవి అంటూ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం విభేదాలను పక్కన పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. అయితే, రాజ్‌ఠాక్రే కామెంట్స్‌పై శివసేన ఠాక్రే నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్ధవ్, రాజ్ ఠాక్రేలవి కేవలం భావోద్వేగ కామెంట్స్ మాత్రమే అని అన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి రాజకీయ కూటమి లేదని, భావోద్వేగ చర్చలు మాత్రమే జరుగుతున్నాయని సంజయ్ రౌత్ అన్నారు.

రాజకీయ రంగంలో ఇద్దరు నేతలు చేతులు కలిపే అవకాశాన్ని రౌత్ పూర్తిగా కొట్టిపారేయలేదు, భవిష్యత్ పొత్తులు వారిద్దరి నిర్ణయంపై ఉంటాయని అన్నారు. "రాజ్ ఠాక్రే, ఉద్ధవ్ ఠాక్రే సోదరులు, మేము అనేక ఏళ్లుగా కలిసి ఉన్నాము. మా సంబంధం తెగిపోలేదు. ఇద్దరు సోదరులు నిర్ణయం తీసుకుంటారు" అని సంజయ్ రౌత్ అన్నారు.

ఇటీవల చిత్రనిర్మాత మహేష్ మంజ్రేకర్ పాడ్‌కాస్ట్‌లో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ, "నేను ఉద్ధవ్ (ఠాక్రే)తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను, కానీ ఆయన కూడా నాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారా అనేది మాత్రమే ప్రశ్న" అని ఆయన అన్నారు. లఈ కామెంట్స్ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ.. బీజేపీ ముసుగులో మహారాష్ట్ర వ్యతిరేక శక్తుల నుంచి తాను దూరంగా ఉండాలని రాజ్ ఠాక్రేని కోరారు.



# నేటి నుంచి జేడీ వాన్స్ భారత్ పర్యటన

- స్వామినారాయణ్ అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించనున్న వాన్స్ కుటుంబం
- ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించేందుకు ప్రధాని మోదీ నివాసానికి
- 23న ఆగ్రాలో తాజ్ మహల్‌ను సందర్శించనున్నట్లు సమాచారం
- తమ వీసాల రద్దుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులు
- నిరసన వ్యక్తం చేయాలనికేంద్ర ప్రభుత్వానికి నిపుణులు సూచనలు



న్యూఢిల్లీ : విద్యార్థుల వీసాల రద్దు విషయంలో అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న వేళ ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద ఈ విషయాన్ని గట్టిగా ప్రస్తావించే అవకాశం ఉంది. అగ్రరాజ్యంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల వీసాలను చిన్న కారణాలు చూపుతూ రద్దు చేస్తుండడంపై నిరసన వ్యక్తం చేయాలని నిపుణులు కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

**టూర్ ప్లాన్ ఇలా :** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబసమేతంగా భారత్ పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి ఈ నెల24 వరకు ఆయన దేశంలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. సోమవారం ఉదయం 10గంటలకు ఢిల్లీలోని పాలం వైమానికస్థావరంలో దిగనున్న ఆయనకు కేంద్ర కేబినెట్‌లోని సీనియర్ మంత్రి స్వాగతం పలకనున్నారు. తొలుత ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శిస్తారు.

**వాన్స్ దంపతులకు ప్రధాని మోదీ విందు :** అనంతరం చేనేత ఉత్పత్తులను విక్రయించే దుకాణాల సముదాయాన్ని సందర్శిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించేందుకు సాయంత్రం ఆరున్నరకు లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని మోదీ నివాసానికి వాన్స్ చేరుకుంటారు. చర్చల తర్వాత వాన్స్ దంపతులకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. రెండోరోజు జైపూర్‌లో చారిత్రక ప్రదేశాలను వాన్స్ దంపతులు సందర్శించనున్నారు. ఈనెల 23న ఆగ్రాలో తాజ్మహల్ను సందర్శించి తిరిగి జైపుర్ కు చేరుకుంటారు. 24న తిరిగి అమెరికా వెళ్లనున్నారు.

**ప్రస్తావించే అవకాశం! :** అమెరికాలో విదేశీ విద్యార్థుల వీసాల రద్దు, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ వాన్స్ భారత పర్యటనకు వస్తుండగా భారత్ ఈ రెండు అంశాలను ఆయనతో జరిగే చర్చల్లో ప్రస్తావించే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత విద్యార్థుల వీసాల రద్దు అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించే అవకాశం ఉంది. భారత విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ అమెరికా యంత్రాంగం తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు దారి తీసింది. వీసాల రద్దు కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన కారణం లేకుండా విద్యార్థి వీసాలు రద్దు చేయడం సరికాదని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ దెబాషిష్ చక్రబర్తి అన్నారు. ఈ అంశంపై భారత్ దౌత్యపరంగా నిరసన తెలపాలన్నారు. అమెరికాతో భాగస్వామ్యం ముఖ్యమైతే, భారత విద్యార్థుల ప్రయోజనాలను రక్షించటం అంతకన్నా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

**327 మంది వీసాలను అకారణంగా రద్దు :** విదేశీ విద్యార్థులపై ఎలాంటి ఆరోపణలు లేకున్నా అమెరికా విదేశాంగ శాఖ, ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్-ICE వారిని లక్ష్యంగా చేసుకుంటున్నాయని US ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ఆరోపించింది. 327 మంది వీసాలను అకారణంగా రద్దు చేశారంటూ ఓ నివేదిక విడుదల చేసింది. 300 మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేశామని గతవారం అమెరికా విదేశాంగ మంత్రి రూబియో తెలిపారు. సామాజిక మాధ్యమాల తనిఖీ ద్వారా మరికొందరి వీసాలను రద్దు చేస్తామని చెప్పారు. మరోవైపు US ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ నివేదిక భారత విద్యార్థుల దుస్థితిని తెలియజేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ అన్నారు. భారత పర్యటనకు వస్తున్న వాన్స్ వద్ద ఆ అంశాన్ని గట్టిగా ప్రస్తావించాలని విదేశాంగ మంత్రి జైశంకర్ను జైరాంరమేశ్ డిమాండ్ చేశారు.రద్దైన వీసాల్లో సగం భారతీయ విద్యార్థులవేనని జైరాం రమేశ్ చెప్పారు. వీసాల రద్దుకు కారణాలు..అస్పష్టంగా ఉన్నాయని ఆక్షేపించారు.

**కోర్టుల్లో దావా :** వీసాల రద్దు అంశం తమ దృష్టికి వచ్చిందని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయం విద్యార్థులకు సాయం అందిస్తోందని చెప్పారు. పాలస్తీనా అనుకూల నిరసనల్లో పాల్గొన్నారంటూ విదేశీ విద్యార్థులతో పాటు భారత్కు చెందిన విద్యార్థుల వీసాలను అమెరికా రద్దు చేస్తోంది. వీసా రద్దైతే నిర్బంధం లేదా డిపోర్టేషన్ ముప్పు పొంచి ఉంటుంది. దీంతో అనేక మంది విద్యార్థులు డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ చర్యలపై కోర్టుల్లో దావా వేస్తున్నారు.

## పాకిస్థాన్‌లో హిందూ నేతపై దాడి

**ఖండించిన ప్రధాని షెహబాజ్**



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని సింధ్‌కు చెందిన ముస్లిం లీగ్-నవాజ్ శాసనసభ్యుడు, మత వ్యవహారాల సహాయ మంత్రి ఖేల్ దాస్ కోహిస్తానీపై దాడి జరిగింది. ఈ విషయంపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ప్రజా ప్రతినిధులపై దాడులు ఆమోదయోగ్యం కాదని.. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై తాను కోహిస్తానీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా సైతం ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని.. దాడిలో పాల్గొన్న దుండగులను వెంటనే అరెస్టు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అసలేమయ్యిందంటే.. హిందూ నేత అయిన ఖేల్ దాస్ కోహిస్తానీ పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ శాసనసభ్యుడిగా, మత వ్యవహారాల సహాయ మంత్రిగా ఉన్నారు. సింధ్ రాష్ట్రంలో నిర్మించనున్న నూతన కాలువలకు ఇటీవల ఆయన ప్రణాళికను రూపొందించారు. అయితే దీనివల్ల తమకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ..కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా మొదట నిరసన చేపట్టారు. శనివారం ఆయన సింధ్‌లోని తట్టా జిల్లా గుండా వెళ్తుండగా, నిరసనకారులు సమాఖ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..ఆయన కాన్వాయ్‌పై కర్రలు, టమోటాలు, బంగాళాదుంపలతో దాడి చేశారు. అయితే ఈ దాడిలో కోహిస్తానీకి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు.

## యెమెన్‌పై విరుచుకుపడ్డ అమెరికా యుద్ధవిమానాలు

**50 లక్ష్యాలపై దాడులు**



యెమెన్: అమెరికా యుద్ధ విమానాలు యెమెన్ రాజధాని సనా సహా పలు నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. దాదాపు 50 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు అల్-అరేబియా పత్రిక పేర్కొంది. సనా, హొదైద, అమ్రాన్ నగరాలపై బాంబులు జార విడిచినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి ఈ దాడులు చోటుచేసుకున్నాయి. తాజా దాడుల్లో హొదైదలోని పోర్టు, విమానాశ్రయం కూడా ధ్వంసమైనట్లు హూతీలు చెబుతున్నారు. ముగ్గురు వ్యక్తులు చనిపోయినట్లు కూడా పేర్కొన్నారు.

తమ దాడులు ఏమాత్రం ఆగవని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. కొన్ని రోజుల క్రితమే అమెరికా ఎర్ర సముద్రంలో నౌకాశ్రయంపై చేసిన దాడుల్లో 70 మంది చనిపోయారు. దాదాపు 171 మంది గాయపడ్డారు. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో ఇదే అత్యంత తీవ్రమైంది. ఈ దాడిపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ స్పందించారు. ఈ చర్యలు తీవ్ర ఆందోళనకరమన్నారు. హూతీ రెబల్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడంతో ఈ దాడులు జరుగుతున్నాయి.

## 'అమెరికాలో రాజులు లేరు'.. ట్రంప్‌నకు వ్యతిరేకంగా మరోసారి నిరసన




తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై అమెరికా ప్రజలు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆయన పాలనపై మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నగర వీధుల్లోకి వచ్చి ప్లకార్డులతో ట్రంప్‌నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**వలసదారులకు స్వాగతం..**

న్యూయార్క్‌లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల జనం గుమిగూడి.. 'అమెరికాలో రాజులు ఎవరూ లేరు', 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' అంటూ నినాదాలు చేశారు. తాత్కాలిక వలసదారులకున్న చట్టపరమైన నివాస హోదాను రద్దు చేయడం, వారిని బహిష్కరించడంపై ఆందోళనకారులు మండిపడ్డారు. "ఎలాంటి భయం లేదు.. వలసదారులకు స్వాగతం" అంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ట్రంప్ పాలన సాగుతోందన్నారు. ఆయన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

ఎఫ్-1 విద్యార్థి వీసా ముగిసినా అమెరికాలోనే ఉంటున్న పాలస్తీనాకు చెందిన విద్యార్థిని లెకా కోర్డియాను అక్కడి అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అదే విధంగా మరో పాలస్తీనా విద్యార్థిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే.. ట్రంప్ పని తీరును నిరసిస్తూ ఇటీవల అమెరికా ప్రజలు దేశమంతటా ర్యాలీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. న్యూయార్క్ నుంచి అలస్కా దాకా వీధుల్లో జనం పోటెత్తి 'హ్యాండ్సాఫ్' అంటూ నినదించారు. రిపబ్లికన్ల పాలన ప్రారంభమయ్యాక జరిగిన అతి పెద్ద నిరసనగా ఇది నిలిచింది.

పౌర హక్కుల, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూ సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజెన్, ఎన్నికల సంస్కరణల సంఘాల ఆధ్వర్యంలో 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో చేపట్టిన ఈ 'హ్యాండ్సాఫ్' ఆందోళనలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. అయితే.. శాంతియుతంగానే నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తాజాగా మరోసారి ట్రంప్‌నకు వ్యతిరేకంగా నిరసనలు చేశారు.

## అమెరికాకు కొన్ని రకాల కొరియర్ సేవలు నిలిపేసిన డీహెచ్ఎల్



అమెరికా : జర్మనీకి చెందిన కొరియర్ సేవల దిగ్గజం డీహెచ్ఎల్ 800 డాలర్ల కంటే విలువైన ప్యాకేజీలను అమెరికాలో డెలివరీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన టారిఫ్‌లు, చెకింగ్‌లు కఠినం కావడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. ఇక బిజినెస్ టూ బిజినెస్ షిప్‌మెంట్లు మాత్రం కొనసాగుతాయని.. కాకపోతే వాటిల్లో కూడా ఆలస్యం చోటు చేసుకోవచ్చని వెల్లడించింది. గతంలో 2,500 డాలర్ల వరకు విలువైన ప్యాకేజీలను అతి తక్కువ పేపర్ వర్క్‌తో అమెరికాలో డెలివరీ చేసే అవకాశం ఉండేది. కానీ, ఇప్పుడు అది కూడా లేదు.. తనిఖీలు కూడా పెరిగాయి. ప్రస్తుతం 800 డాలర్ల కంటే తక్కువ విలువైన వాటిని అమెరికాకు డెలివరీ చేస్తోంది. కాకపోతే వీటి డెలివరీలకు సంబంధించిన చట్టాల్లోని అడ్డదారులను మూసేందుకు శ్వేతసౌధం సిద్ధమైంది. ముఖ్యంగా చైనా, హాంకాంగ్ నుంచి వచ్చే వాటి విషయంలో అప్రమత్తంగా ఉంది. సింథటిక్ డ్రగ్స్‌ను అమెరికాలో సరఫరా చేయడానికి చైనా కొరియర్ మార్గాలను వాడుకొంటున్నట్లు ట్రంప్ కార్యవర్గం అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో సింథటిక్ ఒపియాడ్ పంపిణీ వ్యవస్థను అడ్డుకోవాలని అధికారులకు సూచించింది. మరోవైపు బీజింగ్ మాత్రం ఫెంటనిల్‌ను అమెరికా సమస్యగా అభివర్ణించింది. తమ దేశంలో మాత్రం మాదకద్రవ్యాలపై కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని పేర్కొంది. గత వారం హాంకాంగ్ పోస్టు కూడా అమెరికాకు సముద్ర మార్గాన ప్యాకేజీల సరఫరాను ఏప్రిల్ 27నుంచి పంపడం ఆపేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికాకు పార్శిళ్లను ఇక తీసుకోమన్నారు. అమెరికా అకారణంగా వేధిస్తోందని ఆరోపించింది.

## పేరుకే 'కాల్పుల విరమణ'.. దాడులు ఆగడం లేదు: జెలెన్‌స్కీ



ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన రష్యా.. ఆ మాటకు కట్టుబడి లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఈస్టర్ కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు తప్పుడు వైఖరిని ఆ దేశం ప్రదర్శిస్తోందన్నారు. ఎప్పటిలాగే తమపై దాడులు కొనసాగించిందని.. పదుల కొద్దీ డ్రోన్, బాంబు దాడుల ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. మరోవైపు.. కీవ్ బలగాలూ దాడులు కొనసాగించాయని రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లోని అధికారులు ఆరోపించారు.

"తాత్కాలిక కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు రష్యా సైన్యం చెబుతోంది. కానీ, యుద్ధక్షేత్రంలో పైచేయి సాధించే, మా దేశానికి నష్టం కలిగించే ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. 50కిపైగా బాంబు దాడులు, పదుల కొద్దీ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఉదయం 10 గంటల నుంచి తీవ్రత మరింత పెరిగింది. అయితే, వైమానిక దాడులకు సంబంధించి సైరన్‌లు మోగక పోవడం కాస్త ఉపశమనం కలిగించే అంశం. క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలిస్తుంటే.. పుతిన్‌కు తన సైన్యంపై పూర్తి నియంత్రణ లేదని.. లేదా, యుద్ధాన్ని ముగించే ఉద్దేశం ఆ దేశానికి లేదనేది స్పష్టమవుతోంది" అని జెలెన్‌స్కీ ట్వీట్లు చేశారు. కాల్పుల విరమణ షరతులకు పూర్తిగా కట్టుబడి ఉండాలని మాస్కోను డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి 30 రోజుల పాటు కాల్పుల విరమణను పొడిగించాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు.

ఇదిలా ఉండగా.. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా క్రిమియాపై మాస్కో నియంత్రణను గుర్తించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రెండు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఉక్రెయిన్, ఐరోపా యంత్రాంగాలు పారిస్‌లో పరిశీలించాయి. క్రిమియాపై రష్యా నియంత్రణ కొనసాగడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకూలంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు.. కష్టమైనా చర్చలకు సిద్ధంగా ఉన్నామని రష్యా ప్రకటించింది.

# కెనడాలో రెచ్చిపోయిన ఖలిస్తానీలు.. గురుద్వారా ధ్వంసం

- గురుద్వారాపై గ్రాఫిటీతో దాడి
- ఖలిస్తాన్ జిందాబాద్ నినాదాలు

కెనడా: ఖలిస్తానీలకు అడ్డాగా ఉన్న కెనడాలో అరాచకం సృష్టిస్తున్నారు. వాంకోవర్‌లో ఒక గురుద్వారాపై దాడికి పాల్పడి ధ్వంసం చేశారు. గురుద్వారాపై ఖలిస్తానీ అనుకూల గ్రాఫిటీతో రాతలు రాశారు. ఈ సంఘటన వాంకోవర్‌లోని ఖల్సా దివాన్ సొసైటీ లేదా KDS గురుద్వారాలో జరిగింది, దీనిని రాస్ స్ట్రీట్ గురుద్వారాగా పిలుస్తారు.

సిక్కు దేవాలయం పార్కింగ్ స్థలం చుట్టూ ఉన్న గోడపై అనేక చోట్ల "ఖలిస్తాన్" అనే పదాన్ని స్ప్రే పెయింట్ చేసినట్లు గురుద్వారా పరిపాలన అధికారులు చెప్పారు.

కెనెడియన్ మీడియా ప్రకారం, సర్రేలో ప్రపంచంలోనే అతిపెద్ద వైశాఖి మార్చ్ జరిగిన శనివారం రోజే ఈ సంఘటన జరిగింది. దీనిపై వాంకోవర్ పోలీస్ డిపార్ట్మెంట్ దర్యాప్తు చేస్తోంది. ఖల్సా దివాన్ సొసైటీ గత వారంలో వాంకోవర్‌లో నిర్వహించిన వైశాఖి మార్చ్‌లో ఖలిస్తానీ అనుకూలవాదులు పాల్గొనకుండా నిషేధించింది.

ఖలిస్తాన్ కోసం వాదించే సిక్కు వేర్పాటువాదుల సమూహం "ఖలిస్తాన్ జిందాబాద్' వంటి విభజననినాదాలతో గురుద్వారా గోడల్నిధ్వంసం చేసిందని ఖల్సా దివాన్ సొసైటీ పేర్కొంది.

"కెనడియన్ సిక్కు సమాజంలో భయం, విభజనను కలిగించడానికి ప్రయత్నిస్తున్న తీవ్రవాద శక్తుల నిరంతర ప్రచారంలో ఈ చర్య భాగం. వారి చర్యలు సిక్కుమతం,కెనడియన్ సమాజం రెండింటికీ పునాది అయిన కలుపుగోలుతనం, గౌరవం, పరస్పర మద్దతు విలువలను దెబ్బతీస్తున్నాయి. కెనడియన్లుగా మనం ఎంతో ఇష్టపడే ఐక్యత మరియు శాంతికి విరుద్ధంగా, వారి చర్యలు మనల్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ విభజన శక్తులను మనం విజయవంతం కానివ్వ" అని పేర్కొంది.




## ఒకే గుడి, ఒకే బావి.. మోహన్ భగవత్ పిలుపు



ఢిల్లీ: కుల భేదాలకు స్వస్తి పలకాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ హిందూ కమ్యూనిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. "ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక" అనే సూత్రానికి మనమంతా కట్టుబడి ఉండాలని సూచించారు. దీన్ని పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయాలని కోరారు. అలీగఢ్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్న మోహన్ భగవత్ అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందూ విలువల ప్రాముఖ్యతను చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా శాంతి సాధించడానికి ముందుగా.. భారత్ సామాజిక ఐక్యత సాధించడం కీలకం. హిందూ సమాజానికి పునాదిగా భావించే సంస్కారం (విలువలు), సంప్రదాయం, సాంస్కృతిక విలువలు, నైతిక సూత్రాల పేరుతో ఆ చీకటి లోయల లోతుల్లో పాతుకుపోయిన ఈ సమాజ ఆలోచన తీరును నిర్మూలించాలి. కుల భేదాలకు స్వస్తి పలకాలి" అని పిలుపునిచ్చారు. "నైతిక విలువలను పాటిస్తూ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొనిపోవాలి. ఎలాంటి భేదాలు చూపకుండా అన్నివర్గాల వారినిఇళ్లలోకి ఆహ్వానించాలి. అట్టడుగు స్థాయిలో సామరస్యం, ఐక్యతను వ్యాప్తి చేయాలి. సంస్కారం అనే పునాదిపై నుంచి కుటుంబం, దాని విలువలు రూపుదిద్దుకున్నాయి. ఇది సమాజంలో ప్రాథమిక యూనిట్‌గా ఉంటోంది. జాతీయవాదం, సామాజిక ఐక్యత పునాదులను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పండుగలను సామూహికంగా నిర్వహించడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు.

# నీతీశ్‌ది కుర్చీలాట.. అదో అవకాశవాద కూటమి: ఖర్గే



బిహార్‌లో జేడీయూ, భాజపా సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అదో అవకాశవాద కూటమి అని పేర్కొన్నారు. నీతీశ్ కుమార్ సీఎం కుర్చీ కోసం పార్టీలు మారుతుంటారని ఆరోపించారు. బిహార్‌లోని బక్సర్‌లో నిర్వహించిన పార్టీ సభలో పాల్గొన్న ఖర్గే ఈ మేరకు ప్రసంగించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే సర్కారును అధికారం నుంచి తప్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"బిహార్‌లో నీతీశ్ పార్టీ, భాజపాది అవకాశవాద పొత్తు. రాష్ట్ర ప్రజలకు ఇది మేలు చేకూర్చదు. ముఖ్యమంత్రి పదవి కోసం నీతీశ్ కుమార్ పార్టీలు మారుతుంటారు. మరోవైపు.. ప్రధాని మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు. బిహార్‌కు ఇస్తామన్న రూ.1.25 లక్షల కోట్ల ప్యాకేజీ హామీ ఏమైంది? ఈ విషయంపై ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు నిలదీయాలి" అని ఖర్గే వ్యాఖ్యానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాగఠ్‌బంధన్'కు ఓటేయాలని, ఎన్డీయే సర్కారును గద్దె దించాలని విజ్ఞప్తి చేశారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జిషీటు నమోదు చేయడాన్ని ఖర్గే ఖండించారు. కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలా చేశారని ఆరోపించారు. తమ నేతలు భయపడరని.. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. పేదలు,మహిళలు,బలహీనవర్గాలకు భాజపా, ఆరెస్సెస్‌లు వ్యతిరేకమని విమర్శించారు. కులమతాల ఆధారంగా సమాజాన్ని విభజించాలని చూస్తాయని, వక్ఫ్ చట్టం దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు.

## షేక్ హసీనా కోసం ఇంటర్‌పోల్‌ని ఆశ్రయించిన బంగ్లా

**రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని అభ్యర్థన**



బంగ్లాదేశ్: షేక్ హసీనా బంగ్లాదేశ్ ప్రధానిగా దిగిపోయిన తర్వాత, ఆమెపై వందలాది కేసులు నమోదయ్యాయి. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం షేక్ హసీనాని అప్పగించాలని పలుమార్లు భారత్‌ని కోరింది. ఇదిలా ఉంటే, బంగ్లాదేశ్ నేషనల్ సెంట్రల్ బ్యూరో (ఎన్‌సీబీ) షేక్ హసీనా కోసం ఇంటర్‌పోల్‌ని ఆశ్రయించింది.మాజీ ప్రధానితో సహా 12 మంది వ్యక్తులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్‌ని బంగ్లాదేశ్ అభ్యర్థించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గతేడాది ఆగస్టులో హింసాత్మక అల్లర్ల నేపథ్యంలో షేక్ హసీనా భారత్‌కి పారిపోయి వచ్చారు. బంగ్లా కోర్టులు, దర్యాప్తు సంస్థలు ఆమెను అప్పగించా లని కోరుతున్నాయి. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ హసీనా, అనేక మంది మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, సైనిక - పౌర అధికారులపై "మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు మరియు మారణహోమం" కింద అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అప్పటి నుంచి ఆమెను భారత్ నుంచి తీసుకురావడానికి బంగ్లాదేశ్ అంతర్జాతీయ జోక్యాన్ని కోరుతోంది.

# జమ్మూ కశ్మీర్‌లో వర్ష బీభత్సం..ముగ్గురు మృతి



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వరదలో చిక్కుకొని ముగ్గురు మరణించగా.. సుమారు 100మందిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు పేర్కొన్నారు. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియా లోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూలో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమైన గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వరదలు చీనాబ్ వంతెన సమీపంలోని ధరంకుండ్ గ్రామాన్ని ముంచెత్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఇళ్లు వాహనాలు కొట్టుకుపోయాయని.. ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సహాయ బృందాలు శ్రమిస్తున్నాయని తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. డిప్యూటీ కమిషనర్ బషీర్-ఉల్-హక్ చౌదరితో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని చెప్పారు. ఆర్థిక, ఇతర సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు.

ఘటనపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ..ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. రాంబన్‌లో కొండ చరియలు విరిగిపడడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.

## ఇండీ కూటమిపై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు



ఇండీ కూటమిపై సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. 2027 ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండి కూటమి సంకీర్ణం కొనసాగుతుంది ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీ బీజేపీపై మరోసారి విరుచుకుపడ్డారు. వక్ఫ్ బిల్లు ద్వారా మాఫియా లాగా భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో పీడీఏ (వెనుకబడిన, దళితులు మరియు మైనారిటీలు) రాష్ట్రం నుండి బీజేపీని తరిమికొడతారని అన్నారు. ఇండియా బ్లాక్ భవితవ్యంగా ఆయన మాట్లాడుతూ.. ఇండీ కూటమి ప్రస్తుతం ఉంది, అలాగే ఉంటుందని చెప్పారు. భూమిని లాక్కోవడానికి బీజేపీ వక్ఫ్ బిల్లును తీసుకువచ్చిందని, వారు ఎక్కడ చూసినా భూమిని ఆక్రమించుకుం టారు అని అన్నారు. బీజేపీని భూ మాఫియా పార్టీ అని పిలిచారు. బీజేపీ పార్టీ నోట్ల రద్దు, జీఎస్టీ ద్వారా ప్రజల డబ్బును కొల్లగొడుతోందని, రిజర్వేషన్ హక్కుల్ని కాలరాస్తోందని ఆరోపించారు. ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళాలో అనేక అవినీతి జరిగిందని, తాము అధికారంలోకి వస్తే నిర్వహణ లోపాలపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. కుంభమేళాలో ప్రాణనష్టం, ఆర్థిక లాభాలకు సంబంధించి ప్రభుత్వం తప్పుడు గణాంకాలను అందిస్తోందని, జనవరిలో జరిగిన తొక్కిసలాట సమయంలో డ్రోన్‌లు, సీసీటీవీ నిఘా విఫలమైందని అఖిలేష్ ఆరోపించారు. తొక్కిసలాట బాధితుల బంధువులు వివరాలు వెల్లడించకుండా ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని చెప్పారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూసిన నిరుద్యోగులకు ఎట్టకేలకు శుభ తరుణ వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుల నియామకాలకు సంబంధించిన మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం (ఏప్రిల్ 20) ఉదయం 10 గంటలకు విడుదల చేసింది. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కూటమి సర్కార్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 16,347 స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరూ ఈ పోస్టులకు పోటీ పడవచ్చు. అలాగే అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ తాజాగా కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎక్కువ మంది ఈ పోస్టులకు పోటీ పడేందుకు అవకాశం లభించింది. ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2025 ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఆదివారం (ఏప్రిల్ 20) ఉదయం 10 గంటల నుంచే ప్రారంభమైనాయి. కూటమి సర్కార్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం 45 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్న విద్యాశాఖ మే 15, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనుంది. ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపులు కూడా మే 15 వరకు అవకాశం ఉంటుంది. అనంతరం మే 30 నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్ 1గా ఇంగ్లిష్ భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు తప్పనిసరిగా తెచ్చుకోవాలి. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్ 2 మార్కులు లెక్కిస్తారు. ఇక ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు టెట్ వెయిటేజీ 20 శాతం వర్తిస్తుంది. జిల్లాల వారీగా డీఎస్సీ పోస్టుల వివరాలు జోన్ల వారీగా ఖాళీల వివరాలు.. ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2025 కొత్త సిలబస్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. ఇక జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు అంటే దాదాపు నెల రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో మెగా డీఎస్సీ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్నాయి. రోజుకు రెండు సెషన్ల చొప్పున ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే మే 20వ తేదీ నుంచి డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్ట్‌లు సైతం అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏ సబ్జెక్టు పరీక్ష పూర్తయినప్పటికీ ఆ మరుసటి రెండో రోజే ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల చేస్తారు. ఆ తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు.

# గుజరాత్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

● అమరావతి నిర్మాణంలో భాగంగా పలు కట్టడాలు,సిటీల సందర్శన ● అమరావతిలో భారీ విగ్రహాల నిర్మాణాల కోసం వల్లభాయ్ పటేల్ విగ్రహం అధ్యయనం ● అహ్మదాబాద్ లో గిఫ్ట్ సిటీ,సెప్ట్,సబర్మతి రివర్ ఫ్రంట్ పరిశీలన ● మంత్రి వెంట వెళ్లిన సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నారు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ..అమరావతిలో భారీ భవనాల నిర్మాణాల కోసం ముంబయి,ఢిల్లీలో పర్యటించారు...తాజాగా గుజరాత్ లో రెండు రోజుల పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ...ఈ పర్యటనలో మంత్రి వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి,గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఉన్నారు.మొదటి రోజు ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న మంత్రి బృందానికి గుజరాత్ రాష్ట్ర అధికారులు ఘన స్వాగతం పలికారు...అహ్మదాబాద్ నుంచి బస్సులో ఏక్తానగర్ చేరుకున్నారు..ఏక్తానగర్ లో ప్రపంచంలోనే అతిపెద్దదైన సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు...597 అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది...ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు...విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు...ఆ తర్వాత స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు...నర్మదా నది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణం అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలు విగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు..అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం తో పాటు మరికొంతమంది ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది...దాంట్లో భాగంగానే వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించింది మంత్రి బృందం...విగ్రహం పరిశీలనతో పాటు దానికి అనుగుణంగా నిర్మించిన మరిన్ని కట్టడాలను మంత్రి బృందం పరిశీలించింది. ఆ తర్వాత మధ్యాహ్నం ఏక్తానగర్ నుంచి అహ్మదాబాద్ శివారులోని గాంధీనగర్ జిల్లాలో ఉన్న గిఫ్ట్( సిటీని మంత్రి బృందం సందర్శించింది...దేశంలోనే మొదటి ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సెంటర్ గా గిఫ్ట్ సిటీ ఉంది.మొత్తం 866 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గిఫ్ట్ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)తో పాటు అనేక సంస్థలు,కంపెనీలు,బ్యాంకలు,ఫిన్ టెక్ సంస్థలు ఉన్నాయి..గిఫ్ట్ సిటీని నేషనల్ హైవేస్ తో పాటు రైల్వే,మెట రైల్వే లైన్ లకు కనెక్ట్ చేసారు...గిఫ్ట్ సిటీకి సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు అక్కడ కార్యకలాపాల గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గుజరాత్ అధికారులు వివరించారు...గిఫ్ట్ సిటీలో ఉన్న ఆటోమేటెడ్ చెత్త సేకరణ విధానం,5.5 కిలోమీటర్ల పొడవుతో 8 సర్వీస్ లకు సంబంధించిన పైపులు వెళ్లే యుటిలిటీ టన్నెల్ ను మంత్రి బృందం పరిశీలించింది.. గిఫ్ట్ సిటీ సందర్శన తర్వాత మంత్రి నారాయణ బృందం అహ్మదాబాద్ లోని యూనివర్శిటీని సందర్శించింది..ఈ యూనివర్శిటీ సహజ మరియు అభివృద్ధి చెందిన పర్యావరణం,సంబంధిత విభాగాలలో వివిధ కోర్సులను అందిస్తోంది..రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అంశాలపై యూనివర్శిటీ అధికారులతో మంత్రి బృందం చర్చించింది..ఇప్పటికే అమరావతిని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది ప్రభుత్వం...మాస్టర్ ప్లాన్ కు తగిన విధంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.



మొదటి రోజు చివర్లో మంత్రి నారాయణ బృందం సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించింది...అహ్మదాబాద్ లోని సబర్మతి నది ఒడ్డున అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని రివర్ ఫ్రంట్ గా పిలుస్తారు.సబర్మతి నదీ తీర ప్రాంతం అభివృద్ధి కోసం గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్మతి రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను కూడా ఏర్పాటుచేసింది.నదీ తీరాన్ని రక్షించడంతో పాటు పర్యావరణ హితంగా ఉండేలా ,ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఎంతో అద్భుతంగా రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసింది.అమరావతి కూడా కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తుండటంతో,రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు..దీనికోసం సబర్మతి రివర్ ఫ్రంట్ ను ఏవిధంగా అభివృద్ధి చేసారనే దానిపై అధ్యయనం చేసారు..ముందుగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రివర్ ఫ్రంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొదటి రోజు పర్యటన ముగిసిన తర్వాత అహ్మదాబాద్ లోనే రాత్రికి బస చేసారు మంత్రి నారాయణ,అధికారులు..రేపు(సోమవారం)ఉదయం స్పోర్ట్స్ సిటీని సందర్శిస్తారు...స్పోర్ట్స్ సిటీ సందర్శనలో భాగంగా నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంను మంత్రి బృందం సందర్శించనుంది.

# వైసీపీలో ప్రకంపనలు... వేగంగా సిట్ విచారణ

● విజయసాయి రెడ్డి, మిధున్ రెడ్డిలపై జరుగుతున్న విచారణ ● కసిరెడ్డిని పట్టుకునేందుకు ముమ్మరమైన ప్రయత్నాలు ● బయటకు వస్తున్న పుట్టలో పాములు ● పార్టికి ఉరితాడు కానున్న లిక్కర్ స్కాం ● ఆందోళనలో పార్టీ యంత్రాంగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కుంభకోణంపై వేగంగా జరుగుతున్న సిట్ విచారణ వైసీపీలో ప్రకంపనలు రేపుతుంది. జగన్ కు కుడి భుజంగా ఇటీవలి వరకు ఉన్న విజయసాయిరెడ్డి మద్యం కుంభకోణంలో జరిగిన అంశాలు ఒక్కొక్కటిగా బయట పెడుతున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యం అమ్మటమే కాకుండా ఇష్టానుసారం ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో నేటి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వం మద్యం వ్యాపారం చేయడంతో పాటు మద్యం కొనుగోలు చేసే వారి నోరు మూయించింది. మేము అమ్మేది ఇలాగే.. ఇష్టమైతే కొనుక్కో.. లేకుంటే వెళ్లిపో.. అంటూ ఎక్సైజ్ పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడింది. మద్యం ప్రియులు గత ప్రభుత్వంలో ఐదేళ్లు ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతూనే కొనుగోలు చేశారు. పైగా రాత్ర సమయాల్లో షాపుల వద్ద



కనీసం లైట్లు కూడా ఉండేవి కాదు. ఎందుకంటే మద్యం బ్రాండ్స్ కనిపించకుండా ఉండటం కోసం ఈ విధంగా చేసే వారనే ఆరోపణలు ఉన్నాయి. షాపులో ఉండే అమ్మకం దారులు కూడా కొనుగోలు దారులకు మర్యాద ఇచ్చే వారు కాదు. మద్యానికి అలవాటు పడిన వారు నిత్యం ప్రభుత్వాన్ని తిట్టుకుంటూనే కొనుగోలు చేశారు. దశల వారీగా మధ్య నిషేదం చేస్తానని ప్రకటించిన జగన్ మద్యం అమ్మకాల్లో తమ ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేస్తుంటే చూస్తూ ఉన్నారంటే ఆయన కూడా ఇందులో భాగస్వామేననే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయసాయి రెడ్డి తరువాత మాజీ ఎంపీ మిధున్ రెడ్డిపై సిట్ విచారణ ప్రారంభం అయింది. వీరితోపాటు లిక్కర్ కుంభకోణంలో కీలక పాత్ర వహించారనే ఆరోపణలు వినపడుతున్న రాజ్ కసిరెడ్డిని విచారించేందుకు సిట్ ఇప్పటికే నాలుగుసార్లు నోటీసులు ఇచ్చింది. అయితే కసిరెడ్డి విచారణకు హాజరుకాకుండా న్యాయపరంగా ముందస్తు బెయిల్ పొందడానికి, తనను విచారణకు మినహాయించాలంటూ న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే అతను రాజ్ కసిరెడ్డి డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఈడీ క్రియేషన్స్ వంటి కంపెనీలను ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు. ఈ కంపెనీల ద్వారా నాసిరకం "



బ్రాండ్లను ప్రభుత్వ మద్యం షాపులకు సరఫరా చేసి, అక్రమ లాభాలు ఆర్జించినట్లు సిట్ విచారణలో తేలింది. అక్రమంగా సంపాదించిన డబ్బును సినిమా నిర్మాణం, రియల్ ఎస్టేట్, ఆసుపత్రులు, ఇన్ఫ్రా ప్రాజెక్టులలో పెట్టుబడులుగా మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. హైకోర్టు అతని ముందస్తు బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన తర్వాత అతను దేశం విడిచి అమెరికాకు పారిపోయినట్లు సమాచారం. పోలీసుల వద్ద ఆ సమాచారం ఉంది. హైదరాబాద్లోని అతని నివాసాలు, కార్యాలయాలు, బినామీ సంస్థలపై సిట్ దాడులు నిర్వహించి, కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. దీనితో అతనిపై దృష్టిని మరింత పెంచింది.

**విజయసాయి రెడ్డిపైనే అందరికీ అనుమానం**

ఈ విచారణ మరింత వేగంగా జరుగుతుండటంతో పార్టీ కేడర్ లో ఆందోళన ప్రారంభం అయింది. ఎందుకంటే విజయసాయి రెడ్డికి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి ఆయన కుటుంబంతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాలతో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ కు అనేక రకాలుగా సాయపడ్డారనేది తెలిసిన విషయమే. అనేక కేసుల్లో క్విడ్ ప్రోకో కింద జగన్ తోపాటు విజయసాయి కూడా అరెస్టు అయ్యారు. ఆ



సమయంలో ఇద్దరు 14 నెలలపాటు జైలు జీవితం జగడిపారు. సిబీఐ విచారణలో విజయసాయి రెడ్డి అప్పట్లో జగన్ కు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం చెప్పినా, జగన్ అప్పుడే జైలుకు వెళ్ళి ఉండే వారు. అయితే విజయసాయి రెడ్డి జగన్ కు అనుకూలంగా వ్యవహరించడంతో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రెండోస్థానంలో నిలిచారు. అయితే ఈ సంబంధం కలకాలం నిలవలేదు. పార్టీ అధికారం కోల్పోయిన తరువాత జగన్ విజయసాయి రెడ్డిల మధ్య విబేధాలు పెరిగాయి. దీనితో విజయి సాయి రెడ్డి పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. అప్పటి స్నేహం, అనుబంధం విజయసాయి రెడ్డి, జగన్ ల మధ్య లేకపోవడంతో సిట్ విచారణలో అన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయనే భయం పార్టీని వెన్నాడుతోంది. విజయసాయి రెడ్డి ఇప్పటి సిట్ విచారణలో జగన్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెబితే జగన్ లిక్కర్ కేసులో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. విజయసాయి రెడ్డితోపాటు మిధన్ రెడ్డి, కసిరెడ్డిలపై విచారణ పూర్తయితే లిక్కర్ స్కాం పార్టికి ఉరితాడు అవుతుందనే భయం అందరిలోనే నెలకొన్నది. దీనితో సిట్ విచారణ పార్టీ భవిష్యత్, తమ జీవితాలపై ప్రభావం చూపక తప్పదనే భావన పార్టీ నేతల్లో నెలకొన్నది.

# క్రైస్తవం అంటేనే ప్రేమ, మంచి తనం

● క్రీస్తు మార్గం పవిత్ర మార్గం మంచి మార్గం ● క్రైస్తవ సోదరుల అభివృద్ధికి సంక్షేమానికి రూ.150 కోట్లు ● క్రైస్తవ సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందజేస్తున్న కూటమి ప్రభుత్వం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈస్టర్ పర్వదినం సందర్భంగా నూజివీడు పట్టణంలో గల పెంతు కోస్తు దేవాలయానికి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మొదటిగా మంత్రి కి ఘనస్వాగతం పలికిన చర్చి పెద్దలు పాస్టర్లు.అనంతరం క్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కోసి భక్తులకు క్రైస్తవ సోదరులకు పంచి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి రూ. 150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు, క్రిస్టియన్ సంక్షేమానికి,వారి అభివృద్ధికి, క్రైస్తవ సోదరుల పవిత్ర స్థలం ఐన జెరూసలేము యాత్రకు, విదేశీ విద్యను అభ్యసించటానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని, దాన్ని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని దానికి కావలసిన నా వంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో నూజివీడు క్రైస్తవ సోదరుల ఎంతో ఇష్ట దైవం అయిన సిలువగట్టు మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు, సిలువ గట్టుకు ఇరువైపులా వీధి దీపాలు త్వరలో ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు,రానున్న సిలువ గట్టు తిరునాళ్లకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు, నూజివీడు ప్రాంత వాసులకు భక్తి, అభిమానం ఎక్కువ అని దానికి అనుగుణంగా పని చేస్తానని మంత్రి అన్నారు, అన్ని మతాలను గౌరవించి అందరూ అన్యోన్యంగా జీవించాలని మంత్రి కోరారు,నూజివీడు నియోజకవర్గాన్ని మంచి నియోజకవర్గంలా తీర్చిదిద్దుతామని మంత్రి తెలియజేశారు,నూజివీడు నియోజకవర్గ ప్రజల ప్రవేట్, మరియు ప్రభుత్వ ఉద్యోగులకు సౌకర్యార్థం త్వరలో ఈ.ఎస్. ఐ. హాస్పటల్ సెంటర్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తునట్లు మంత్రి అన్నారు, నెహ్రూ పేట, ఎమ్, ఆర్, అప్పారావు కాలనిలో హెల్త్ అర్బన్ సెంటర్ త్వరలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి అన్నారు,రాష్ట్రంలో గల పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటిగా సిలువ గట్టు తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు, గతంలో 255 క్రైస్తవ మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కూడా మాదే అన్నారు. గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు. ప్రభు ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి అని మంత్రి తెలియజేశారు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో సంతోషాలతో జీవించాలని ప్రార్థించామన్నారు , ప్రభు వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని విజయాలు సిద్ధించాలని ప్రభువును ఆకాంక్షించాలన్నారు. ప్రభు వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు .క్రీస్తు వారి ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలిని ప్రభు వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు ఈ రోజు మరొక పండుగ ఏమనగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు జరుపుకోవడం మరో పండుగ అని ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మీరంతా ప్రభువుకి ప్రార్థించాలని క్రైస్తవ సోదరులను కోరిన మంత్రి, ఈ కార్యక్రమంలో, క్రైస్తవ పెద్దలు పాస్టర్లు,నాయకులు తెలుగుదేశం కూటమి నాయకులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, చర్చి ఫాదర్లు సిస్టర్స్, చర్చి, పెద్దలు ఇళయరాజా, రమేష్,ప్రసన్న కుమార్, తెలుగుదేశం నాయకులు పెద్దలు, రఘు,నాగేశ్వరరావు, ఆది, గణేష్,పి, నాగరాజు, పి,సాంబశివరావు, పి,సత్యన్నారాయణ, కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజనరీ లీడర్ చంద్రబాబు

● మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు ● రక్తదాన శిబిరం, పేదలకు పలు సేవా కార్యక్రమాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు చరిత్ర రాస్తే సగానికి సగం చంద్రబాబు అధ్యాయాలు ఉంటాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆయన కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు పేదలకు పలు సేవా కార్యక్రమాలను మంత్రి రామానాయుడు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజల తరఫున చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 106వ రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. నిరుపేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు బియ్యం దుప్పటి వంటివి అందజేశారు. అందరికీ ఫ్రూటీ ప్యాకెట్లు పంచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో పని చేయడం మా అదృష్టం అన్నారు. చంద్రబాబు, వ్యక్తిత్వం, విలక్షణ శైలి, పాలనా అనుభవం గురించి చెప్పాలంటే పది పుస్తకాలు రాయొచ్చుని తెలిపారు.

నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆయన సాధించని ఉన్నత శిఖరాలు గాని, దాటని మైలురాళ్ళు గాని లేవన్నారు.గవర్నెన్స్ లో, టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించిన తొలి నేతల్లో ఒకరు గా... ఈ గవర్నెన్స్ కు మార్గదర్శకులన్నారు.

చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్ట ,పోలవరం-బనకచర్ల పూర్తయి రాష్ట్రం కరువు రహిత రాష్ట్రంగా మారుతుందని మంత్రి రామానాయుడు



తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాల గాడిలో పెడుతూ ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న చంద్రబాబు అందరికీ ఆదర్శనీయులు అన్నారు. చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళుతూ మంచి పాలన అందిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు, ఉనమట్ల ఖబర్ది, బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి, తులా రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, బొప్పన హరికిషోర్, పాలవలస తులసిరావు, పీతల శ్రీనివాస్, బిరుదు కోట శేఖర్, ధనాన్ని సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# దీన్ని ప్రజాస్వామ్యం అంటారా?

## వైసీపీ అధినేత జగన్ సంచలన ట్వీట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారంటూ వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. విశాఖ మేయర్ అవిశ్వాస తీర్మానాన్ని ఉద్దేశించి ట్వీట్ చేసిన వైసీపీ అధినేత జగన్.. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేశారన్నారు. బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా ఉన్న బీసీ మహిళను పదవి నుంచి దించే సారు..ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేశారన్నారు. బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా ఉన్న బీసీ మహిళను పదవి నుంచి దించేసారు.. టీడీపీ చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం అని అన్నారు . టీడీపీ చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం అని జగన్అ న్నారు . 98 డివిజన్లలో ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం 58 స్థానాల్లో వైసీపీ, 30 స్థానాల్లో టీడీపీ గెలిచింది. మరి టీడీపీకి మేయర్ పదవి ఏ రకంగా వస్తుంది? అంటూ జగన్ ప్రశ్నించారు. బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ యాదవ కులానికి చెందిన మహిళను మేయర్ పదవిలో కూర్చోబెట్టామంటూ జగన్ పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ పార్టీ కార్పొరేటర్లు విడిది చేసిన హోటల్‌పై మీ పార్టీ నాయకులు, పోలీసులతో దాడులు చేయించారని జగన్ మండిపడ్డారు. దీనికి సంబంధించిన సీసీ కెమెరా వీడియోలు ప్రజల ముందే ఉన్నాయి. మరి దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? అవిశ్వాసం ప్రక్రియ స్వేచ్ఛగా జరిగిందని అనుకోవాలని అంటారా? ఇది అధికార దుర్వినియోగం కాదా? అని జగన్ ప్రశ్నించారు.

# చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య పరిరక్షకుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్య పరిరక్షకుడు నారా చంద్రబాబు నాయుడు. గడిచిన 40 ఏళ్ల కాలంలో తలెత్తిన తీవ్ర సంక్షోభాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుంది. అతి తీవ్రమైన నాలుగు సంక్షోభాల నుంచి తెలుగు రాష్ట్రాల ప్రజలను వారికి అండగా ఉండే తెలుగుదేశం పార్టీని కాపాడిన ఘనులు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాలుగు సంక్షోభాల్లో మొదటిది 1984 సంక్షోభం. పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని కాంగ్రెస్ పార్టీ యేతర ముఖ్యమంత్రిగా ప్రజల అభిమానాలను పొందిన ఎన్టీఆర్ ను ఎదుర్కోలేక నాటి ప్రధాని ఇందిరా గాంధీ అప్పటి గవర్నర్ రామ్ లాల్ ,నాదెండ్ల భాస్కరరావు లను ప్రయోగించి పార్టీలో సంక్షోభం సృష్టించిన విషయం తెలిసిందే. అ సంక్షోభం నుంచి పార్టీని కాపాడి మళ్లీ అన్న ఎన్టీఆర్ పాలనను తెలుగు ప్రజలకు అందజేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారికి దక్కింది .ఈ ఆపరేషన్ లో వెంకయ్య నాయుడు గారు జైపాల్ రెడ్డి గారి తోడ్పాటుతో చంద్రబాబు నాయుడు ఆ సంక్షోభం నుంచి పార్టీని ప్రజల్ని కాపాడగలిగారు. ఈ పరిస్థితుల్లో పార్టీ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు నాటి నుంచి నేటి వరకు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆ పార్టీ ద్వారా లభించిన అధికారాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే వినియోగిస్తూ వస్తున్నారు.ఆయన తెలుగుదేశం పార్టీలోకి వచ్చాక 1985 నుంచి కుప్పంలో పోటీ చేస్తూ ఇప్పటివరకు ఓటమి ఎరుగని నేతగా చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత 19 95లో లక్ష్మీపార్వతి వల్ల పార్టీలో సంక్షోభం తలెత్తింది. ఈ పరిస్థితులు అటు పార్టీకి ఇటు ప్రజలకు ఏమాత్రం రుచించని స్థితికి చేరాయి. ఈ పరిణామాల నుంచి పార్టీని కాపాడడానికి నాడు ఎన్టీ రామారావు గారిని యావత్తు సంతానం నాచారంలో ఉంటున్న ఎన్టీఆర్ ఇంటికి వెళ్లి ఎంత చెప్పినా ఆయన అలవినిపించుకోలేదు. అప్పుడు మళ్లీ చంద్రబాబు నాయుడు గారే ఆ సంక్షోభాన్ని పరిష్కరించి పార్టీని గట్టెక్కించారు. ఈ క్రమంలోనే 2014లో జరిగిన రాష్ట్ర విభజన తో అన్యాయానికి గురైన ఆంధ్రప్రదేశ్ ను కాపాడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఆంధ్రప్రదేశ్ ను ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడు సీఎం చేశారు .తదుపరి 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపి రాష్ట్రాన్ని బట్టి పీడిస్తుంటే ఆ పీడ విరగడం కోసం రేయింబవళ్లు శ్రమించి ఎన్నో కష్టనష్టాలను ,అవమానాలను భరించి చివరకు జైలు జీవితాన్ని గడిపి 2024లో పార్టీని అధికారంలోకి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భరోసా భద్రతను కల్పించిన వీరుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఒక బలమైన నాయకుడు చంద్రబాబు నాయుడన్న భీమాతోనే రాష్ట్ర ప్రజలు హాయిగా ఉన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మనుసుల్లో దేవుడు ప్రజల సేవకై పుట్టిన మహనీయుడు పేదల బాంధవుడు.. అభివృద్ధి ప్రధాత, స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, నవ్యాంధ్ర రథసారథి మన విజనరీ లీడర్ చంద్రన్న75వ పుట్టిన రోజు వేడుకులను నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వహించారు. ఆయన 75 వసంతాలను పురస్కరించుకొని ఛైర్మన్ లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేష్ లు ఏర్పాటు చేసిన 75 కేజీల భారీ కేక్ ను కట్ చేసి ప్రజలందరి ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి కాదని ఆయన ఒక వ్యవస్థ అని.. అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయమని పేద బడుగు బలహీన వర్గాల సాధికారతే ఆయన లక్ష్యమని.. అటువంటి గొప్ప నాయకుడు ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని కోరారు. 4 సూత్రాన్ని ముందుకు తీసుకెళ్లి సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉన్నతి కోసం కేవలం నాలుగు గంటలు నిద్రిస్తూ.. 20 గంటలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి మన చంద్రబాబు నాయుడన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఇటువంటి గొప్ప నేతకు తెలుగు ప్రజల ఆశీస్సులు ఉండి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలన్నారు. బాబుగారి అంకితభావం, దూరదృష్టి ఏపీని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తున్న విజనరీ లీడర్ చంద్రన్న అన్నారు.. నాడు 2020 లక్ష్యంతో పని చేసి ఐటీకి హైదరాబాద్ ను హబ్ గా మార్చారు. నేడు విజన్ 2047 తో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చడమే కాక.. జాతి గర్వపడేలా మనల్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. అనంతరం చంద్రన్న పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధిపై ఏర్పాటు చేసిన బ్యానర్ లను తిలకిస్తూ.. ఒక్కొక్కదాన్ని వివరిస్తూ నేతలు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, ఛైర్మన్ లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ హసన్ బాషా, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.





ఢిల్లీ-ఎన్సిఆర్, బెంగళూరు సహా ముంబైలో గురువారం ఎలక్ట్రిక్ క్యాబ్ సర్వీస్ ప్రొవైడర్ బ్లూస్మార్ట్ మూతపడింది. దీంతో యాప్ పనిచేయక పోవడంతో పాటు బుకింగ్లు ఆగిపోయాయి. దీంతో వేలాది మంది డ్రైవర్లు, లక్షలాది మంది కస్టమర్లను ఆసౌకర్యానికి గురిచేసింది. ఇటీవల సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా బ్లూస్మార్ట్ ప్రమోటర్లు అన్మోల్ సింగ్ జగ్గీ అండ్ పునీత్ సింగ్ జగ్గీలపై మనీలాండరింగ్ అభియోగాలు మోపింది. బ్లూస్మార్ట్ పై మరో కంపెనీ జెన్సోల్ ద్వారా నిధులు సేకరించి విలాసాలకు ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. జెన్సోల్ బ్లూస్మార్ట్ చెందిన అనుబంధ సంస్థ. అయితే ఈ కంపెనీలో చాలా మంది ప్రముఖులు కూడా పెట్టుబడి పెట్టడం గమనార్హం.

# వరుస ఆరోపణలపై పరుగులు బ్లూ స్మార్ట్ కార్లు

## ధోనీ నుంచి దీపికా పదుకోనే వరకు బాధితులే
## ఎలక్ట్రికల్ కార్ల మాటున భారీగా వసూళ్లు



అంతా స్కాముల మయం.. జగమంతా స్కాముల మయం అన్నట్లుంది దేశం పరిస్థితి. ఒకప్పుడు, దొంగ లెక్కలతో పోలిస్తే.. ఈ స్మార్ట్ యుగంలో జరిగే స్మార్ట్ స్కాములు మతిపోగుడుతున్నాయి. కొత్త ఆవిష్కరణలొస్తే%ా% సమాజం మరింత ముందుకెళ్తుందని అనుకుంటుంటే%ా% స్టార్టప్పుల్లో కూడా స్మార్ట్గా స్కామ్ చేసేస్తున్నారు కొంతమంది కేటుగాళ్లు. ఇలాంటి వారే ఇప్పుడు మనం చెప్పుకోబోతున్న జగ్గీ బ్రదర్స్. జెన్సోల్ ఇంజనీరింగ్ స్కామ్ సూత్రదారులు, పాత్రదారులు వీళ్లే. జెన్సోల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రమోటర్లైన అన్మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీ చేసిన ఫైనాన్షియల్ ఫ్రాడ్స్%ా% కార్పొరేట్ గవర్నెన్స్ ఫెయిల్యూర్కు అద్దం పడుతోంది. దీంతో.. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 15న మధ్యంతర ఉత్తర్వులో బట్టబయలు చేసింది. ఇందులో భాగంగా.. సెబీ%ా% జెన్సోల్ ఇంజనీరింగ్ ప్రమోటర్లు అన్మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీలను కంపెనీలో డైరెక్టర్ల పదవి నుండి తొలగించింది. అలాగే, ఈ ఇద్దరికీ మార్కెట్లోకి ఎంట్రీ లేకుండా నిషేధించింది. ఇక, ఇప్పుడు వీళ్లు చేసిన పాపానికి వీళ్ల కంపెనీలో పెట్టుబడులు పెట్టిన బాలీవుడ్ అగ్రనటి దీపికా పదుకోణే, క్రికెట్ ప్రపంచంలో కెప్టెన్ కూల్ అయిన ఎమ్ఎస్ ధోనీలకు కూడా టెన్షన్ పట్టుకుంది.

### భారతదేశ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పాపులర్

ఒకప్పుడు భారతదేశ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో వీరిద్దరి పేర్లూ చాలా పాపులర్. స్టార్టప్ల కాలంలో రెండు ముఖ్యమైన వెంచర్లతో ముందుకొచ్చిన ఈ పోస్టర్ బాయ్లు.. చాలా వేదికలపై స్పెషల్ అట్రాక్షన్గా ఉండేవాళ్లు. స్టార్టప్ సమావేశాల్లో, అవార్డు ఫంక్షన్లలో, పలు షోలు, పాడ్కాస్టుల్లో క్రమం తప్పకుండా కనిపించేవాళ్లు. దీంతో అన్మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీల పేర్లు మారుమోగాయి. వీళ్లిద్దరూ జెన్సోల్ ఇంజనీరింగ్లో వాళ్ల జర్నీని ప్రారంభించారు. అందర్నీ ఆకర్షించిన వీళ్ల ఐడియాస్ వల్ల పునీత్ గోయల్ కూడా వీళ్లతో కలిసారు. తర్వాత, వీళ్లు ముగ్గురూ కలిసి%ా% ఎలక్ట్రిక్ వెహికిల్ క్యాబ్ కంపెనీ 'బ్లూస్మార్ట్ మొబిలిటీ'ని మొదలుపెట్టారు.

### వివిధ సంస్థల నుండి ప్రభుత్వ మద్దతుతో జెన్సోల్ రుణాలు

ఇక, ఈ బ్లూస్మార్ట్ కంపెనీ లైట్ మోడల్ రవాణాపై పనిచేసింది. పలు డెవలప్మెంటల్ ఫైనాన్స్ సంస్థల నుండి ఎలక్ట్రిక్ కార్లను లీజుకు తీసుకుంది. ఈ ఈవీ లీజింగ్ కంపెనీలలో జగ్గీ బ్రదర్స్ సొంత కంపెనీ జెన్సోల్ ఇంజనీరింగ్ కూడా ఒకటి. అయితే, బ్లూస్మార్ట్ ఫ్లీట్ కింద వేలాది ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు కోసం జెన్సోల్ ఇంజనీరింగ్ వివిధ సంస్థల నుండి ప్రభుత్వ మద్దతుతో రుణాలను తీసుకుంది. అయితే, అంతకుముందు కంటే ఈ రుణాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఇక, వీళ్ల చేతిక డబ్బు వచ్చిన తర్వాత%ా% అసలు కథ మొదలయ్యింది.



### కామెల్లియాస్తో సహా

%జగ్గీ బ్రదర్స్ లెక్కల్లో గోల్ మాల్ చేసి.. %ణాఖీ%కు చెందినది కామెల్లియాస్తో సహా.. గురుగ్రామ్లో లగ్జరీ అపార్ట్మెంట్ కొనుగోలు కోసం ₹42.94 కోట్లు ఖర్చు చేశారు. అలాగే, ఒక గోల్ఫ్ సెట్ కోసం రూ.26 లక్షలు వెచ్చించారు. ఇక, విదేశీ ప్రయాణాలు, క్రెడిట్ కార్డ్ చెల్లింపులు, ఇతర లగ్జరీ ఖర్చుల కోసం కంపెనీ నిధులను నీళ్లలా ఖర్చేచేసేశారు. ఇందు, తమ తల్లి పేరుతో తీసుకున్న రూ.6.2 కోట్ల అపార్ట్మెంట్తో పాటు.. ఇంకొన్ని డబ్బులు సంబంధిత ఇతర సంస్థలకు కూడా బదిలీ చేశారు. వీటిలో.. గో-ఆటో ప్రైవేట్ లిమిటెడ్, వెల్రే సోలార్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలు కూడా ఉన్నాయి. ఇవి కూడా జగ్గీ బ్రదర్స్ వాటా ఉన్న కంపెనీ లుగా గుర్తించారు. ఇలా అప్పు తీసుకున్న నిధులను సొంత ప్రయోజనాల కోసం మళ్లించారు.

## ప్రముఖుల భారీ పెట్టుబడులు

ఇంత మోసం చేసిన జగ్గీ బ్రదర్స్ కంపెనీ జెన్సోల్ ఇంజనీరింగ్లో కొందరు పాపులర్ పర్సనాలిటీలు కూడా పెట్టుబడులు పెట్టడం ఇప్పుడు ఈ మోసంలో కొత్త ట్విస్టును తెచ్చేటట్లు కనిపిస్తోంది. క్రికెట్ ప్రపంచంలో కెప్టెన్ కూల్గా పేరున్న ఎంఎస్ ధోనితో పాటు%ా% బాలీవుడ్ అగ్రనటి దీపికా పదుకొణెలకు కూడా జగ్గీ బ్రదర్స్ కంపెనీ జెన్సోల్ ఇంజనీరింగ్లో వాటాలున్నాయి. దీపిక 2019లో రూ.25.62 కోట్ల రౌండ్లో పెట్టుబడి పెట్టింది. ఇందులో బజాజ్ ఫిన్సర్వ్ ఎండీ సంజీవ్ బజాజ్ కూడా ఉన్నారు. వీరితో పాటు బజాజ్ గ్రూప్కు చెందిన బడా వ్యాపారవేత్త సంజీవ్ బజాజ్ కూడా ఇందులో ఇన్వెస్ట్మెంట్ చేసారు. చివరికి భారత్ పే వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ కూడా బ్లూస్మార్ట్లో రూ. 1.5 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు ఎక్స్-పోస్ట్లో తెలిపారు. కస్టమర్ల ఆందోళన : చాలా మంది బ్లూస్మార్ట్ కస్టమర్లు బ్లూస్మార్ట్ వాలెట్ల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ట్రిప్ బ ం క్ కావడం లేదని అలాగే దినికి తోడు వాలెట్లో ఇరుక్కుపోయిన డబ్బును తీసుకోలేకపోతున్నామని %ళ% ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు. అయితే, ఈ కంపెనీలు వీళ్ల కే వ ల ం పెట్టుబడిదారులుగానే ఉన్నారు. బ్లూస్మార్ట్ మొబిలిటీలో పెట్టుబడి పెట్టిన ప్రముఖ వ్యక్తుల్లో వీళ్లు కూడా ఒక భాగం అంతే. ఎలక్ట్రిక్ వాహన రైడ్-హైలింగ్ స్టార్టప్ 2018లో ప్రారంభమైన బ్లూస్మార్ట్%ా% అప్పటికే ఉన్న ఉబర్, ఓలాతో పోటీపడే లక్ష్యంతో స్థాపించబడింది. ప్రారంభంలోనే ఇందులో రూ. 4 వేల 100 కోట్లకు పైగా నిధులు వచ్చాయి. ఈ క్రమంలోనే ధోనీ, దీపికాతో పాటు సంజీవ్ బజాజ్, అష్నీర్ గ్రోవర్ వంటి ఇతర ప్రము ఖులు కూడా పెట్టుబడి పెట్టారు.



### స్టార్టప్లలో కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలు బహిర్గతం

ఈ స్కామ్.. దేశంలోని స్టార్టప్ వ్యాపారాల్లో కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలను బహిర్గతం చేసింది. కాబట్టి, భవిష్యత్తులో స్టార్టప్ కంపెనీలు ప్రభుత్వ సంస్థల నుండి మరిన్ని తనిఖీలను ఎదుర్కోవచ్చు. స్టార్టప్ల కోసం తప్పనిసరి త్రైమాసిక ఆడిట్లు, స్వతంత్ర ఆడిట్ నివేదికలు, వెంచర్ క్యాపిటల్లకు జవాబుదారీతనం వంటి ప్రతిపాదిత సంస్కరణలు మరింత వేగంగా అమలవ్వడానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సంఘటన రెగ్యులేటరీ ఫ్రేమ్వర్కును బలోపేతం చేయడానికి ఒత్తిడి తెస్తుంది. ముఖ్యంగా పబ్లిక్ ఫండ్స్ను ఉపయోగించే స్టార్టప్లకు ఇది సవాలుగా మారుతుంది. మొత్తంగా.. ఈ కేసు భారతదేశ స్మాల్-క్యాప్ మార్కెట్లోని వ్యవస్థాగత సమస్యలను మరింత హైలైట్ చేసిందన్నది స్పష్టం.

### నిధుల బదిలీ వంటి అంశాలపై లోతుగా విచారణ

ఇక, ఈ స్కామ్లో తదుపరి చట్టపరమైన చర్యల చూస్తే.. సెబీ ఇప్పటివరకు తీసుకున్న చర్యలతో పాటు.. జెన్సోల్ ఇంజనీరింగ్ ఆర్థిక రికార్డులను వివరంగా పరిశీలించడానికి ఫోరెన్సిక్ ఆడిటర్ నియామకాన్ని సెబీ ఆదేశించింది. ఈ ఆడిట్.. నిధుల దుర్వినియోగం, నకిలీ డాక్యుమెంట్లు, సంబంధిత సంస్థలకు నిధుల బదిలీ వంటి అంశాలను లోతుగా విచారించనుంది. అలాగే, మార్కెట్ మానిపులేషన్ను నిరోధించడంలో భాగంగా.. జెన్సోల్ ప్రతిపాదిత స్టాక్ స్ప్లిట్ను సెబీ నిలిపివేసింది. ఇక, ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తయిన తర్వాత.. సెబీకి సమగ్ర నివేదిక అందుతుంది. ఫలితాల ఆధారంగా, సెబీ.. జగ్గీ బ్రదర్స్కి అదనపు జరిమానాలు విధించవచ్చు, లేదంటే, క్రిమినల్ చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది.

### జగ్గీ సోదరులతో పాటు సంస్థలపై కఠినమైన చర్యలు

జగ్గీ సోదరులతో పాటు సంబంధిత సంస్థలపై కూడా మరింత కఠినమైన చర్యలు తీసుకోవచ్చు. ఇందులో, వారి ఆస్తుల జప్తు నుండి జరిమానాలు భారీగా ఉండే అవకాశం ఉంది. అలాగే, మోసం, నిధుల దుర్వినియోగం, నకిలీ డాక్యుమెంట్ల ఆరోపణలపై క్రిమినల్ కేసులు నడుస్తాయి. సెబీ ఈ కేసును ఎకనామిక్ అఫెన్సెస్ విభాగం, లేదంటే, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి ఏజెన్సీలకు రిఫర్ చేయొచ్చు.

### కంపెనీ ఏం చెబుతోందంటే :

బ్లూస్మార్ట్ 90 రోజుల్లోపు కస్టమర్ల డబ్బును తిరిగి చెల్లిస్తామని ఒక ఇమెయిల్ ద్వారా హామీ ఇచ్చింది. వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరించడానికి మేము ప్రయత్నిస్తున్నాము, కానీ 90 రోజుల్లోపు సేవలు పునరుద్ధరించబడకపోతే మేము మీ డబ్బును తిరిగి చెల్లిస్తాము, మీ మద్దతుకి మేము నిజంగా అభినందిస్తున్నాము అని ఇమెయిల్ లో పేర్కొంది. . ప్రస్తుతం, బ్లూస్మార్ట్ యాప్ నిబంధనలు %ఁ% షరతుల ప్రకారం బ్లూస్మార్ట్ వాలెట్లో ఉన్న డబ్బు పూర్తిగా తిరిగి చెల్లించబడదని పేర్కొంటున్నాయి. దీనికి ఎటువంటి కాలపరిమితి లేదు. డబ్బు రిటర్న్ విషయంలో బ్లూస్మార్ట్ యాప్లో చేసిన ఏదైనా లావాదేవీకి తిరిగి బ్లూ వాలెట్కు మాత్రమే తిరిగి చెల్లించబడుతుంది కానీ బ్యాంక్ అకౌంటుకి కాదు. అయితే కస్టమర్లు బ్లూస్మార్ట్ వాలెట్లో డబ్బును తిరిగి పొందడానికి కొన్ని చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఇందుకు కస్టమర్లు బ్లూస్మార్ట్ యాప్ కస్టమర్ సపోర్ట్ టీమ్కు ఫిర్యాదు చేసి, డబ్బు రిటర్న్ కోరవచ్చని నిపుణులు చెబుతున్నారు.




## పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి..

జెన్సోల్ ఇంజనీరింగ్ కంపెనీ%ా% ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ-%×=జాణా% పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్- వంటి ప్రభుత్వ రంగ సంస్థల నుండి సుమారు రూ.9 వందల 77.75 కోట్ల రూపాయల రుణాలను తీసుకుంది. ఈ డబ్బులన్నీ%ా% బ్లూస్మార్ట్కు లీజుకు ఇవ్వడానికి 6,400 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి ఉద్దేశించినవి. అయితే, సెబీ నివేదిక ప్రకారం%ా% ఇందులో కేవలం 4 వేల 704 %జు౦%లను మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలిసింది. దీనివల్ల%ా% తీసుకున్న అప్పులో రూ.200 కోట్లకు పైగా డబ్బులు లెక్కల్లోకి రాలేదు. తీగ లాగిన తర్వాత తెలిసింది ఏంటంటే%ా% కంపెనీకి సంబంధం లేని ఖర్చుల కోసం%ా%. వ్యక్తిగత ఆస్తులు కూడబెట్టుకోవడం కోసం ఈ నిధులను మళ్లించినట్లు తెలిసింది.



# చెన్నై చిత్తు.. ముంబయి హ్యాట్రిక్ విజయం

## విరుచుకుపడ్డ రోహిత్, సూర్య.. - చెన్నై సూపర్‌కింగ్స్‌పై ముంబయి ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం

## 177 పరుగుల లక్ష్యాన్ని ఒక వికెట్ కోల్పోయి 15.4 ఓవర్లలో ఛేదన - దూబె, జడేజా హాఫ్ సెంచరీలు వృధా







ముంబయి: ఐపీఎల్ 18 లో ముంబయి ఇండియన్స్ కు హ్యాట్రిక్ విజయం. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 15.4 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76లి), సూర్యకుమార్ యాదవ్ (68లి) అర్ధశతకాలతో విరుచుకుపడ్డారు. వీరి ధాటికి 177 పరుగుల లక్ష్యం చిన్నబోయింది. ముంబయికిది నాలుగో విజయం కాగా, చెన్నైకిది ఆరో ఓటమి.

అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (53లి), శివమ్ దుబే (50) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఆయుష్ మాత్రే (32), షేక్ రషీద్ (19), ఓవర్టన్ (4లి) పరుగులు చేశారు. కెప్టెన్ ధోనీ (4), రచిన్ రవీంద్ర (5) నిరాశపర్చారు. ముంబయి బౌలర్లలో బుమ్రా రెండు, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, శాంట్నర్ తలో వికెట్ తీశారు.

చెన్నై బ్యాటర్లలో రచిన్ రవీంద్ర సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. అశ్వనీ కుమార్ బౌలింగ్‌లో కీపర్ రికెల్‌టన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్‌కు దూరం కావడంతో అతడి స్థానంలో బరిలోకి దిగిన 17 ఏళ్ల ఆయూష్ మాత్రే భారీ షాట్లతో అలరించాడు. రెండు సిక్సులు, నాలుగు ఫోర్లు బాది 32 పరుగుల వద్ద చాహర్ బౌలింగ్‌లో శాంట్నర్‌కు చిక్కాడు. ఆ తర్వాత శాంట్నర్ బౌలింగ్‌లో షేక్ రషీద్ స్టంపౌట్ అయ్యాడు. అనంతరం జడేజా, శివమ్ దూబే కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించారు. దూకుడుగా ఆడిన దూబే 30 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అశ్వినీ కుమార్ వేసిన 16 ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్‌లో దూబే రెండు సిక్సులు, జడేజా ఓ ఫోర్, సిక్స్ బాదారు. అనంతరం బుమ్రా వేసిన 16.2 ఓవర్‌కు భారీ షాట్ ఆడిన దూబే విల్ జాక్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. కెప్టెన్ ధోనీని కూడా బుమ్రానే ఔట్ చేశాడు. చివరి ఓవర్‌లో జడేజా అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.







# పంజాబ్‌పై ప్రతీకారం తీర్చుకున్న ఆర్సీబీ

## పడిక్కల్ విధ్వంసం, సత్తా చాటిన విరాట్..

ముల్లాన్‌పూర్: ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఏప్రిల్ 20 మధ్యాహ్నం ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆర్సీబీ గత మ్యాచ్‌లో పంజాబ్ చేతిలో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకుంది. ఇరు జట్ల మధ్య రెండు రోజుల కిందటే బెంగళూరు వేదికగా మ్యాచ్ జరగగా.. ఆ మ్యాచ్‌లో పంజాబ్ ఆర్సీబీని చిత్తుగా ఓడించింది. ఈ గెలుపుతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో పంజాబ్‌ను వెనక్కు నెట్టి మూడో స్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం గుజరాత్, ఢిల్లీ, ఆర్సీబీ, పంజాబ్, లక్నో తలో 10 ఐపీఎల్ 18 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదో విజయం అందుకుంది. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు మాత్రమే చేయగలిగింది. పవర్ ప్లేలో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న ఆర్సీబీ బౌలర్లు.. ఆతర్వాత అనూహ్య రీతిలో పుంజుకుని పంజాబ్‌ను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా, సుయాశ్ శర్మ తలో రెండు వికెట్లు తీయగా.. రొమారియో షెపర్డ్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. భువనేశ్వర్ కుమార్, హాజిల్‌వుడ్ వికెట్లు తీయకపోయినా.. పొదుపుగా బౌలింగ్ చేశారు. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (33) టాప్ స్కోరర్‌గా కాగా.. ప్రియాన్ష్ ఆర్య 22, శ్రేయస్ అ□య్యర్ 6, జోస్ ఇంగ్లిస్ 29, నేహల్ వధేరా 5, స్టోయినిస్ 1, శశాంక్ సింగ్ 31 (నాటౌట్), జన్సెన్ 25 (నాటౌట్) పరుగులు చేశారు.

అనంతరం 158 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఆడుతూపాడుతూ విజయతీరాలకు చేరింది. విరాట్ అజేయ అర్ధ శతకంతో (54 బంతుల్లో 73 నాటౌట్‌బీ 7 ఫోర్లు, సిక్స్) ఆర్సీబీ విజయంలో కీలకపాత్ర పోషించగా.. దేవ్‌దత్ పడిక్కల్ (35 బంతుల్లో 61బీ 5 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీతో ఆర్సీబీ గెలుపుకు గట్టి పునాది వేశాడు.

జితేశ్ శర్మ (8 బంతుల్లో 11 నాటౌట్‌బీ సిక్స్) సిక్సర్ బాది మ్యాచ్‌ను ముగించాడు. ఆర్సీబీ ఇన్నింగ్స్‌లో సాల్ట్ (1), రజత్ పాటిదార్ (12) తక్కువ స్కోర్లకు ఔటయ్యారు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, హర్‌ప్రీత్ బ్రార్, చహల్ తలో వికెట్ పడగొట్టారు.



### వార్నర్ రికార్డును బ్రేక్ చేసిన కోహ్లీ

ఈ ఇన్నింగ్స్‌తో కోహ్లీ ఐపీఎల్‌లో కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈ టోర్నీలో అత్యధిక 50ం స్కోర్లు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు డేవిడ్ వార్నర్ (66) పేరిట ఉండేది.

కోహ్లీకి ఐపీఎల్‌లో ఇది 59వ హాఫ్ సెంచరీ. విరాట్ ఎనిమిది సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే.

# కుబేర ఫస్ట్ సింగిల్ ‘పోయిరా మామా’



రాక్స్టార్ దేవిశ్రీప్రసాద్ అందించిన ఈ పాట ఎక్స్ప్లోసివ్ ఎనర్జీతో ఉంది. ఫుట్ టాపింగ్ బిట్స్‌తో ప్రేక్షకులు హృదయాలను వెంటనే గెలుచుకుంటాయి. ధనుష్ స్వయంగా పాడిన వాయిస్ ఈ పాటకి మరింత ఫీల్ తీసుకొచ్చింది అతని గాత్రంలో ఉన్న మాగ్నెటిక్ ఫోర్స్ పాటను మరో స్థాయికి తీసుకె ళ్లింది. భాస్కరభట్ల రాసిన సాహిత్యం అందరినీ అల రిస్తూ, మాస్ టచ్‌కి తగిన రిథమిక్ మ్యాజిక్ ను అందించింది. శేఖర్ వి.జె అందించిన కొరియోగ్రఫీ పాటను ఒక విజువల్ ట్రీట్ గా మలిచింది %-% ధనుష్ డాన్స్‌లో చూపిన స్పిరిట్, ఎనర్జీ, ఒరిజినాలిటీ ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంది. ఈ పాటలో విజువల్స్, వాయిస్, సాహిత్యం, కొరియోగ్రఫీ అన్నీ కలసి ఒక అద్భుత అనుభూతిని అందిస్తున్నాయి. ‘పోయిరా మామా’ తో కుబేరా మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్ కి చేరుకుంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన ‘కుబేర’ భావోద్వేగాలు, డ్రామా, గ్రాండ్ విజువల్స్ కలిగిన మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్. జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రంలో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా మరియు జిమ్ సార్బ్ వంటి స్టార్ తారాగణం ఉంది.

# శివాజీకి సుకుమార్ ప్రశంసలు

తెలుగు సినిమా పరిశ్రమలో గత కొన్ని సంవత్సరాలుగా తన నటనా ప్రతిభతో ప్రేక్షకుల మనసులను ఆకర్షిస్తున్నారు శివాజీ. ఇటీవల విడుదలైన ‘కోర్ట్’ సినిమాతో మరోసారి తన నటనా సత్తాను చాటాడు.. నాని నిర్మాతగా, ప్రియదర్శి, రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద సత్తా చాటి ఇటీవలే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ‘కోర్ట్’ సినిమాలో శివాజీ పాత్ర అత్యంత కీలకమైనది కాగా, ఆయన నటనలోని సహజత్వం, భావోద్వేగ ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. ఓటీటీలో విడుదలైన తర్వాత కూడా ఈ చిత్రం గురించి సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. శివాజీ నటనకు నెటిజన్లు ఫిదా అవుతూ, ఆయన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. తాజాగా, ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరుగాంచిన సుకుమార్ కూడా ‘కోర్ట్’ సినిమాను వీక్షించి, శివాజీ నటనకు ఫిదా అయ్యారు. సుకుమార్ శివాజీని, ఆయన నటన గురించి ప్రత్యేకంగా అభినందించారు. నిన్న సాయంత్రం వీరిద్దరూ కలిసి కొంత సమయం గడిపారు. ఈ సమావేశంలో తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కోర్ట్’ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన శివాజీ, ప్రస్తుతం బిజీ షెడ్యూల్‌తో ఉన్నారు. ఆయన ‘దండోరా’ అనే సినిమాలో నటిస్తున్నారు. అంతేకాకుండా, తన సొంత నిర్మాణంలో తాను హీరోగా లయ హీరోయిన్‌గా ఒక సినిమాను కూడా రూపొందిస్తున్నారు. నటుడిగా, నిర్మాతగా రెండు విభాగాల్లోనూ తన ప్రతిభను చాటుకోవడం శివాజీ విశేషం.



# సోదరా అందరిని నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది- సంపూర్ణేష్, సంజోష్

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న ‘సోదరా’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా మరో హీరోగా నటిస్తున్నాడు. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటిస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకులు సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు మీడియాతో ముచ్చటించారు. సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ “ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. ఇది కుటుంబ కథ ఇద్దరూ అన్నదమ్ముల కథ. అన్నగా బరువు బాధ్యతలు ఉన్న పాత్రను ఈ చిత్రంలో పోషించాను. ఈ సినిమా చూస్తున్నంత సేపు అందరికి తమ రియల్‌లైఫ్ సంఘటనలు గుర్తుకు వస్తాయి. నా రియల్‌లైఫ్‌లో ఉండే నరసింహాచారికి ఈ చిత్రంలో చేసిన పాత్రకు దగ్గరి పోలికలు ఉంటాయి. మొదటి మూడు నాలుగురోజులు ఈ పాత్రను పోషించడానికి ఇబ్బంది పడ్డాను. నాకు వేరే సినిమా షూటింగ్‌లు కూడా జరుగుతుండేవి. అయితే క్యారెక్టర్‌లోని మూడ్ పోకూడదని ఈ సినిమాలో నా పాత్ర కంప్లీట్ అయిన తరువాతే ఇతర సినిమాల చిత్రీకరణలో పాల్గొన్నాను. ఈ చిత్రంలో జనరల్‌గా నా సినిమాలో ఉండే వినోదంతో పాటు కుటుంబ భావోద్వేగాలు కూడా ఉంటాయి. సినిమా చూసిన తరువాత ప్రతి ఒక్కరూ తమ అన్నాదమ్ములకు ఫోన్ చేస్తారు. హృదయకాలేయంలో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. ఇందులో ఉండే వినోదం కూడా ఎంతో ఆహ్లాదంగా ఫ్యామిలీ మొత్తం నవ్వుకునేలా ఉంటుంది. అందరూ హృదయ కాలేయం లాంటి సినిమాలు మళ్లీ మీ నుంచి ఎందుకు రావడం లేదు? అంటున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నాకు ఎక్కలేదు. హృదయాకాలేయం మించిన కామెడీ కథ దొరికితే చేస్తాను. ప్రస్తుతం ఈ సినిమాతో పాటు మరికొన్ని సినిమాల్లో నటిస్తున్నాను అన్నారు.




# మాస్ పోలీస్ జాతర



టాలీవుడ్‌కు ఖాకీ డ్రెస్‌కు చాలా అనుబంధం ఉన్నట్టుగా ఉంది. కారణం పోలీస్ స్టోరీ నేపథ్యంలో వచ్చిన సినిమాల్లో అత్యధిక శాతం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లుగా నిలిచి హీరోలకు తిరుగలేని గుర్తింపుని తెచ్చి పెట్టాయి. డా. రాజశేఖర్ అంకుశం, బాలయ్య రౌడీ ఇన్స్‌స్పెక్టర్, శ్రీహరి దేవా, డైలాగ్ కింగ్ సాయికుమార్ పోలీస్‌స్టోరీ, మాస్‌మహారాజా రవితేజ క్రాక్, హిట్ 1, హిట్ 2 ఇలా చెప్పుకుంటూ పోతే పవర్ ఫుల్ పోలీస్ స్టోరీలతో రూపొందిన సినిమాలు చాలానే ఉన్నాయి. రెండో రోజు కూడా అదే దూకుడు చాలా రోజుల తరువాత మళ్లీ ఖాకీ కథలతో స్టార్ హీరోలు వరుసగా సినిమాలు చేస్తుండటంతో ఇప్పుడు అందరిదృష్టి ఆ ప్రాజెక్ట్‌లపై పడింది. పోలీస్‌కథలతో నేచురల్ స్టార్ నాని, మాస్ మహారాజా రవితేజ, ప్రభాస్, రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వంటి క్రేజీ స్టార్స్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. నేచరల్ స్టార్ నాని ప్రస్తుతం హిట్ ఫ్రాంచైజీలో భాగంగా పవర్ ఫుల్ పోలీస్ స్టోరీతో చేస్తున్న మూవీ హిట్: ద థర్డ్ కేస్. ఇందులో అర్జున్ సర్కార్‌గా నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో కనిపించి అదరగొట్టబోతున్నాడు. ఇటీవల విడుదలై ప్రచార చిత్రాలతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. నాని కూడా ఈ సినిమబాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇప్పటికే బిజినెస్ పరంగానూ చర్చనీయాంశంగా మారిన హిట్ 3మే 1న వరల్డ్ వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇక దీని తరువాత పోలీస్ స్టోరీతో వార్తల్లో నిలిచిన హీరో మాస్ మహారాజా రవితేజ. తను నటిస్తున్న లేటెస్ట్ కాప్ డ్రామా మాస్ జాతర. వరుస ఫ్లాపుల్లో ఉన్న రవితేజ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారట. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని సితార వంశీ నిర్మిస్తున్నారు. భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. వీరితో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా తొలిసారి ఖాకీ డ్రెస్ ధరించి ప్రత్యర్థులపై విరుచుకుపడబోతున్నారు. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో ప్రభాస్ నటించనున్న మూవీ స్పిరిట్. ఇందులో ప్రభాస్‌పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభాస్ చేస్తున్న సినిమాలు పూర్తయిన వెంటనే సందీప్ ఈ మూవీని సెట్స్‌పైకి తీసుకెళ్లబోతున్నాడు. ఇక రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఫస్ట్ టైమ్ ఖాకీ డ్రెస్ ధరించి పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో దర్శనమివ్వబోతున్నాడు. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా కింగ్‌డమ్. సితార వంశీ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాపై విజయ్ దేవరకొండ భారీ అంచనాలు పెట్టుకున్నాడు. పవర్‌ఫుల్ పోలీస్ క్యారెక్టర్‌లో విజయ్ దేవరకొండ నటించిన ఈ మూవీ మే 30న భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతోంది. వీరి తరహాలో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కూడా మరో సారి పోలీస్ డ్రెస్ వేయబోతున్నాడు.

# ‘షష్టిపూర్తి’ టీజర్ విడుదల

రూపేష్, ఆకాంక్షా సింగ్ హీరో, హీరోయిన్లుగా, ‘లేడీస్ టైలర్’ కపుల్ రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం ‘షష్టిపూర్తి’. ఈ సినిమాకి వున్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ఈ చిత్రానికి విశ్వవిఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా



సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం శనివారం నాడు హైదరాబాద్‌లోని ఆర్.కె. సినీ మాక్స్.లో జరిగింది. సంగీత దర్శకుడు ఇళయరాజా, ఈ చిత్రంలోని ‘ఏదో ఏదేదో’అంటూ సాగే ఒక పాటకు లిరిక్స్ అందించిన మరో సంగీత దర్శకుడు కీరవాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ‘షష్టిపూర్తి’ మూవీ టీజర్ ‘మేస్ట్రో’ ఇళయరాజా చేతుల మీదుగా విడుదలైంది. దర్శకుడు పవన్ ప్రభ, డీఓపీ రామ్, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, ఎడిటర్ కార్తీక్ శ్రీనివాస్, గీత రచయిత చైతన్య ప్రసాద్, రూపేష్, ఆకాంక్షాసింగ్, కీరవాణి, రాజేంద్రప్రసాద్, ఇళయరాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా సినిమాటోగ్రాఫర్ రామ్ మాట్లాడుతూ, “ఇలాంటి లెజండరీస్‌తో వర్క్ చేయడం చాలా గొప్ప అవకాశంగా భావిస్తున్నాను” అన్నారు.

# ‘వీర చంద్రహాస’ తెలుగు రైట్స్‌ను దక్కించుకున్న ఎమ్.వీ. రాధాకృష్ణ

కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. ఇప్పుడు దర్శకుడిగా కూడా సత్తా చాటుతున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన కన్నడ చిత్రం ‘వీర చంద్రహాస’. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించగా, శిథిల్ శెట్టి, నాగశ్రీ జిఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వేగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన



పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. ఏప్రిల్ 18న కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. తెలుగులోనూ ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయబోతు న్నారు. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన ‘వేద’, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన ‘రాక్షస’ చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా ‘వీర చంద్రహాస’ తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. అతి త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ ‘రీసెంట్‌గా కన్నడలో విడుదలైన వీర చంద్ర హాస’ చిత్రానికి హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి తెలుగు ఆడియెన్స్‌ను కూడా బ్రహ్మరథం పడతారని ఆశిస్తున్నా అని అన్నారు.

# ‘మందాడి’ ఫస్ట్ లుక్



మిస్టర్ ఎల్రెడ్ కుమార్ నేతృత్వంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్‌లో 16వ ప్రాజెక్ట్‌గా ‘మందాడి’ చిత్రం రానుంది. ఈ ఉత్కంఠభరితమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. తన తొలి చిత్రం ‘సెల్ఫీ’తో బలమైన ముద్ర వేసిన మతిమారన్ పుగళేంది రచన, దర్శకత్వం వహించిన ఈ ‘మందాడి’ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో సూరి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రంతో తెలుగు నటుడు సుహాస్‌ను తమిళ పరిశ్రమకు గర్వంగా పరిచయం చేస్తున్నారు. మహిమా నంబియార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్, సచ్చనా నమిదాస్ వంటి వారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏప్రిల్ 19న జరిగిన గ్రాండ్ మీడియా కార్యక్రమంలో మందాడి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్‌తో సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. రామనాథపురం తీరప్రాంతాలలో టెస్ట్ షూట్ పూర్తయింది. ప్రీ-ప్రొడక్షన్ పనులు ఆల్రెడీ మొదలయ్యాయి. ఈ చిత్రం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుంది. మానవ సంబంధాలను చాటేలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బోట్ రేస్ అంటూ తీరప్రాంతాల్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతోన్నారు.

# ‘ఏ ఎల్ సి సి’ బిగ్ టికెట్ లాంచ్




యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లేలీధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘ఏ ఎల్ సి సి’ (ఓ యూనివర్సల్ బ్యాచిలర్). రీసెంట్‌గా ఈ సినిమా ట్రెయిలర్ విడుదలై ఎంతగానో ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో జె.పి. నవీన్ మాట్లాడుతూ.. “ఇక్కడికి వచ్చిన పెద్దలకు, మీడియా మిత్రులకు అంద రికి కృతజ్ఞతలు. ఒక యంగ్ స్టర్ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా హీరోగా ఎంట్రీ అవ్వడం అంటే చాలా కష్టం. అది మీ మీడియా వారికి బాగా తెలుసు. నాలాంటి వ్యక్తికి ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన దర్శకుడు లేలీధర్ రావుకి కృతజ్ఞతలు.. ఈ సినిమా సినిమాటో గ్రఫీ, మ్యూజిక్ చాలా బాగా కుదిరాయి. మాలాంటి కొత్తవాళ్ళని దయచేసి సపోర్ట్ చెయ్యండి.” అని అన్నారు. డైరెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. “ముందుగా ఇక్కడికి విచ్చేసిన వారందరికీ నమస్కారాలు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనే విషయం పక్కనపెడితే.. వైవిధ్యమైన సినిమాలను తప్పకుండా ప్రోత్సహించండి. ఈ సినిమా చిన్న సినిమా అయినా, ఒక వైవిధ్యమైన సినిమా. డైరెక్టర్ లేలీధర్ రావు కోలా చాలా బాగా తీశారు. నష్టాలు వస్తున్నాయని రైతు వ్యవసాయం ఆపడు. మేము కూడా అంతే. సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయని సినిమాలు చెయ్యడం మానము.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044